



మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX







ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 303 | గురువారం 30 -10 -2025 | పేజీలు : 12 | వెల-3


# తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు సుడిగాలి పర్యటన...





మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే
కోనసీమ జిల్లాలో క్షేత్రస్థాయిలో పర్యటించి బాధితులను పరామర్శ
జెడ్ క్యాటగిరీ భద్రత లేకుండా సాధారణ వాహనంలో ప్రజల వద్దకు సీఎం
ముంపునకు గురైన పొలాల్లోకి వెళ్లి రైతులతో మాట్లాడి
నష్టపరిహారంపై హామీ
తెల్లవారుజాము నుంచే అధికారులతో సమీక్షలు, 25 వేల మందితో టెలీకాన్ఫరెన్స్
పర్యటన అనంతరం సచివాలయంలో మళ్లీ మంత్రులు, అధికారులతో సమీక్ష





మొంథా తుఫాను సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం ప్రభావిత జిల్లాల్లో విస్తృతంగా పర్యటించారు. ఏరియల్ సర్వే ద్వారా నష్టాన్ని అంచనా వేయడంతో పాటు, క్షేత్రస్థాయిలో నేరుగా ప్రజల వద్దకు వెళ్లి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా కోనసీమ జిల్లాలో ఆయన పర్యటన సందర్భంగా తన భారీ భద్రతను సైతం పక్కనపెట్టి సాధారణ వాహనంలో ప్రయాణించడం అందరి దృష్టిని ఆకర్షించింది. నిన్న రాత్రి 12 గంటలకు సచివాలయం నుంచి ఇంటికి వెళ్లిన ముఖ్యమంత్రి... నేడు ఉదయం 5 గంటల నుంచే తుపాను సహాయక చర్యలపై దృష్టిసారించారు. 5:00 వివిధ వర్గాల నుంచి, ప్రసార మాధ్యమాల నుంచి వస్తున్న సమాచారం ఆధారంగా 2లో





# జల విలయం

## జలదిగ్బంధంలో ఉన్న ఒంగోలు

జిల్లాపై విరుచుకుపడిన మొంథా - 36గంటల్లో 18.4 సెం.మీ వర్షపాతం నమోదు - ఒంగోలులో 24 గంటల్లో 25.72 సెం.మీ వర్షం
లైలా తుఫాన్ నాటికన్నా 3 సెం.మీ అధికం - తూర్పు, దక్షిణ ప్రాంతాల్లో కుండపోత - పశ్చిమ ప్రకాశంలోనూ భారీ వర్షం - పొంగిపొర్లిన వాగులు, వంకలు - పలుచోట్ల నిలిచిన రాకపోకలు - ఉధృతంగా పాలేరు, ముసి, ఇతర వాగులు - నిండుకుండల్లా చెరువులు, అక్కడక్కడా గండ్లు - లక్ష ఎకరాల్లో నీట మునిగిన పంటలు - వందకుపైగా గ్రామాలు, కాలనీలు జలమయం - అనేకచోట్ల జలదిగ్బంధం, ఇళ్లలోకి నీరు
101 పునరావాస కేంద్రాలు ఏర్పాటు - ధ్వంసమైన రోడ్లు, అధ్వానంగా పారిశుధ్యం - విద్యుత్‌కు తీవ్ర అంతరాయం 2లో

# ఒకే డివిజన్‌లో అసెంబ్లీ స్థానం

పెద్ద నియోజకవర్గాలకు రెవెన్యూ డివిజన్ హోదా!!
ఒకే డివిజన్ పరిధిలోకి ఉదయగిరి..
తిరుపతి జిల్లాలోకి నగరి..
మంత్రివర్గ ఉపసంఘం భేటీలో కీలక చర్చ.. డివిజన్లు, మండలాల మార్పుపై కసరత్తు.. మరింత అధ్యయనానికి రెవెన్యూ శాఖకు ఆదేశం 2లో



## తుపాను బాధితులకు ఆర్థికసాయం ప్రకటించిన ఏపీ ప్రభుత్వం

మొంథా తుపాను బాధితులకు ఏపీ ప్రభుత్వం ఆర్థిక సాయం
పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి తొలి దశలో సాయం
ప్రతి వ్యక్తికి రూ.1000, కుటుంబానికి గరిష్ఠంగా రూ.3000
ఇళ్లకు వెళ్లే ముందు బాధితులకు నేరుగా నగదు అందజేత
విపత్తు నిర్వహణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ
గత వారం కోస్తాంధ్రను అతలాకుతలం చేసిన మొంథా 2లో



మొంథా తుపాను కారణంగా నిరాశ్రయులైన బాధితులను ఆదుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. తుపాను ప్రభావంతో పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న వారికి తక్షణ ఆర్థిక సాయం అందించాలని కీలక నిర?యం తీసుకుంది. ఈ మేరకు కేంద్రాల్లో ఉన్న ప్రతి వ్యక్తికి రూ. 1,000 చొప్పున, ఒక కుటుంబానికి గరిష్ఠంగా రూ. 3,000 వరకు నగదు అందించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# మరో 48 గంటల పాటు

## అప్రమత్తంగా ఉండాలి: మంత్రి నారా లోకేశ్



మొంథా తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో మంత్రి లోకేశ్ సమీక్ష
తుపాను సహాయక చర్యలపై దృష్టిసారించిన మంత్రి
అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం
విద్యుత్ పునరుద్ధరణ, పంట నష్టం అంచనాపై ప్రత్యేక దృష్టి
ముంపు ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని సూచన 2లో
దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు వెంటనే చేపట్టాలన్న ఆదేశాలు
బాధితులకు నిత్యావసరాలు పంపిణీ చేయాలని దిశానిర్దేశం

# మొంథా తుఫాను ప్రభావం...

## అధికారులకు రేవంత్ రెడ్డి ఆదేశాలు

రైతులకు నష్టం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచన 2లో
మొంథా ప్రభావం అధికంగా ఉన్న జిల్లాలల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్న సీఎం ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై హైడ్రా, జీహెచ్‌ఎంసీ వెంటనే స్పందించాలన్న ముఖ్యమంత్రి






# తస్మాత్ జాగ్రత్త!

2లో

# హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ సుభేందు ప్రమాణం

## ప్రమాణ స్వీకారం చేయించిన చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్

రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ సుభేందు సమంతో ప్రమాణ స్వీకారం చేశారు. బుధవారం హైకోర్టులోని మొదటి కోర్టు హాల్‌లో సీజే ధీరజ్‌సింగ్ ఠాకూర్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. అంతకుముందు జస్టిస్ సుభేందు బదిలీకి సంబంధించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జారీచేసిన ఉత్తర్వులను 2లో



# ప్రభుత్వ బడుల్లో కార్పొరేట్ సౌకర్యాలు

ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు మెరుగుపరిచి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించింది. ఇందులో భాగంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గాన్ని ప్రత్యేక యూనిట్‌గా తీసుకొని.. అక్కడి పాఠశాలల్లో సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించి, అవసరమైన వసతులు కల్పించనుంది.

విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఐడీ కార్డులు
కంప్యూటర్, సైన్స్ ల్యాబ్‌లు, గ్రంథాలయాలు
రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల అభివృద్ధిపై సర్కారు దృష్టి
ప్రయోగాత్మకంగా తొలుత కొడంగల్ నియోజకవర్గంలో పనులు - సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు



# అంతటా అలర్ట్!

2లో




## నష్టమొచ్చింది..కష్టమొచ్చింది!

జిల్లాపై తుఫాన్ ప్రభావం పడింది. తుఫాన్ తీరం దాటకముందే జిల్లావ్యా ప్తంగా పలు ప్రాంతాల్లో పంట తీవ్రంగా నష్టపోయింది. ఇళ్లు దెబ్బతిన్నాయి. జిల్లా లో ముంపు ప్రాంతా లుగా 9 గ్రామాలను గుర్తించారు. ఆయా గ్రా మాల్లో కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలిస్తు న్నారు. 67 కచ్చా ఇళ్లు శిథిలావస్థలో ఉన్నట్టు గుర్తించారు. జిల్లా వ్యాప్తంగా 214 పునరావాస కేం ద్రాలు ఏర్పాటు చేసి 264 కుటుంబాలకు చెందిన 912 మందిని తరలిం చారు. ఆయా కేంద్రాల వద్ద తహశీల్దార్లు,ఎంపీడీవోలు పర్య వేక్షిస్తున్నారు. జిల్లా లో ఇప్పటికే 14 ఇళ్లు దెబ్బ తిన్నాయి. 217 చెట్లు కూలిపోగా 21 చెట్లను వెంటనే తొలగించారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో 22 వేల ఇసుక బస్తాలు సిద్ధం చేశారు.అనపర్తిలో ఒక గ్రామం నుంచి పశువు

# తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు సుడిగాలి పర్యటన..

ఎప్పటికప్పుడు అధికారులను, ప్రభుత్వ విభాగాలను అలెర్ట్ చేస్తూ మొదలైన సీఎం చంద్రబాబు కార్యాచరణ. 9:00 %ూవీ%: ఉదయం 9 గంటలకు తుపాను ఎఫెక్ట్, రాష్ట్ర వ్యాప్త పరిస్థితిపై సీఎంవో, ఆర్టీజీఎస్ అధికారులతో చర్చ. 10:00 %ూవీ%: ఉదయం 10 గంటలకు రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల మందితో టెలీకాన్ఫరేన్స్ నిర్వహణం... ఆయా ప్రాంతాల్లో గ్రామ స్థాయి పరిస్థితులపై ఆరా. తుపాను సమయంలో ప్రాణ, ఆస్తినష్టం తగ్గించడానికి తీసుకున్న చర్యలపై అధికారులతో మాట్లాడిన సీఎం... నేటి ప్రణాళికపై అధికారులు, మంత్రులతో చర్చ. ఫీల్డ్ లో ఉండి చాలా ఎఫెక్టివ్ గా పనిచేశారంటూ టెలీకాన్ఫరేన్స్ లో అధికారులు, ఉద్యోగులు, మంత్రులు, ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి అభినందన 11:00 %ూవీ%: తుపాను బాధితులకు బియ్యం, నిత్యావసరాలు, ఆర్థిక సాయం అందించే విషయంపై సమీక్ష. బాధిత ప్రజలను ఆదుకోవాలని అధికారులకు ఆదేశం. 12:30 %ూవీ%: అమరావతిలోని సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వేకు వెళ్లిన సీఎం చంద్రబాబు. పల్నాడు, బాపట్ల, క ృషా?, అంబేద్కర్ కోనసీమ, ఏలూరు జిల్లాల్లో ఏరియల్ సర్వే ద్వారా ఆయా ప్రాంతాల్లో తుపాను ప్రభావం పరిశీలన. చిలకలూరిపేట, పరుచూరు, చీరాల, బాపట్ల, నాగాయలంక, మచిలీపట్నం, కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడరేవు వరకు ఏరియల్ విజిట్. 2:00 %ూవీ%: దాదాపు గంటన్నర పాటు ఏరియల్ విజిట్ అనంతరం అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడరేవుల హెలిపాడ్ వద్ద ల్యాండ్ అయిన చంద్రబాబు. 2:15 %ూవీ%: జెడ్ క్యాటగిరీ స్థాయి భద్రత లేకుండా, బుల్లెట్ ప్రూఫ్ వాహనం లేకుండా, సాధారణ వాహనంలో పూర్తి స్థాయి సెక్యూరిటీ లేకుండా ముఖ్యమంత్రి పర్యటన. ఓడరేవుల సమీపంలోని పునరావాస కేంద్రంలో దాదాపు అరగంట సేపు తుపాను బాధితులతో మాట్లాడి వారి సాధకబాధకాలు, అందుతున్న సౌకర్యాలను అడిగితెలుసుకున్న ముఖ్యమంత్రి. తుపాను బాధిత ప్రజలకు నిత్యావసరాలు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు. అనంతరం అంగన్వాడీ సెంటర్ ను సందర్శించి పిల్లలతో ముచ్చటించిన ముఖ్యమంత్రి 3:00 %ూవీ%: అరగట్ల పాలెం, బెండమూరు లంకలో నీటి మునిగిన పొలాలను స్థానికులతో కలిసి పరిశీలించిన ముఖ్యమంత్రి. రైతులకు జరిగిన నష్టానికి పరిహారంపై హామీ. పొలంలోకి వెళ్లి అన్నదాతలతో చర్చించిన సీఎం 4:30 %ూవీ%: క్షేత్ర స్థాయి పర్యటన అనంతరం మళ్ళీ హెలికాప్టర్ లో తిరుగు ప్రయాణమైన సీఎం. తిరుగు ప్రయాణంలో కోనసీమ జిల్లాలోని కాట్రేనికోన, అమలాపురం, అంబాజీ పేట, మండపేట, రాయవరం, ఏలూరు జిల్లా ముదినేపల్లి గ్రామాల్లో తుపాను ప్రభావం, పంట నష్టాన్ని ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించిన ముఖ్యమంత్రి. 5:30 %ూవీ%: ఏరియల్ విజిట్ ముగించుకుని నేరుగా సచివాలయం సమీపంలోని హెలిపాడ్ వద్ద ల్యాండ్ అయిన సీఎం చంద్రబాబు. 6:00 %ూవీ%: సచివాలయ రియల్ టైం గవర్నెన్స్ సెంటర్ నుంచి మంత్రులు, అధికారులతో తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు, పంట నష్టం, బాధిత కుటుంబాలకు అందుతున్న ప్రభుత్వ సాయంపై సమీక్ష. తన ఏరియల్ విజిట్ లో గమనించిన అంశాలు, బాధిత ప్రాంతాల్లో ప్రజలకు అందించాల్సి సాయంపై అధికారులతో చర్చ.

# జల విలయం

గతంలో అనేక తుఫాన్లు జిల్లాపై చూపిన ప్రభావంతో పోల్చితే మొంథా సైలెంట్ కిల్లర్‌గా నష్టపర్చింది. సమీప ప్రాంతంలో తుఫాన్ తీరం దాటకపోయినప్పటికీ ఊహించని రీతిలో తెరపి లేకుండా 36గంటలు జోరువాన కురిసింది. సోమవారం సాయంత్రం ఐదు గంటల నుంచి బుధవారం ఉదయం వరకు ఆకాశానికి చిల్లుపడిందా అన్నట్లు వర్షం కురుస్తూనే ఉంది. ప్రత్యేకించి మంగళవారం మధ్యాహ్నం నుంచి బుధవారం ఉదయం వరకు తెరిపనేది లేదు. అలా 36 గంటల్లో జిల్లాలో 18.4 సెం.మీ వర్షపాతం నమోదు కాగా బుధవారం ఉదయానికి గడిచిన 24 గంటల్లోనే 16.33 సెం.మీ వర్షపాతం నమోదైంది. ఒంగోలులో అయితే ఈ 24 గంటల్లో ఏకంగా 25.72 సెం.మీ కురిసింది. గతంలో సంభవించిన లైలా తుఫాన్ రోజు కురిసిన వర్షం కన్నా ఈసారి మరో 3 సెం.మీ అధికంగా పడింది. అలాగే ఒంగోలు, కొండపి, సంతనూతలపాడు నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లోనూ 20 నుంచి 25 సెం.మీ కురిసింది. ఒక్క దోర్నాల మినహా మిగతా అన్ని మండలాల్లో 10సెం.మీ కన్నా అధికంగానే వర్షపాతం నమోదైంది.

**ఎటుచూసినా నీరే..** కొన్ని ప్రాంతాల్లో భారీగా, మరికొన్ని ప్రాంతాల్లో కుండపోతగా వర్షం కురవడంతో జిల్లా మొత్తం జలమయమైంది. ఇటీవలి అల్పపీడన ప్రభావంతో నాలుగైదు రోజులు జిల్లాలో భారీ వర్షాలు కురిసి నీటి వనరులు అన్నీ దాదాపు నిండి ఉన్నాయి. ఈ సమయంలో మొంథాతో మళ్లీ కుండపోత వాన కురవడంతో నదులు, వాగులు, వంకలు, చెరువులు ఇతరత్రా అన్ని వనరుల్లోకి వచ్చిన నీరు వచ్చినట్లు రోడ్లు, కాలువలు, పొలాలపైకి ప్రవహించింది. గిద్ద లూరు సమీపంలో నల్లమల అడవుల నుంచి ప్రారం భమయ్యే గుండ్లకమ్మ నదికి అనేక చోట్ల భారీగా వరదనీరు వస్తూ గుండ్లకమ్మ ప్రాజెక్టుకు వరద పోటె త్తింది. ఇప్పటికే గుండ్లకమ్మ నిండుకుండలా ఉండగా బుధవారం గతంలో ఎన్నడు లేనంతగా వరద ఉద ృతి వచ్చింది. సుమారు 80వేల క్యూసెక్కుల నీరు ఎగువ నుంచి వస్తుండగా 12 గేట్లు ఎత్తి మొత్తం దిగువకు వదిలారు. ప్రాజెక్టు నుంచి ఇటీవలి కాలంలో అంత నీరు వదలడం ఇదే కాగా దిగువ ప్రాంత గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. ఇక రామతీర్థం, కంభం చెరువులతో సహా జిల్లాలోని వందలాది చిన్న, పెద్ద చెరువులు నీటితో తొణికిసలాడుతున్నాయి. ఐదేళ్ల తర్వాత కంభం చెరువు నిండి అలుగు పారింది. పూర్తిస్థాయిలో నిండిన తర్వాత కూడా వర్షపు నీరు రావడంతో పలుచోట్ల చెరువులకు గండ్లు పడటం లేదా అలుగుల నుంచి భారీగా నీరు వదలడంతో పొలాల్లోనూ, దిగువ ప్రాంత రోడ్లను ముంచెత్తాయి. ఒంగోలు నగర పరిధిలోని పేర్నమిట్ట చెరువుకు గండిపడింది. పెద్దదైన సంతనూతలపాడు చెరువుతోపాటు జిల్లాలోని అనేక చెరువులు నిండి అలుగులు పారాయి.

**స్తంభించిన జనజీవనం** జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో 50కిపైగా వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి. వీటితోపాటు మరోవైపు చెరువులు నిండి భారీగా వర్షపు నీరు రోడ్లు, పంట పొలాల్లోకి పోవడంతో ఇటు రవాణాకు తీవ్ర ఆటంకంతోపాటు, అటు వేలాది ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. సంతనూతలపాడు, పేర్నమిట్ట వద్ద చెరువు నీరు రోడ్లపైకి రావడంతో ఒంగోలు-కర్నూలు రహదారిలో ట్రాఫిక్ గంటల కొద్దీ నిలిచిపోయింది. స్వయంగా ఎస్పీ రంగంలోకి దిగి చర్యలు చేపట్టాల్సి వచ్చింది. అలాగే దర్శి నియోజకవర్గంలోని చిలకలేరు, దోర్నపు వాగులు, ఒంగోలు పరిసరాల్లోని ముదిగొండి, నల్లవాగు, అట్లేరువాగు, కొత్తపట్నం వాగు, ఎమిలేరువాగు, పశ్చిమప్రాంతంలోని సగిలేరు, రాళ్లవాగు, నల్లవాగు, పల్లెకంటేరు వాగు, బట్టువారిపల్లె వాగు, వారంపల్లి వాగు తదితరాలు పొంగి ప్రవహించాయి. ముసి కూడా ఉగ్రరూపం దాల్చింది. ఇతర అనేక వాగులు పొంగడంతో దాదాపు 50 రూట్లలో రవాణాకు తీవ్ర ఆంతరాయం ఏర్పడింది. ఒంగోలు నుంచి కొత్తపట్నం, ఒంగోలు-కర్నూలు, ఎన్‌జీపాడు-తిమ్మనపాలెం, ఉప్పుగుండూరు-ముప్పాళ్ళ, టంగుటూరు-కొండపి, ఎస్ఎన్‌పాడు -కొండపి, తాళ్ళూరు- గంగవరం, దర్శి-అద్దంకి, కంభం-రాచర్ల, మార్కాపురం-పొదిలి, గిద్దలూరు-పోరుమామిళ్ల ఇలా అనేక రూట్లలో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలిగింది.

**విరిగిపడ్డ చెట్లు, స్తంభాలు** జిల్లావ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో చెట్లు విరిగిపడ్డాయి. స్తంభాలు నేలకూలాయి. దీంతో విద్యుత్ సరఫరా గంటల కొద్దీ నిలిచిపోయింది. మంగళవారం రాత్రి చాలా ప్రాంతాలు అంధకారంలోనే ఉండిపోయాయి. వెలిగొండ ప్రాజెక్టు తీగలేరు కాలువకు చెరువు నీరు పోటెత్తడంతో అది తెగిపోయి వెలిగొండ సొరంగాలలోకి నీరు చేరింది. దీంతో సొరంగాలలో లైనింగ్ పనులు చేస్తున్న కార్మికులను క ృషా?నది వైపున కొల్లంవాగు ప్రాంతానికి తరలించారు. అక్కడి నుంచి బోట్ల ద్వారా శ్రీశైలం చేర్చారు. మరోవైపు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లోని లోతట్టు కాలనీలు, గ్రామాలు జలమయమయ్యాయి. ఒక్క ఒంగోలు నగరంలోనే దాదాపు 20కాలనీలు ఇలా నీటిలో మునిగాయి. జిల్లావ్యాప్తంగా వందకుపైగా గ్రామాలు, కాలనీలు మునిగాయి. వేలాది ఇళ్లలోకి నీరు చేరింది. 101 పునరావాస కేంద్రాలను ఎక్కడికక్కడ ఏర్పాటు చేసిన అధికారులు వాటిలో 4,791 మందికి ఆశ్రయం కల్పించారు అనేక ప్రాంతాల్లో వర్షాల ధాటికి ఇళ్లు ప్రహరీలు కూలాయి. నాగులుప్పలపాడు మండలంలోని మద్దిరాల-ముప్పాళ్ల, టంగుటూరు మండలంలోని మర్లపాడు, ఇతర అనేక గ్రామాలు జలదిగ్బంధంలో ఉన్నాయి.

**తీవ్రంగా దెబ్బతిన్న పంటలు** మొంథా తుఫాన్ జిల్లా రైతాంగాన్ని తీవ్రంగానే నష్ట పర్చింది. దాదాపు లక్ష ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో మూడున్నర లక్షల ఎకరాల్లో పంటలు సాగుచేయగా ఇంకా పదిశాతం కూడా ఇళ్లకు చేరలేదు. లక్ష ఎకరాల్లో పత్తి, మిర్చి, కంది, పొగాకు, సజ్జ, వరి, మొక్కజొన్న, జొన్న, బొప్పాయి, ఇతర కూరగాయల పంటలు నీట మునిగాయి. దాదాపు రూ.250 కోట్ల మేర పెట్టుబడులు, రాబడులను రైతులు కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. కాగా వర్షం తెరపివ్వడంతో తక్షణ సహాయక చర్యలను బుధవారం అధికారులు ముమ్మరం చేశారు. పలుప్రాంతాల్లో నిలిచిన ట్రాఫిక్ పునరుద్ధరణ, గండ్లు పూడ్చివేత, జలమయమైన కాలనీల ప్రజలను పునరావాస చర్యలు వేగవంతం చేశారు. కలెక్టర్ రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు నేత ృత్వంలో సహాయక చర్యలు ముమ్మరంగా సాగాయి. మంత్రి డాక్టర్ స్వామి, ఎమ్మెల్యేలు ఆయా ప్రాంతాల్లో సహాయక చర్యలను పర్యవేక్షించి ప్రజలకు భరోసా ఇచ్చారు. ఇదిలా ఉండగా గుండ్లకమ్మకు వరద పోటెత్తి 12 గేట్లు ఎత్తడంతో ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్‌తో కలిసి కలెక్టర్ ప్రాజెక్టును సందర్శించి అధికారులతో సమీక్షించారు. దిగువ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు.


## భారీ వర్షాల కారణంగా కూలినశ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి పురాతన గ ృహాన్ని గురువారం రాత్రి పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి





**కడప చీఫ్ బ్యూరో అక్టోబర్ 29 నంది పత్రిక** బ్రహ్మం స్వామి గ ృహాన్ని స్వామిఅధికారులతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్.లి రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులు, మఠం నిర్వాహకులు, బ్రహ్మం స్వామి స్వామిగ ృహ సంరక్షకులతో బ్రహ్మం స్వామి గ ృహం స్వామిగురించి అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్. 1978-79 మధ్య కాలంలో బ్రహ్మంగారి గ ృహాన్ని మట్టి, పలకరాయి, చెక్క స్తంభాల ఆధారంతో నిర్మించడంతో.. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల వల్ల చెక్కస్తంభాలు క ృంగిపోయి.. ఈ మట్టి నివాసం కూలిపోయిందని తెలిపిన జిల్లా కలెక్టర్.లి ఇంటాక్ సంస్థ వారి సహకారంతో.. పూర్వపు ఉనికి కోల్పోకుండా, భక్తుల మనోభావాలు నొచ్చుకునే అవకాశాలు లేకుండా, అదే మెటీరియల్ తో ప్రత్యేక ఆర్కిటెక్చర్లు, ధార్మిక పరిషత్ సలహాలు, సూచనల మేరకు... కూలిన ఇంటి పునర్నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటామని తెలిపిన జిల్లా కలెక్టర్.లి ఈ కార్యక్రమాలకు జిల్లా కలెక్టర్ తోపాటు హాజరైన బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్, బి.మఠం తహశీల్దార్ కార్తీక్, ఇండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ఇరిగేషన్, రెవెన్యూ, పోలీసు అధికారులు తదితరులు.





# నిండా ముంచిన తుఫాను.

## వరద నీటితో పంటలు నేలమట్టం.
## ఇండ్లలోకి ప్రవహించిన వరద నీరు.
## స్తంభించిన రాకపోకలు, ప్రయాణీకుల ఇక్కట్లు.
## అధికారుల నిత్య పర్యవేక్షణ.





**కేసముద్రం, 29(నంది పత్రిక):** బుధవారం ప్రారంభమైన తుఫాను ప్రభావం మండలంలో తీవ్ర చూపింది. తీవ్రంగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల వరద నీరు రోడ్లపై నుండి ప్రమాదకర పరిస్థితుల్లో ప్రవహిస్తుంది. ప్రధాన వాగుల వద్ద అధికారులు నిత్యం పర్యవేక్షిస్తున్నారు. వరద నీరు పంట పొలాలను పూర్తిగా నేల మట్టం చేశాయి. వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. వరద ప్రవాహంతో చెరువులు, కుంటలు నీటితో పూర్తిగా నిండి, అలుగులు పోయడమే కాకుండా చెరువు కట్టలకు ప్రమాదం ఏర్పడే పరిస్థితి నెలకొంది. తుఫాన్ ప్రభావంతో వీస్తున్న గాలులకు రోడ్లపై చెట్లు పడి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. కేసముద్రం నుండి వరంగల్, మహబూబాబాద్ వెళ్లే దారులలో రాకపోకలను అధికారులు నిలిపివేశారు. అధిక వర్షాల వల్ల పలు రైళ్లను అధికారులు రద్దు చేయగా కొన్నింటిని దారి మళ్లించారు. గ్రామాలలో ఇండ్లలోకి చేరిన వరద నీటిని మోటారు సహాయంతో బయటికి పంపిస్తున్నారు. అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా లోని అన్ని విద్యా సంస్థలకు, పాఠశాలలు, కాలేజీలకు, బుధవారంతో పాటు గురువారం కూడా అధికారులు సెలవులు ప్రకటించారు. అత్యవసరం ఉంటే తప్ప బయటికి రావద్దని, ఇంటివద్ద చిన్న పిల్లలు, వ ృద్ధుల విషయంలో జాగ్రత్తలు పాటించాలని అధికారుకు కోరారు. రోడ్లపై పడిన చెట్లను, వరద ప్రవాహానికి అడ్డుగా ఉన్న చెత్తను అధికారుకు ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారు. రాత్రి 10 గంటల వరకు మహబూబాబాద్ జిల్లాలో 160.8 మిమీ, కేసముద్రం మండలంలో 114.3 మిమీ వర్షపాతం నమోదు అయినట్లు అధికారుకు తెలిపారు. తుఫాన్ తెలంగాణకు కేంద్రీక ృతం కావడంతో అప్రమత్తంగా ఉండాలని అధికారులు ప్రజలను కోరారు. అలాగే అధికారులు తమ పరిధిలో ఎప్పుడూ అందుబాటులో ఉండాలని ఉన్నతాధికారులు ఆదేశించారు.





# ఒకే డివిజన్‌లో అసెంబ్లీ స్థానం

ప్రాంతాల మధ్య సమతౌల్యం, ఆర్థిక, సామాజిక అంశాలను ప్రామాణికంగా తీసుకుని జిల్లాల పునర్వ్యవస్థీకరణపై కసరత్తు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం నిర?యించింది. ప్రస్తుతం ఈ దిశగా మరింతగా అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని, అందులో ప్రజాప్రతినిధులు, ప్రాంతాల ఆకాంక్షలు ప్రతిబింబించాలని రెవెన్యూ శాఖను ఆదేశించింది. ప్రత్యేకించి ఒక అసెంబ్లీ నియోజకవర్గం ఒకే రెవెన్యూ డివిజన్‌లో ఉండేలా కసరత్తు చేయాలని దిశానిర్దేశం చేసింది. దాని నివేదిక ఆధారంగా కొత్త డివిజన్ల ఏర్పాటుపై ప్రతిపాదనలు చేయనుంది. వీలైనంత త్వరగా రిపోర్టు సిద్ధం చేస్తే మరోసారి సమావేశమవ్వాలని నిశ్చయించింది. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన ఉపసంఘం బుధవారం సాయంత్రం అమరావతి సచివాలయంలో సమావేశమైంది. మంత్రులు పి.నారాయణ, నిమ్మల రామానాయుడు, వంగలపూడి అనిత, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ తదితరులు హాజరయ్యారు. రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు, మార్గదర్శకాల నేపథ్యంలో ఆ శాఖ జిల్లా, డివిజన్ల కూర్పుపై ఓ నివేదికను ఉపసంఘం ముందుంచింది. ఎన్ని కొత్త జిల్లాలు ఏర్పాటు చేయాలో ఇప్పటికే స్పష్టత వచ్చినందున.. ఉపసంఘం బుధవారం ప్రధానంగా రెవెన్యూ డివిజన్లు, అసెంబ్లీ నియోజకవర్గాలపై చ ర్చించింది.

## మరో 48 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి నారా లోకేశ్

మొంథా తుపాను తీరం దాటిన నేపథ్యంలో, ప్రభావిత జిల్లాల్లో సహాయక చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం ద ృష్టి సారించింది. తుపాను అనంతర పరిస్థితులపై విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో టెలీకాన్ఫరేన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో హోంమంత్రి అనిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఆర్టీజీఎస్ సెక్రటరీ కాటంనేని భాస్కర్ పాల్గొన్నారు. తుపాను నష్టం, సహాయక చర్యలపై లోకేశ్ అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, “రాబోయే 48 గంటల పాటు అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలి. తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని గ ృహాలు, వాణిజ్య సముదాయాలకు వందశాతం విద్యుత్ సరఫరాను తక్షణమే పునరుద్ధరించాలి. భారీ వర్షాల కారణంగా రహదారులపై పేరుకుపోయిన మట్టి, బురదను తొలగించేందుకు అగ్నిమాపక శాఖ చర్యలు తీసుకోవాలి” అని ఆదేశించారు. పంట నష్టం అంచనాలను వెంటనే రూపొందించాలని, దెబ్బతిన్న పంటలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని లోకేశ్ సూచించారు. మొంథా తీవ్ర తుపాను కారణంగా సంభవించిన ప్రాణ నష్టం, దెబ్బతిన్న నిర్మాణాలపై పూర్తి నివేదిక అందించాలని కోరారు. వర్షాల ధాటికి దెబ్బతిన్న వంతెనలు, కల్వర్టులను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. చెరువులు, కుంటలు, కాలువ గట్లను పటిష్టపరిచేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు.

## తుపాను బాధితులకు ఆర్థికసాయం ప్రకటించిన ఏపీ ప్రభుత్వం

ఈ విషయంపై విపత్తు నిర్వహణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. పునరావాస కేంద్రాల నుంచి బాధితులు తమ ఇళ్లకు తిరిగి వెళ్లే సమయంలో ఈ నగదును నేరుగా అందించాలని స్పష్టం చేశారు. మూడు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులు ఉన్న కుటుంబాలకు రూ.3,000 సాయం అందుతుంది. ఈ తక్షణ సాయం బాధితుల రోజువారీ అవసరాలకు, అత్యవసర ఖర్చులకు ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. కోస్తాంధ్రను మొంథా తుపాను అతలాకుతలం చేసిన విషయం తెలిసిందే. భారీ వర్షాలు, బలమైన గాలుల కారణంగా వేలాది మంది నిరాశ్రయులయ్యారు. ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వం ఇప్పటికే ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు కల్పిస్తోంది. తాజాగా ప్రకటించిన ఆర్థిక సాయం బాధితులకు కొంత ఊరట కలిగించే అంశం. అయితే ఇది కేవలం తక్షణ సాయం మాత్రమేనని, ఆస్తి నష్టానికి సంబంధించి పూర్తిస్థాయి పరిహారం అందించాలని స్థానిక ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. బాధితులు తమ స్థానిక అధికారుల ద్వారా ఈ సాయం పొందవచ్చని అధికారులు సూచించారు. తుపాను ప్రభావిత ప్రజలు తిరిగి సాధారణ జీవితం గడిపేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. బాధితుల పూర్తి వివరాలు, పంపిణీకి సంబంధించిన ఏర్పాట్లను అధికారులు వేగవంతం చేస్తున్నారు.

## మొంథా తుఫాను ప్రభావం... అధికారులకు రేవంత్ రెడ్డి ఆదేశాలు

మొంథా తుపాను తీవ్ర వాయుగుండంగా మారి రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వాయుగుండం ప్రభావంపై ముఖ్యమంత్రి అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకుని, వారికి దిశానిర్దేశం చేశారు . వరి కోతల సమయం కావడంతో పాటు పలు చోట్ల కళ్లాల్లో ధాన్యం ఆరబోసిన నేపథ్యంలో రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్, ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో మొంథా తుపాను ప్రభావం అధికంగా ఉండగా, హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తుండడంతో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ జంక్షన్‌లో గోల్కొండ ఎక్స్‌ప్రెస్, గుండ్రాతిమడుగు స్టేషన్‌లో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోవడంతో పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే అధికారులు దారిమళ్లించిన నేపథ్యంలో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. తుపాను ప్రభావం అధికంగా ఉన్న జిల్లాల్లో ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బ ృందాలు సమన్వయంతో పనిచేయాలని, జిల్లా కలెక్టర్లు ఆయా బ ృందాలకు తగిన మార్గదర్శకత్వం వహించాలని సూచించారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండి, లోతట్టు ప్రాంతాల కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ సుభేందు ప్రమాణం

హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ వైవీఎసబీజీ పార్థసార?థి చదివి వినిపించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి జస్టిస్ సుభేందు కుటుంబసభ్యులు, అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, అదనపు ఏజీ సాంబశివ ప్రతాప్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెండ లక్ష్మీనారాయణ, అదనపు సొలిసిటర్ జనరల్ చల్లా ధనుంజయ, ఏపీ బార్ కౌన్సిల్ అధ్యక్షుడు ద్వారకానాథరెడ్డి, హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కె.చిదంబరం, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ పార్థసారథి, రిజిస్ట్రార్‌లు, హైకోర్టు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది హాజరయ్యారు.

# అంతటా అలర్ట్!

లను తరలించడానికి గుర్తిం చారు.జిల్లా వ్యాప్తంగా 139 గ్రామాల్లో 6170.1 హెక్టార్ల వరి పంట నేలకొరిగిందని, 80.2 హెక్టార్ల పంట నీట మునిగి పోయిందని జిల్లా వ్యవసాయాధికారి ఎస్.మాధవరావు తెలిపారు. అపరాల పంటలు మొత్తం 799 హెక్టార్లలో మునిగిపోయినట్టు చెప్పారు.

## తస్మాత్ జాగ్రత్త!

నగరంలో వాట్సాప్ గ్రూపుల ద్వారా ‘ఆర్‌టీఓ చలాన్’ పేరుతో ఒక మెసేజ్ వైరల్ అవుతోంది. “మీ వాహనంపై ఈ-చలాన్ జనరేట్ అయింది. వెంటనే చెక్ చేసుకోండి. లేదంటే మీపై కోర్టులో ఎఫ్‌ఐఆర్ నమోదు అవుతుంది. దీంతో పాటు వచ్చిన ‘ఆర్‌టీఓ ఏపీకే’(ఆండ్రాయిడ్ అప్లికేషన్ ప్యాకేజ్) ఇన్‌స్టాల్ చేసుకొని చలానా చెక్ చేసుకొండి... ఫ్రమ్, ఆర్‌టీఓ ఆఫీస్” అంటూ మెసేజ్ వస్తోంది. దాంతో పాటే ‘ఈ-చలాన్ ఆర్‌టీఓ... ఏపీకే’ అని వస్తోంది. చలానా ఎక్కడ పడింది?, ఎంత వేశారు?... తెలుసుకోవాలన్న ఆత్రంతో పొరపాటున ఆ అప్లికేషన్ ఓపెన్ చేస్తే ప్రమాదమే. అది అనేక పర్మిషన్లు అడుగుతుంది. అవన్నీ ఓకే చేసుకుంటూ పోతే...‘వలంటీర్స్ గ్రూపు’ అని ఒకటి ఆటోమేటిక్‌గా మొబైల్‌లో జనరేట్ అవుతోంది. అందులో కూడా ఇదే అప్లికేషన్ వస్తోంది. అది ఆ మొబైల్ నుంచి ఇతర వ్యక్తులకు పంపించకుండానే ఫార్వర్డ్ అవుతోంది. నష్టం ఏమిటంటే... మొబైల్ ఖరీదైనది, మాల్వేర్‌ను అడ్డుకునే శక్తి కలది అయితే ఫర్వాలేదు. లేదంటే వాట్సాప్ హ్యాంగ్ అయిపోతుంది. పనిచేయదు. మరికొందరికి ఫోన్‌లో బ్యాటరీ చాలా త్వరగా డ్రెయిన్ అయిపోతుంది. ఫుల్ చార్జింగ్ చేసినా అరగంటలోనే 20 శాతానికి వచ్చేస్తుంది. వెంటనే సర్వీసింగ్ సెంటర్‌కు వెళ్లి మాల్వేర్‌ను తొలగించి, సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేయించుకోవలసి వస్తుంది. ఈ క్రమంలో ఫోన్‌లో డేటా పోతుంది. సరైన పాస్‌వర్డ్‌లు లేకపోతే అకౌంట్లో డబ్బులు కూడా మాయమైపోయే ప్రమాదం ఉంది. కాబట్టి మొబైల్‌లో ‘ఆర్‌టీఓ ఈ-చలానా’ పేరుతో వచ్చే అప్లికేషన్ ఓపెన్ చేయకండి. దీనిపై సైబర్ పోలీసులు కూడా ద ృష్టి పెట్టి ప్రచారం చేయాల్సి ఉంది.

# అంటువ్యాధులు ప్రబలకుండా అన్ని చర్యలు చేపట్టండి.





## కమిషనర్ ఎన్.మౌర్య.

**తిరుపతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 29 నంది పత్రిక** వర్షాల వలన నగరంలోని ప్రజలకు అంటువ్యాధులు ప్రబలకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులు ఆదేశించారు. బుధవారం ఉదయం నగరంలోని స్కావేంజర్స్ కాలనీ, అబ్బన్న కాలనీ, మారుతినగర్ తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. తుఫాన్ వలన గుంతలు పడ్డ రోడ్లు, మురుగునీటి కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాల వలన అక్కడక్కడా నిలబడ్డ వర్షపు నీటి వలన అంటురోగాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. కాబట్టి ఎక్కడ వర్షపునీరు, చెత్త లేకుండా శుభ్రం చేయాలని తెలిపారు. వర్షపు నీరు ఆగిన్న ప్రాంతాల్లో మలాథిన్ పిచికారీ చేయాలని, ఆయిల్ బాల్స్ వేసి గోమల లార్వా వృద్ధి చెందకుండా చూడాలని తెలిపారు. శుభ్రం చేరిన ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లాలని తెలిపారు. దోమలు వృద్ధి చెందకుండా అన్ని వార్డుల్లో ప్రతిరోజూ పాగింగ్ చేయాలని అధికారులకు సూచించారు. వర్షం వలన పాడైనా రోడ్లు, మురుగునీటి కాలువల ను మరమ్మత్తు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట 33 వ వార్డు కార్పొరేటర్ దూది కుమారి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, ఏసిపి మూర్తి, డి.ఈ లు రాజు, శిల్ప, సర్వేయర్ కోటేశ్వరరావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.



# మనసు ఉన్నచోటే మహత్తు –ఢిల్లీ యువతి పూజాశర్మ కథ



**మంత్రాలయం అక్టోబరు29 (నంది దినపత్రిక ప్రతినిధి)** ఇప్పటి యువతలో ఎక్కువ మంది తమ భవిష్యత్తు గురించి, ఆర్థిక స్థిరత్వం గురించి ఆలోచిస్తూ వ ృత్తి, వ్యాపారాల్లో తలమునకలై ఉంటారు. కానీ, ఈలోకంలో కొందరు మాత్రం ఇతరుల బాధలను తామే తమవిగా భావించి అదుతేమైన సేవాపథంలో ముందుకు సాగుతారు. అలాంటి మహనీయుల్లో ఒకరు ఢిల్లీకి చెందిన యువతి పూజాశర్మ. 2022 సంవత్సరం నుండి ఆమె ప్రారంభించిన సేవా కార్యక్రమం ప్రపంచాన్నే కదిలించింది. సమాజం త ృణీకరించే, ఎవరూపట్టించు కోని అనాథలశవాలను దహనం చేయడం అనే కర్తవ్యాన్ని ఆమె తనజీవిత లక్ష్యంగా చేసుకుంది. ఇప్పటి వరకు సుమారు 4000 మంది అనాథల దహన సంస్కారాలు స్వయంగా నిర్వహించి, ప్రతీ అమావాస్య రోజున ఆఅస్థికలను పవిత్ర జలాల్లో నిమజ్జనం చేస్తోంది. మనలో చాలామంది సొంత బంధువుల చివరి యాత్రలో కూడా వెనుకడుగు వేస్తుంటే, పూజా శర్మ మాత్రం ఎవరి బంధుత్వం లేకుండానే మానవత్వం పేరుతో ఈమహత్తర సేవ చేస్తోంది. ఆమెకు డబ్బు లేదు, అధికారంలేదు, ఉన్నది మాత్రం అంతులేని దయా భావం మరియు మానవతా స్ఫూర్తి. ఈచిన్న వయసులో ఇంత గొప్ప సేవా భావం కలిగి ఉండటం నిజంగా ఆశ్చర్య కరం. పూజాశర్మ లాంటి యువతే ఈసమాజానికి సూర్తి. ఆమె క ృషి ద్వారా మన హిందూధర్మం యొక్క విశాలత, సానుభూతి, సేవా పరమార్థం స్పష్టంగా ప్రతిఫలిస్తూ ఉన్నాయి. ఇలాంటి వ్యక్తులు ఉన్నంత కాలం ఈలోకం ఇంకా మానవత్వంతో నిండినదే ఔన్నత్యమని చెప్పవచ్చు. పూజాశర్మ వంటి వారు మానవ జీవితానికి అర్థాన్ని చేకూరుస్తున్నారు పూజాశర్మ.

## మాజీ ఎంపీని కలిసిన వైసిపి నాయకులు..



**నెల్లూరు అక్టోబర్ 29 నంది పత్రిక:** నెల్లూరు పార్లమెంట్ మాజీ ఎంపీ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డిని ఆయన యొక్క క్యాంపు కార్యాలయం వద్ద 3వ డివిజన్ వైసీపీ ఇంచార్జ్ అక్కలరెడ్డి నారాయణ రెడ్డి, అనంతసాగరం వైసీపీ మండల కన్వీనర్ బిజివేముల పిచ్చిరెడ్డి మరియు రామచంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేయడం జరిగింది. ఈ సందరరేగా గౌతమ్ రెడ్డి జయంతి దగ్గరలో ఉన్న సందరరేగా మంత్రిగా ఉన్నప్పుడు ఆయన చేసిన సేవలను స్మరించుకోవడం వ్యక్తిత్వాన్ని నెమరు వేసుకోవడం జరిగింది.

# మట్టి మిద్దెలో నివసించే వారికి నోటీసులు అందజేత



**జూపాడు బంగ్లా అక్టోబర్ 29 (నంది పత్రిక)** రాష్ట్రంలో సంభవిస్తున్న మొంథా తుఫాన్ ప్రభావాన్ని ద ృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు సహాయక చర్యలను వేగవంతం చేసింది. ఈ చర్యలలో భాగంగా, నందికొట్కూరు నియోజకవర్గంలోని జూపాడు బంగ్లా మండలం, తుడిచేర్ల గ్రామంలో అధికారులు అప్రమత్తమయ్యారు.

**మట్టి మిద్దెల నివాసితులకు నోటీసులు:-** తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, గ్రామ పంచాయతీ సెక్రెటరీ మరియు రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. గ్రామంలోని బలహీనమైన మట్టి మిద్దెలలో నివసిస్తున్న కుటుంబాలకు ప్రాణ నష్టం మరియు ఆస్తి నష్టం జరగకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా ఇంటింటికి వెళ్లి నోటీసులు అందజేశారు.?ప్రభుత్వ పాఠశాలకు తరలింపు ఆదేశాలు: ఈ నోటీసులలో, మట్టి మిద్దెలలో నివసిస్తున్న వారందరూ వెంటనే తమ ఇళ్లను ఖాళీ చేసి, గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక పునరావాస కేంద్రాలకు తరలి రావాలని సూచించారు. పాఠశాల ఆవరణలో వారికి సంబంధించిన వసతులు, ఆహారం, మంచినీరు వంటి కనీస సౌకర్యాలన్నీ ప్రభుత్వమే కల్పిస్తుందని అధికారులు ప్రజలకు హామీ ఇచ్చారు.?అధికారులు మరియు రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్ యొక్క ఈ ముందస్తు చర్యలు తుఫాన్ ముప్పు నుంచి ప్రజలను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న పటిష్ట చర్యలకు అద్దం పడుతున్నాయి. ప్రజలు అధికారుల సూచనలను పాటించి, సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని కోరారు.

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా గుజ్జుల ఈశ్వరయ్య ఎన్నిక కడప జిల్లాకు గర్వకారణం



**కలసపాడు,అక్టోబర్ 29 ( నంది పత్రిక):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిపిఐ నూతన కార్యదర్శిగా కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తొలిసారిగా కడప జిల్లాకు చెందిన నాయకుడు ఈ స్థానాన్ని అధిరోహించడం జిల్లా ప్రజలకు గర్వకారణంగా మారింది. కడప జిల్లాకు వచ్చిన సందరరేగా సిపిఐ కలసపాడు మండల కార్యదర్శి కామ్రేడ్ గుడిమే సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఈశ్వరయ్యకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందరరేగా సునీల్ కుమార్ మాట్లాడుతూ, "భద్రపల్లె గ్రామానికి చెందిన ఈశ్వరయ్య గారు విద్యార్థి దశ నుంచే సిపిఐ పార్టీలో చురుకుగా ఉన్నారు. ప్రజా సమస్యల పట్ల ఆయనకున్న నిబద్ధత, సేవా తపన ఫలితంగానే రాష్ట్ర కార్యదర్శి స్థానానికి ఎదిగారు" అన్నారు. జిల్లా కార్యదర్శిగా మూడు పర్యాయాలు సేవలందించిన ఈశ్వరయ్య, పేదలకు ఇంటి స్థలాలు, ఇళ్లు, రేషన్ కార్డులు, పెన్షన్‌లు మరియు మౌలిక సదుపాయాల కోసం క ృషి చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా, రైతు సంఘ రాష్ట్ర అధ్యక్షునిగా ప్రజా సమస్యలపై అనేక ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించారు. సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, జాతీయ కార్యదర్శులు నారాయణ, పాండే, కే. రామక ృష? నేత ృత్వంలో జరిగిన రాష్ట్ర సమితి సమావేశంలో ఈశ్వరయ్యను ఏకగ్రీవంగా రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకోవడం పట్ల నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు రాయప్ప, చిన్నప్ప, రమణారెడ్డి, మహాలక్ష్మమ్మ, సాయిదా పాల్గొని కొత్త రాష్ట్ర కార్యదర్శికి శు భాకాంక్షలు తెలిపారు.

# అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నాం.



## లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 29(నంది పత్రిక):-** మొంథా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నంద్యాల పట్టణంలోని లోతట్టు ప్రాంతాల పరిస్థితిని రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. కుందు నది పరివాహక ప్రాంతం (నందమూరి నగర్ వైపు రోడ్), వైయస్సార్ నగర్, పెద్దకొట్టాల, శ్యాం నగర్ చామకాలువ, శ్రమదానం బ్రిడ్జి, ఎస్బిఐ కాలనీ (రామక ృష? పిజి కాలేజ్ సమీపం) వంటి ప్రాంతాల్లో పర్యటించి వరద నీటి ప్రవాహం, కాలువల సామర్థ్యం, మరియు నివారణ చర్యలను సమీక్షించారు. ఈ సందరరేగా స్థానిక ప్రజలు తమ ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రి, కలెక్టర్ ల ద ృష్టికి తీసుకువచ్చారు. అధికారులు వెంటనే అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. ఈ సందరరేగా మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ మాట్లాడుతూ ప్రక ృతి వైపరీత్యాల సమయంలో ప్రజల భద్రతే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమన్నారు. ప్రస్తుతం కుందు నది పరివాహక ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తూ ప్రజలకు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదకర ప్రాంతాల్లో అనవసరంగా సంచరించరాదని మంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

**జిల్లాలో తుఫాను పరిస్థితిపై కలెక్టర్ వివరణ** జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ మొంథా తుఫాను ప్రభావంతో మంగళవారం సాయంత్రం నుండి జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసాయన్నారు. జిల్లాలో సగటు వర్షపాతం 10 సెంటీమీటర్లు కాగా శ్రీశైలం మండలంలో 26 సెంటీమీటర్ల మేర వర్షపాతం నమోదైందన్నారు. జిల్లాలో 10 సెంటీమీటర్లకు మించిన వర్షపాతం నమోదైన మండలాలు మొత్తం 10 ఉన్నాయన్నారు. ముఖ్యంగా నంద్యాల, ఆళ్లగడ్డ, ఆత్మకూరు నియోజకవర్గాలు ఈ భారీ వర్షాలకు ఎక్కువగా ప్రభావితమయ్యాయని కలెక్టర్ తెలిపారు. వెలుగోడు రిజర్వాయర్‌కు సరైన పరిపుష్టి లేకపోవడంతో దిగువకు సుమారు 10 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం వల్ల కుందు నదిలో ప్రవాహం పెరిగిందన్నారు. అయితే నీటిని నియంత్రణలో ఉంచేందుకు తగిన చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ వివరించారు. నంద్యాల అర్బన్ ప్రాంతంలో మొత్తం ఆరు లోతట్టు ప్రాంతాలు ఉన్నాయని, వాటిలో సుమారు 1,400 కుటుంబాలు నివసిస్తున్నాయని పేర్కొన్నారు. ఎవరి ఇళ్లలోకి నీరు చేరిందో వారిని సమీపంలోని పాఠశాలలు, కమ్యూనిటీ సెంటర్ల పునరావాస కేంద్రాలకు తరలించి వారికి భోజనం, వసతి వంటి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. రెవెన్యూ, పోలీసు, మున్సిపల్, పంచాయతీ రాజ్, వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారుల సహకారంతో ఎక్కడైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే స్పందించేలా ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి పంపిస్తున్నామని వివరించారు. అలాగే పంట నష్టం ఇతర నష్టాల అంచనా వేయడం జరుగుతోందని, గురువారం సాయంత్రం నాటికి పంట పొలాల్లోని నీరు తగ్గిన తర్వాత స్పష్టమైన వివరాలు లభించే అవకాశం ఉందన్నారు. రైతులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మొంథా తుఫాను కారణంగా ప్రతి జిల్లాలో పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నారని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులు కూడా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎదురయ్యే ఏ సమస్యలనైనా ప్రభుత్వానికి వెంటనే నివేదించడం జరుగుతోందని, ముఖ్యంగా మొక్కజొన్న, వరి, మిరప, ఉల్లి, పూల వంటి పంటలు వేసిన రైతులకు ప్రభుత్వం నుండి తగిన సహాయం అందించబడుతుందని కలెక్టర్ చెప్పారు.జిల్లా వ్యాప్తంగా అధిక వర్షాల కారణంగా నల్లమల్ల ప్రాంతంలో కురిసిన వర్షాలు 21 వాగుల్లో ప్రవహించి కుందు నదిలో కలిశాయని తెలిపారు. దాంతో బండి ఆత్మకూరు మండలం నారాయణపురం, ఆత్మకూరు మండలంలోని భవనాసి వాగు పొంగిందన్నారు. ఈ నేపథ్యంలో ఆత్మకూరు, బండి ఆత్మకూరు మండలాలు, మహానంది మండలం నందిపల్లి, నంద్యాల అర్బన్ ప్రాంతాల్లో మొత్తం ఆరు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. వర్ష సూచన ప్రస్తుతం లేకపోవడంతో ఉప్పొంగిన వాగులు, రోడ్లమీద ప్రవహిస్తున్న నీరు తగ్గే అవకాశం ఉందన్నారు. శ్రీశైలం, ఆత్మకూరు ప్రాంతాల్లో మాత్రమే వర్ష సూచన ఉన్నదని, మిగతా ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. వాతావరణ పరిస్థితులను ద ృష్టిలో ఉంచుకుని, రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలలకు ఈ నెల 31వ తేదీ వరకు సెలవులు ప్రకటించినట్లు కలెక్టర్ తెలిపారు. నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నంద్యాల ఆర్డిఓ విశ్వనాథ్ ఇతర అధికారులు వారి వెంట పాల్గొన్నారు.



# ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా



**బండిఆత్మకూరు నందిపత్రిక అక్టోబర్ 29:** బండిఆత్మకూరు మండల పరిధి లో ఉన్న నారాయణాపురం, చిన్నదేవాలాపురం గ్రామాలలో బుధవారం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తుంన్నారు. గ్రామీణ నీటి పారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మి నరసింహ ఆధ్వర్యంలో ఈ చర్యలు కోన సాగుతున్నాయి. తుఫాను ప్రభావం కారణంగా నారాయణాపురం, తో పాటు చిన్నదేవాలాపురం గ్రామం కూడా జలమయంగా మారి పోయాయి. ప్రజలు కలు సితమైన నీరు తాగి రోగాల బారిన పడకుండా ముందుజాగ్రత్త చర్యగా గ్రామీణ నీటి పారుదల శాఖధికారులు చర్యలు తీసుకుంటున్నారు. రెండు గ్రామాలతో పాటు నారాపురెడ్డి చెంచు గూడెం లోని గిరిజనులకు కూడా మంచి నీటిని సరఫరా చేస్తున్నారు. మంచి నీరు అందుబాటులోకి లేక పోవడంతో ఇతర గ్రామాల నుండి ట్యాంకర్ల ద్వారా నీటిని తెప్పించి ప్రజలకు నీటిని సరఫరా చేస్తున్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త

### జిల్లా మలేరియా అధికారి



**బండిఆత్మకూరు నందిపత్రిక అక్టోబర్ 29:** సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖరరావు హెచ్చరించారు. బుధవారం బండిఆత్మకూరులో వరద ప్రాంతాన్ని జిల్లా మలేరియా అధికారి పరిశీలించారు. ఈ మెడికల్ క్యాంపును ఆయన సందర్శించి పరిశీలించారు. వర్షాల కారణంగా తాగునీరు కలుషితమయ్యే ప్రమాదం ఉందని ఈ విశయాన్ని గుర్తించి ప్రజలు నీటిని కాచి తాగాలని సూచించారు. గ్రామంలో ఎం ఎల్ హెచ్ పి, ఆశాల ద్వారా తాగు నీటిని, హెచ్ టు ఎస్, స్టిప్ ల నీటి శాంపిల్స్ ను సేకరించటం జరిగిందని హెల్త్ అసిస్టెంట్ చక్రవర్తి మలేరియా అధికారికి వివరించారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత ప్రజలు రక్త పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు సూచించారు

# మెడికల్ క్యాంపులను నిర్వహించండి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖా ధికారి



**బండిఆత్మకూరు నందిపత్రిక అక్టోబర్ 29:** వర్షాలు తగ్గు ముఖం పట్టిన తర్వాత గ్రామాలలో మెడికల్ క్యాంపులను నిర్వహించాలని నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వెంకటరమణ వైద్యాధి కారులను ఆదేశించారు. బుధవారం బండిఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డి ఎమ్ అండ్ హెచ్ ఓ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందరరేగా మందులకు సంబంధించిన స్టోర్ రూంను, ల్యాబ్ ను పరిశీలించారు.కొత్తగా వచ్చిన బ్లడ్ ప్రెషర్ యంత్రన్ని కూడా పరిశీలించారు. డెలివరీ తో పాటు ఓ పి రిజిస్టర్ లను కూడా ఆయన పరిశీలించారు. సి డి, ఎన్ సి డి, ఈ హెచ్ ఆర్ లను గురించి వైద్యధికారి భావనా రెడ్డిని అడిగి తెలుసు కున్నారు. మలేరియా, డెంగ్యూ, డయేరియా, సీజనల్ వ్యాదుల గురించి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఫీల్డ్ స్టాఫ్ అప్రమత్తముగా ఉండి ప్రజలకు వైద్య సేవలను అందించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యధికారులు భావనారెడ్డి, సవితతో పాటు ఫార్మసిస్ట్ సుబ్బారావు, ల్యాబ్ టెక్నిసియన్ మధునాయక్, హెల్త్ సూపర్ వైజర్ రవికుమార్, వెంకటశివయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి విలయ తాండవం - అంతటా జలమయం





**నారాయణాపురం చిన్నదేవాళా పురం గ్రామాలు**

**మంగలేటి కాలువ ఆక్రమానే కారణం**

**కుందూ కు 22,500 క్యూసెక్కుల నీరు**

బండిఆత్మకూరు నందిపత్రిక అక్టోబర్ 29: ప్రక ృతి సామాన్యుల జీవనం పై విలయతాండవం చేసింది. దీనితో అన్నిరకాల సామాజిక వర్గాలకు అల్లాడిపోతున్నారు. గత రెండు రోజులుగా మంతా తుఫానుకారణంగా కురుస్తున్న వర్షాల తాకిడికి బండిఆత్మకూరు మండలం లోని చాలా గ్రామాలు జలమయమై పోయాయి. నారాయణాపురం, చిన్నదేవాలాపురం గ్రామాలు పూర్తిగా జాలాదిగ్బంధంలో చిక్కుకున్నాయి. నారాపురెడ్డి కుంట చెరువు నిండి అలుగు ద్వారా నీరు ప్రవహించడంతో పాటు, చిన్నదేవాలాపురం గ్రామానికి సమీపంలో ఉన్న మంగలేటి కాలువ ద్వారా నీరు పొంగి ప్రవహించడంతో నారాయపురం, చిన్నదేవాలాపురం గ్రామాలు చెరువులను తలపింప చేసేవిధంగా తయారు అయ్యాయి. మంగలేటి కాలువను కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకొని సాగు చేస్తూ ఉండటంతో కాలువ కుచించుకొని పోవడం వల్ల నీరు రెండు గ్రామాలలోకి ప్రవహించిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. చిన్నదేవాలాపురం సర్పంచ్ మధు బాధితులకు పునరావాసం కల్పించి భోజనసదుపాయాలను కల్పిస్తున్నారు. నారాయపురంలో తెలుగుగంగ కాలువ డిస్ట్రిబ్యూటరీ ఉపాధ్యక్షుడు కంచర్ల మనోహర్ చౌదరి పరిస్థితిని సమీక్షించి ప్రజలకు భోజనాసౌకయాలను కల్పించారు. ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి రెండు గ్రామాలను సందర్శించి ప్రజలకు పునరావాసం కల్పించే ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామాలలో నడవడానికి కూడా వీలు లేని పరిస్థితులు నెలకొనిఉండడంతో ఆర్డీఓ నాగజ్యోతి ట్రాక్టరు ఎక్కి ప్రజలను అప్రమత్తం చేసారు. నంద్యాల జిల్లా డి ఎమ్ అండ్ హెచ్ ఓ వెంకటరమణ ఈ గ్రామాలకు చేరుకొని ప్రజలకు వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. డి ఎమ్ అండ్ హెచ్ ఓ ఆదేశాల మేరకు రెండు గ్రామాలలో వ్యాధులు ప్రబలకుండా వైద్యధికారులు దినేష్ కుమార్, హేమంతా సమీరా తో పాటు వైద్యసిబ్బంది ప్రజలకు మందులను పంపిణీ చేస్తున్నారు. మండల తహసీల్దారు పద్మావతమ్మ బుధవారం తెల్లవారుజామనాటినుండే రెవిన్యూ సిబ్బందిని అప్రమత్తం చేసి సహాయక చర్యలు చేపట్టమని సూచిస్తున్నారు. తుఫాను ప్రభావం కారణంగా భోజనం గ్రామం వద్ద ఉన్న వంతెన తో పాటు పార్నపల్లె, కాకనూరు గ్రామాల మధ్యన ఉన్న వంతెన పై నీళ్లు పొంగి ప్రవహిస్తున్నాయి.గాలిచెన్నయ్యపాలెం గ్రామానికి ఇరువైపుల ఉన్న మద్దిలేరువాగు ఎల్ వాగు ఉధ్రుతంగా ప్రవహిస్తూవుండడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎస్ ఐ జగన్మోహన్ పోలీస్ సిబ్బంది తెల్లవారుజామునుండే గ్రామాలకు చేరుకొని పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ప్రజలను జాగ్రత్తగా గ్రామాలకు చేరుకునే విధంగా ట్రాక్టర్ల ద్వారా పంపించే ప్రయత్నలను చేస్తున్నారు. మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ముమ్మడి నాగక ృషా?రెడ్డి తోపాటు క్లస్టర్లు మల్లేశ్వరెడ్డి, జీసీ పాలెం లింగారెడ్డి, పార్టీ కార్యకర్తలు నీటిమునకకు గురిఅయిన బాధితులకు సహాయక చర్యలను చేపట్టడంలో మునిగితేలు తున్నారు. కర్నూల్ కడప కాలువ క్రింద సాగు చేసిన వరి పంటలు చాలా మటుకు నీటి మునకకు గురి అయ్యాయి. పైర్లు కోసే దశలో ఇలా తుఫాను తాకిడికి గురికావడంతో రైతాంగం తల్లడిల్లిపోతువుంది.వరి పంటతో పాటు మొక్కజొన్న, సొయాబీన్ పంటలు కూడా పూర్తిగా దెబ్బ తిన్నాయి.

**కుందూకు 22,500 క్యూసెక్కుల నీరు విడుదల**

సంతజుటూరు పిక్ అప్ ఆనకట్ట నుండి కుందూనదికి 22వేల 500క్యూసెక్కుల కేసి కెనాల్ ఏ ఈ మునాఫ్ నీటిని విడుదల చేశారు. నీటి తాకిడికి కాలువ కట్టలు తెగి పోకుండా ముందుజాగ్రత్త చర్యగా కె సి కెనాలు ఉన్నతా ధికారుల ఆదేశాల మేరకు నీటిని పూర్తిగా కుందూ నదికి విడుదల చేశారు.



## తోటి విమాన ప్రయాణికురాలుకు వైద్య సేవలు అందించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



ఢిల్లీ. అక్టోబర్ 29 . (నంది పత్రిక ):ఢిల్లీ నుంచి హైదరాబాద్ వెళుతున్న ఇండిగో విమానం నంబర్ 6%జు% 2027 లో మంగళవారం రాత్రి ప్రయాణిస్తున్న ప్రయాణీకురాలు సయ్యద్ ఖదీజాకు గాలిలో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతీ నొప్పి రావడంతో అదే విమానంలో ప్రయాణిస్తున్న స్వయన డాక్టర్ అయిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వెంటనే స్పందించి శ్వాస తీసుకోవడం ఇబ్బంది, ఛాతి నొప్పితో బాధపడుతున్న తోటి విమాన ప్రయాణికురాలు సయ్యద్ ఖధీజాకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రాథమిక వైద్య సేవలు అందించి ధైర్యం చెప్పారు. దీంతో తోటి విమాన ప్రయాణికులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని అభినందించారు.

## శబాష్ బుడ్డోడా..

**తల్లి ని తండ్రి హిస్తున్నాడని ఏడేళ్ల బాలుడు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు..**

**తండ్రి ని పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చిన 2 టౌన్ ఏఎస్ఐ మాణిక్యమ్మ.**



నంద్యాల బ్యూరో, అక్టోబర్ 29, నంది పత్రిక:- తల్లిని తన తండ్రే హింసిస్తున్నాడని... చూస్తూ ఉండలేక ఏడుస్తూ 2 వ పట్టణ పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసిన ఏడేళ్ల బాలుడు.వివరాల్లోకి వెళితే నంద్యాల పట్టణం లోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఒక మహిళా బుధవారం భర్త అనుమానిస్తు... రోజు నానా రకాలుగా హింసిస్తూ ఉండటం తో విసుగేత్తి పురుగుల మందు తాగి ఆత్మ హత్యకు ప్రయత్నించగా... ఆమెను కాపాడేందుకు స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడికి చేరుకున్న ఆమె భర్త ఆ స్థితిలో కూడ తన తల్లిని హింసించడం చూడలేక ఒక చిన్న పిల్లాడు పరిగెడుతూ 2 టౌన్ పోలీస్ స్టేషన్ వచ్చి... అక్కడ ఉన్న వారితో విషయం చెప్పటం అందరికి కలిచి వేసింది... విషయం తెలుసుకున్న మహిళా ఏఎస్ఐ మాణిక్యమ్మ %×% ఆ బాలుడి ఫిర్యాదు ను ఓపికతో విని... వెంటనే స్పందించి ఆసుపత్రి వద్ద ఉన్న బాలుడి తండ్రిని కానిస్టేబుల్ ద్వారా పంపించి.... ఆ వ్యక్తి నీ సీఐ ఎదుట హాజరు పరిచి సీరియస్ గా కౌన్సిలింగ్ ఇచ్చారు..తన మాటకు ఇలా వెంటనే పోలీస్ వారు స్పందించి చర్యలు తీసుకోవటం చూసి... ఆ బాలుడు ఎంతో సంతోషాన్ని వ్యక్త పరుస్తూ తన తల్లి దగ్గరికి వెళ్ళటం... పోలీస్ వారి స్పందనకు అక్కడ ఉన్న అందరు సంతోషం వ్యక్తం చేసారు.

## చిన్నారి గుండె ఆపరేషనకు ఎంపీ శబరి ఉదార స్వభావం



బండిఆత్మకూరు నందిపత్రిక అక్టోబర్ 29: చిన్నారి గుండె ఆపరేషన్ కు ప్రభుత్వం నుండి నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. బండిఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఏ కోడూరు గ్రామానికి చెందిన గజ్జెల మల్లేశ్వరి కుమారుడు భూమా యశ్వంతరెడ్డి అనే మూడు నెలల చిన్నారి గత కొద్ది రోజుల నుండి గుండె సభంధిత వ్యాధితో బాధపడుతూ తిరుపతి లోని పద్మావతి చిల్డ్రన్ హార్ట్ సెంటర్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారు. ఇలాంటి పరిస్థితులలో తప్పనిసరిగా సర్జరీ చెయ్యాలని వైద్యులు సూచించారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న చిన్నారి తల్లి నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి తో ఫోన్ లోనే మొరపెట్టుకున్నారు. ఈ విషయంపై వెంటనే స్పందించిన నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి ఎల్ ఓ సి కోసం ఎంపీ లెటర్ ఇచ్చి విజయవాడలో సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఆపరేషన్ కు అవసరమైన 2లక్ష ల రూపాయలను మంజూరు చేయించారు. ఈ విషయంలో తమకు ఆర్థిక సహాయం మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకు, మంజూరు చేయించిన ఎంపీ బైరెడ్డి శబరికి గజ్జెల మల్లేశ్వరి కుటుంబ సభ్యులు క ృతజ్ఞతలను తెలియ జేశారు.

# స్మార్ట్ కిచెన్ విధానం మంచి కార్యక్రమం... అద్భుతం,దేశానికే ఆదర్శనీయం..!





**నీతీ ఆయోగ్ జాయింట్ సెక్రటరీ మరియు వైఎస్ఆర్ కడప ఆకాంక్షిత జిల్లా ప్రాబరీ అధికారి సిద్దార్థ్ జైన్ జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోకలిసి సి.కె.దిన్నె జెడ్పీ హైస్కూలు లో స్మార్ట్ కిచెన్ పరిశీలన**

వై ఎస్ ఆర్ కడపచీఫ్ బ్యూరో,అక్టోబర్ 29 :నంది పత్రిక సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ నిర్వహణ అదుతేంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం మరింత బాగుందని దేశానికే ఆదర్శవంతంగా ఉన్నాయని.. నీతీ ఆయోగ్ జాయింట్ సెక్రెటరీ మరియు వైఎస్ఆర్ కడప ఆకాంక్షిత జిల్లా ప్రాబరీ అధికారి సిద్దార్థ్ జైన్ సంత ృప్తి వ్యక్తం చేశారు.జిల్లా పర్యటన లో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోకలిసి రాష్ట్రానికే ఆదర్శవంతంగా నిర్మించి, డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం ను సమర్థవంతంగా నిర్వహిస్తున్న సి.కె.దిన్నె జెడ్పీ హైస్కూలులోని సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ ను నీతి ఆయోగ్ జాయింట్ సెక్రెటరీ పరిశీలించారు. ఈ సందరరేగా ఆకాంక్షిత జిల్లా,ఆకాంక్షిత బ్లాకుల అభివ ృద్ధిలో భాగంగా.. జిల్లా కలెక్టర్ వినూత్న ఆలోచనతో పైలెట్ ప్రాజెక్టుగా అమలులోకి తీసుకొచ్చిన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్ నిర్వహణ తీరును క్షుణ?ంగా పరిశీలించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి స్మార్ట్ కిచెన్ షెడ్ నిర్వహణ గురించి ప్రాబరీ అధికారికి వివరిస్తూ... దేశంలోనే తొలిసారిగా సికె దిన్నె ఎంపిపి పాఠశాల ఆవరణ లో రూ.56 లక్షల తో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ అడ్వాన్స్ డ్ స్మార్ట్ కిచెన్ ద్వారా..ప్రతిరోజు చుట్టుపక్కల గ్రామాల్లోని 33 పాఠశాలల్లోని 1758 మంది విద్యార్థులకు శుచికరమైన రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని అందివ్వడం జరుగుతుం దన్నారు. డిసెంబర్ చివరి నాటికల్లా కడప జిల్లాలోని 11 మండలాల్లో 33 స్మార్ట్ కిచెన్ల ద్వారా 1,24,689 మంది విద్యార్థులకు రుచి, శుచికరమైన ఆహారాన్ని అందిస్తామని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం సికే దిన్నె 2, జమ్మలమడుగు 2, కడపలో 1 స్మార్ట్ కిచెన్ ల ద్వారా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద 136 పాఠశాలలకు చెందిన 10,332 మంది విద్యార్థులకు 13 ప్రత్యేక వాహనాల్లో ఆహారాన్ని పంపేలా చర్యలు చేపడుతున్నామన్నారు. న్యూట్రిషనిస్ట్ పర్యవేక్షణలో సోలార్ పవర్ తో పనిచేసే ఈ స్మార్ట్ కిచెన్ లో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను పాటిస్తున్నామన్నారు. మెరుగైన నాణ్యత కోసం ఇక్కడ ప్రత్యేక ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంటు నీటినే వంటకు ఉపయోగించడం జరుగుతోందన్నారు. ఈ సందరరేగా స్మార్ట్ కిచెన్ ను సందర్శించిన నీతి ఆయోగ్ జాయింట్ సెక్రెటరీ వంటకు సంబంధించిన అన్ని ప్రక్రియలను,సరుకుల నాణ్యత, భోజనం తయారీ విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఆర్ఓ ప్లాంటు, ఆహార పంపిణీ వాహనాలను కూడా ప్రాబరీ అధికారి సిద్ధార్థ జైన్ క్షుణ?ంగా పరిశీలించారు. వంట నిర్వాహకులను పలకరించగా.. ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం శుచి, రుచితో కూడిన భోజనాన్ని నిరీ?త సమయానికి తాము అందించ గలుగుతున్నామని, అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా సులభంగా.. వంటను పూర్తి చేయగలుగుతున్నామని వంట సిబ్బంది తెలపడంతో... జాయింట్ సెక్రెటరీ సంతోషాన్ని, సంత ృప్తి ని వ్యక్తం చేసారు. సికె దిన్నె స్కూలు స్మార్ట్ కిచెన్ పనితీరు అదుతేంగా ఉందని, రాష్ట్రానికే కాదు.. దేశానికే ఆదర్శంగా స్మార్ట్ కిచెన్ విధానం ను రూపొందించారని. జిల్లా కలెక్టర్ ను ప్రాబరీ అధికారి అభినందించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గ్రామీణ ప్రాంత ప్రజల అభివ ృద్ధికి బాటలు వేస్తున్నాయని.. సంక్షేమ పథకాల అమలులో క్షేత్రస్థాయిలో జిల్లా యంత్రాంగం, సంబందిత అధికారుల సేవలు ప్రశంసనీయమని జాయింట్ సెక్రెటరీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిపి నోడల్ అధికారి జోయల్ విజయ్ కుమార్, విద్యాశాఖ ఆర్జెడి శామ్యూల్, డీఈవో శంశుద్దిన్, హౌసింగ్ పీడి రాజరత్నం,సమగ్ర శిక్ష ఏపీసి ఇంజినీరింగ్ అధికారులు, రెవెన్యూ, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం సర్కారు కసరత్తు

తెలంగాణ ప్రభుత్వ విద్యా రంగం ఇంకో కీలక దశలోకి ప్రవేశిస్తోంది. ఇప్పటివరకు తరచూ వినిపించిన విమర్శ ఏమంటే %--% ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన విద్యను అందించడంలో వెనుకబడ్డాయి, ప్రైవేట్ స్కూళ్లే భవిష్యత్తు అన్న అపోహ. ఈ అభిప్రాయాన్ని మార్చడమే కాదు, ప్రభుత్వ బడి బోధనను అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్లాలని సర్కారు ఇటీవల తీసుకున్న నిర?యం అప్రతిహతం. "గ్లోబల్ లెర్నింగ్ టూర్" పేరిట ఉత్తమ ఉపాధ్యాయులను సింగపూర్, ఫిన్లాండ్, జపాన్, వియత్నాం దేశాలకు పంపే నిర?యం, కేవలం కార్యక్రమం కాదు ౦ భవిష్యత్ తరాలకు పడ్డ బలమైన బంగారు బాట.మనం ఎప్పుడూ ఉదాహరణగా చూపే ఫిన్లాండ్ బోధన విధానం, జపాన్ విద్యా వ్యవస్థలోని క్రమశిక్షణ, సింగపూర్‌లోని టెక్నాలజీ మరింత అనుసంధానమైన విద్యా విధానయ ఇవన్నీ మనకు ఆదర్శాలు. ఈ వ్యవస్థలను పుస్తకాల ద్వారా తెలుసుకోవడం ఒకటి, ప్రత్యక్షంగా చూసి ఆలోచనా ధోరణి మార్చుకోవడం మరోటి. అందుకే ఈ పర్యటన ఉపాధ్యాయులకు కేవలం ఒక విదేశీ శిక్షణ కాదుబీ కొత్త విద్యా తత్వాన్ని హ ృదయపూర్వకంగా గ్రహించే అంతర్ముఖ యాత్ర.ఈ కార్యక్రమం కోసం ఎంపిక ప్రక్రియను కూడా ప్రభుత్వం పారదర్శకతతో మలచింది. విద్యార్థుల్లో అభ్యాసన పట్ల ఆసక్తి పెంచిన వారు ఎవరు?బోధన పద్ధతుల్లో కొత్త ప్రయోగాలు చేసినవారు ఎవరు?బడి బాట పట్టించేందుకు క ృషి చేసినవారు ఎవరు?వారి గత మూడు సంవత్సరాల బోధనా నిలకడ, ఫలితాలు, ఆచరణ ౦ ఇవన్నీ ప్రధాన ప్రమాణాలు.అందునా, కలెక్టర్ నేత ృత్వంలో ఉన్న కమిటీల ఎంపిక మరింత నిష్పక్షపాతంగా ఉండేలా రూపుదిద్దుకుంది. అంటే, పనితో నిరూపించుకున్నవారికే ఈ అవకాశయ ఇది సంతోషకరమైన అంశం. ఇప్పటి వరకు మన తరగతి గదుల్లో బోధన ఎక్కువగా పాఠ్యపుస్తక కేంద్రితమై ఉంది. పిల్లలు ఆలోచించడానికి, సందేహాలు అడగడానికి, ప్రయోగాలు చేయడానికి విస్త ృత అవకాశాలు లేకపోయాయి. ఈ విదేశీ పర్యటనల్లో ఉపాధ్యాయులు చూసేది:పాఠాన్ని జీవన నైపుణ్యాలతో ఎలా అనుసంధానిస్తారు,విద్యార్థి వ్యక్తిత్వ వికాసానికి బోధన ఎలా దోహదం చేస్తుంది, ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని గుర్తించే పద్ధతులు, పాఠశాల వాతావరణాన్ని స్వేచ్ఛా? ఉత్సాహ భరితంగా ఎలా తీర్చిదిద్దాలి, తరగతి గదిలో టెక్నాలజీని ఎలా సరైన రీతిలో వినియోగించాలి ?ఇవి కేవలం పద్ధతులు మాత్రమే కాదు ౦ విద్యాప్రవాహాన్ని విద్యార్థి వైపు మళ్లించే మార్పులు.ఈ మార్పులు పాఠశాలల్లో అమలు జరిగితేవిద్యార్థి ప్రశ్నలు అడగడం నేర్చుకుంటాడు, పరిశీలన, విశ్లేషణ, సమస్య పరిష్కారం వంటి నైపుణ్యాలు పెరుగుతాయి,పరీక్షల కోసమే చదవడం కాదు, జీవితాన్ని అర్థం చేసుకునే విద్యగా మారుతుంది. అదే సమయంలో, ప్రజల్లో ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పునరుద్ధరించబడుతుంది. నాణ్యమైన విద్య అంటే పెద్ద ఫీజులు కాదు, నాణ్యమైన బోధనే. ఈ సందేశాన్ని ఈ నిర?యం బలంగా తెలియజేస్తుంది.(డా:సి.హెచ్.ప్రతాప్) అయితే, ఇక్కడే ఆగకూడదు. విదేశీ పర్యటన తర్వాత ఉపాధ్యాయులు నేర్చుకున్న పద్ధతులు పాఠశాలల్లో సమగ్రంగా అమలవుతాయా? అనుభవాన్ని ఇతర ఉపాధ్యాయులతో పంచుకునే వేదికలు ఏర్పడుతాయా? నూతన శిక్షణ స్థానిక పరిస్థితులకు ఎలా అనుసంధానం అవుతుంది? ఇవి ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షించాలి. అప్పుడు మాత్రమే ఈ ప్రయత్నం ఒక కార్యక్రమంగా కాకుండా, దీరకాలిక విద్యా సంస్కరణగా నిలుస్తుంది. హేట్సాఫ్ టు తెలంగాణా సర్కార్.



## మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి - నల్లేరు విశ్వనాథ రెడ్డి

కాశినాయన, అక్టోబర్ 29 (నంది పత్రిక): బద్వేల్ నియోజకవర్గంలో మొంథా తుఫాన్ కారణంగా విస్తారంగా పంటలు నష్టపోవడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నల్లేరు విశ్వనాథ రెడ్డి రైతులను పరామర్శించి, వారి సమస్యలను తెలుసుకున్నారు. కాశినాయన మండలంలోని చిన్నాయపల్లె, కోడిగుడ్లపాడు గ్రామాలను సందర్శించిన ఆయన, తుఫాన్ ప్రభావంతో ఉల్లి పంటలు పూర్తిగా నష్టపోయిన రైతులతో మాట్లాడి, వారి బాధలను విన్నారు. రైతులు లక్షల్లో అప్పులు చేసి పంటలు వేసుకున్నా, వర్షాల కారణంగా అన్నీ నీటిలో కలిసిపోయాయని విచారం



వ్యక్తం చేశారు.వ్యవసాయ శాఖ అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించిన విశ్వనాథ రెడ్డి, వెంటనే నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు నేరుగా ఇన్సూరెన్స్ చెల్లింపులు జరిపి, రైతు భరోసా కేంద్రాల ద్వారా సకాలంలో సాయాన్ని అందించిందని గుర్తుచేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రైతులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆయన తీవ్రంగా



విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం నష్టపోయిన రైతులకు ఆర్థిక సాయం అందించకపోతే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఉద్యమానికి సిద్ధంగా ఉంటామని నల్లేరు విశ్వనాథ రెడ్డి హెచ్చరించారు.

# "స్టార్టప్ కడప" లక్ష్యం యువతకు స్ఫూర్తిదాయకం..!!



## నీతి ఆయోగ్ జాయింట్ సెక్రెటరీ, వైఎస్ఆర్ కడప ఆకాంక్షిత జిల్లా ప్రాబరీ అధికారి సిద్దార్థ్ జైన్ జిల్లా కలెక్టర్ తో కలిసి పి-4 "స్టార్టప్ కడప హబ్" సెంటర్ నిర్మాణ పనుల పరిశీలన

కడప,చీఫ్ బ్యూరో అక్టోబర్ 29 :నంది పత్రిక ఉద్యోగం అందుకునే స్థాయి నుండి ఉద్యోగాలు అందించే స్థాయికి యువత ఎదగాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం యువతకు స్ఫూర్తిదాయకం అని.. నీతీ ఆయోగ్ జాయింట్ సెక్రెటరీ, వైఎస్ఆర్ కడప ఆకాంక్షిత జిల్లా ప్రాబరీ అధికారి సిద్దార్థ్ జైన్ ప్రశంసించారు. బుధవారం కడప అర్బ్ కాలేజ్ సమీపంలో నిర్మాణంలో ఉన్న పి-4 "స్టార్టప్ కడప హబ్" సెంటర్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోకలిసి కడప ఆకాంక్షిత జిల్లా ప్రాబరీ అధికారి సిద్దార్థ్ జైన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆశించే స్థాయి నుండి శాశించే స్థాయికి ఎదగాలంటే ప్రతిఇంటి నుండి ఒక స్టార్ట్ అప్ ఎదగాలనే ఆయన ఆలోచన ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం అన్నారు. ఇలాంటి స్టార్ట్ అప్ కడప కార్యక్రమాన్ని ఆకాంక్ష జిల్లా కడపలో ప్రప్రథమంగా ఏర్పాటు కావడం అభినందనీయం అన్నారు. అధునాతన సదుపాయాలతో అన్ని రకాల మౌలిక వసతులతో రూపుదిద్దుకోనున్న కడప స్టార్ట్ అప్ కేంద్రం.. యువ స్టార్టప్ వ్యవస్థాపకులు, క్రీడాకారులు, చిన్న, మధ్యతరహా వ్యాపార సంస్థల అభివృద్ధికి పునాది వేస్తూ, కడపను వ్యాపార అవకాశాల కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా కీలక పాత్ర పోషించనుందన్నారు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. అత్యాధునిక వసతులతో రూ. 10 కోట్ల అంచనా వ్యయంతో స్టార్ట్ అప్ కడప సెంటర్ నిర్మాణం చేపట్టడం జరుగుతోందన్నారు. దేశ, విదేశాల్లో స్థిరపడిన కడప జిల్లా వాసుల సహకారంతో, వారిని అనుసంధానం చేసుకుని స్టార్ట్ అప్ కడప హబ్ ను ముందుకు తీసుకువెళ్లామన్నారు. 25,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో %+%౩ అంతస్తులతో, పీఈబీ టెక్నాలజీ ఆధారంగా ఈ భవన నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందుకు గాను స్థానిక పిర్రీసాయి ఎలక్ట్రికల్స్ రూ.4 కోట్లు విరాళం అందించనుందన్నారు. "స్టార్టప్ కడప" కేవలం ఒక భవనం మాత్రమే కాదని.. ఇది యువత కలలకు రూపురేఖలు ఇచ్చే వేదిక అన్నారు. ఆవిష్కరణ, ఆధునికత, అభివృద్ధికి దిక్సూచిగా ఇది నిలవనుందన్నారు. కడపను పారిశ్రామిక, సాంకేతిక దిశలో ముందుకు నడిపించేందుకు ఇది ఒక మంచి విజ్ఞాన, ఉద్యోగ, ఉపాధి వనరుగా ఉపయోగపడనుందన్నారు. కడప జిల్లా ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగు పరిచే దిశగా.. "స్టార్ట్ అప్ కడప" పని చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆయన.. నిర్మాణ ప్రాజెక్ట్ కు సంబంధించిన వివరాలను బిల్డింగ్ నమూనా మ్యాప్ ద్వారా క్షుణ్ణంగా ప్రాబరీ అధికారికి వివరించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ రాజరత్నం, ఆకాంక్షిత జిల్లా నోడల్ అధికారి జోయెల్ విజయ్ కుమార్, సంబంధిత శాఖల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# చెరువుల స్థితిని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

## అధికారులకు తక్షణ చర్యల సూచనలు



గోపవరం, అక్టోబర్ 29 (నంది పత్రిక): మొంథా తుఫాన్ ప్రభావంతో చెరువులు నిండిపోతుండటంతో గోపవరం మండలంలోని సంద్రపల్లి, సంగసముద్రం చెరువుల పరిస్థితిని మాజీ ఎమ్మెల్యే శ్రీమతి విజయమ్మ గారు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్, ఎంపీడీఓ, గోపవరం ఎస్ఐ, డీఈఈ, ఇరిగేషన్ అధికారి, తహసీల్దార్ తదితర అధికారులు పాల్గొన్నారు. చెరువులకు భారీగా నీరు చేరుతుండటంతో, ఎటువంటి ప్రమాదాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను విజయమ్మ గారు సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "చెరువుల బండలు బలహీనంగా ఉన్న చోట తక్షణం బలోపేతం చేయాలి. చెరువు నీరు గ్రామాల వైపు మళ్లకుండా తగిన చర్యలు తీసుకోవాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి, బద్వేల్ మున్సిపాలిటీ టీడీపీ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగల్ రెడ్డి, గోపవరం మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, గోపవరం సొసైటీ అధ్యక్షుడు వెంకయ్య నాయుడు, వైస్ ఎంపీపీ రామ్మోహన్ రెడ్డి, మల్లెంకొండ దేవస్థానం చైర్మన్ మల్లెంకొండయ్య, రామసుబ్బారెడ్డి, ఎల్లారెడ్డి, సాలువ ఆదామ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మరింత పురోగతి సాధించేందుకు సమిష్టిగా కృషి చేయండి

## నీతి ఆయోగ్ జాయింట్ సెక్రెటరీ మరియు ఆకాంక్షిత జిల్లా ప్రాబరీ అధికారి ఆకాంక్షిత జిల్లాలు, మండలాల కార్యక్రమాల పై సమీక్ష సమావేశం



వైయస్సార్ కడప జిల్లాచీఫ్ బ్యూరో, అక్టోబర్ 29: నంది పత్రిక ఆకాంక్షిత జిల్లాల ప్రగతిలో వైయస్సార్ కడప జిల్లా మరింత పురోగతి సాధించేందుకు సమిష్టి కృషితో ముందుకు వెళ్లాలని నీతి ఆయోగ్ సెక్రెటరీ జాయింట్ సెక్రెటరీ మరియు ఆకాంక్షిత జిల్లా ప్రాబరీ అధికారి సిద్ధార్థ జైన్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా సచివాలయంలోని బోర్డ్ రూమ్ నందు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తో కలిసి వై ఎస్ ఆర్ కడప ఆకాంక్షిత జిల్లా మరియు ఆకాంక్షిత బ్లాక్ ప్రోగ్రాం ప్రగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ సెక్రెటరీ మాట్లాడుతూ.. 2025 మార్చి నాటికి 73.6 స్కోరు సాధించి టాప్ 5 జిల్లాలలో వైయస్సార్ కడప జిల్లా నిలిచిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి గారిని అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యము, పౌష్టికాహారము, విద్య, వ్యవసాయం మరియు నీటి వనరులు, ఆర్థిక స్వావలంబన %౦% నైపుణ్యాభివృద్ధి,కనీస మౌలిక సదుపాయాలు విభాగాలలో సంబంధిత అధికారులు వినూత్నంగా ఆలోచించి వాటి తీసుకోవలసిన చర్యలపై ప్రత్యేక ద ృష్టిసారించాలన్నారు.ప్రతి అధికారి వారి అనుభవం తో వినూత్న పద్దతులతో శాఖల ప్రగతికి పని చేయాలన్నారు. ఉదాహరణకు విద్యారంగానికి సంబంధించి కడప జిల్లాలో అమలవుతున్న స్మార్ట్ కిచెన్ విధానం అదుతీంగా ఉందని అలాగే ప్రతి విభాగంలోనూ వినూత్న ఆలోచనలతో ప్రగతి సాధన దిశగా పని చేయాలన్నారు.వైద్యానికి సంబంధించి గర్భవతులలో రక్తహీనత నివారణకు తీసుకోవలసిన చర్యలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. బరువు తక్కువ గల పిల్లల పెరుగుదల కు తల్లిదండ్రులకు తగు సూచనలు ఇవ్వడం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకునేలా సూచించాలన్నారు. పాఠశాలలు,అంగన్వాడీ కేంద్రాలలో శు ద్ధమైన తాగునీరు అందించాలన్నారు. నీటి వసతి తో కూడిన మరుగుదొడ్ల ఏర్పాటు ద్వారా సతాశీతాలుఉంటాయన్నారు భూగర్భజలాల పెంపునకు జిల్లా నీటి యాజమాన్య సంస్థ కు లక్ష్యాన్ని నిర్దేశించి లక్ష్యసాధనకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి వివరిస్తూ...జిల్లా లో సామాజిక స్థాయిని (అభివృద్ధి) ..ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి తీసుకురావడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం మని,ప్రతి మూడు నెలలు, ఆరు నెలలు, సంవత్సరానికి ఒకసారి.. 5 అంశాలకు సంబంధించి.. కీ పారామీటర్ ఇండికేటర్ (కెపిఐ) పాయింట్ల ఆధారంగా.. ప్రగతిని లెక్కించడం జరుగుతుందన్నారు. అందులో..ముఖ్యంగా హెల్త్ అండ్ న్యూట్రిషన్, ఎడ్యుకేషన్ -నైపుణ్యాభివృద్ధి,గృహ నిర్మాణం, వ్యవసాయం, పశుపోషణ, మౌలిక సదుపాయాలు ...మొదలైన శాఖల్లో నిర్దేశిత లక్ష్యాలను సాధించడంలో మరింత పురోగతి సాధనకు కృషి చేస్తున్నామన్నారు.అందు కోసం.. సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ఆ మేరకు.. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు.ఈ సమావేశంలో భాగంగా జాయింట్ సెక్రెటరీ గారిని జిల్లా కలెక్టర్ సన్మానించి సత్కరించారు. ఈ సమావేశంలో సిపిఓ హజరతయ్య, డీఈవో షంషుద్దీన్, డి ఆర్ డి ఏ పిడి రాజ్యలక్ష్మి ,హౌసింగ్ పిడి రాజా రత్నం,డిఎం %ల% హెచ్ ఓ డా.నాగరాజు,ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల వలన నీట మునిగిన పంటల వివరాలను పంట నష్టాలను సేకరించి ఐదు రోజుల్లో నివేదిక సమర్పించాలి:

## జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి



భీమవరం: చీఫ్ బ్యూరో అక్టోబర్ 29,నంది పత్రిక మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో నీట మునిగిన పంటల వివరాలను ఐదు రోజుల్లో సేకరించి నివేదిక సమర్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ ఛాంబర్ నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మొంథా తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాల వలన నీట మునిగిన పంటల వివరాలను తెలుసుకునేందుకు సంబంధిత శాఖల అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఐదు రోజుల్లో నీట మునిగిన పంటల వివరాలను సేకరించి పంట నష్టాలు నివేదికను సమర్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే పడిపోయిన పంట పొలాలు నీటా మునిగిన వరి చేల నుండి నీరు బయటకు పంపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పంట నష్ట వివరాలు తెలుసుకునేందుకు రైతు సేవ కేంద్రాల వద్ద సమావేశాలు ఏర్పాటు చేసి వివరాలను సేకరించాలని అన్నారు. పంట నష్టం జరిగిన ప్రతి రైతును ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ గూగుల్ మీట్ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, ఏడీలు, ఎంఏవోలు పాల్గొన్నారు.

# అధైర్య పడవద్దు ఆదుకుంటా - ఎమ్మెల్యే బుడ్డా



బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 29: వరద బాధితులు ఎవరు కూడా అధైర్య పడాల్సిన పనిలేదని అందరిని ఆదుకుంటానని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు. తుఫాను ప్రభావం కారణంగా బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం చిన్నదేవలాపురం గ్రామాలు నీటి మునగకు గురి అయిన ప్రాంతాలను బుధవారం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి గ్రామాలలో పర్యటించి బాధితులను పరామర్శించారు. నీటి మునగకు గురైన బాధితుల ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా అందరిని ఆదుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే చెప్పారు. ఈ మేరకు రెండు గ్రామాలలో మునగ బాధితులకు సంబంధించిన జాబితాను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. నీటి మునకకు గురి అయి నష్టపోయిన రైతు సోదరులను కూడా ఆదుకోవడం జరుగుతుందని ప్రభుత్వం నుండి నష్టపరిహారం అం ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేలా చూస్తానని ఎమ్మెల్యే రైతులకు హామీ ఇచ్చారు. చిన్నదేవులాపురం గ్రామానికి సమీపంలో ఉన్న మంగలేటి కాలువను కొంతమంది వ్యక్తులు ఆక్రమించుకొని పొలాలను సాగు చేస్తున్నారని బాధితులు ఎమ్మెల్యే కు ఫిర్యాదు చేశారు. కాలువను ఆక్రమంగా ఆక్రమించుకొని పొలాలను సాగు చేస్తూ ఉండటం వల్ల మంగలేటి కాలువ సామర్థ్యం పూర్తిగా కుచించుకొని పోయిందని ఈ కారణంగానే భారీ వర్షాలు కురవడం వల్ల కాలువలో నీరు ఉప్పొంగిపోయి గ్రామాలు నీటి మునకకు గురయ్యాయని కూడా బాధితులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ విషయంలో అందరూ సహకరిస్తే మంగలేటి కాల్వలో ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే బాధితులతో పేర్కొన్నారు. అదిగాక రెండు గ్రామాలలో ప్రధాన రోడ్లను ఆక్రమించుకొని ప్రజలకు ఇబ్బందులను కలుగ జేస్తున్నారని ఈ విషయంలో కూడా అందరూ సహకరిస్తే రోడ్లను వెడల్పు చేసే పనులకు పూనుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ము మ్మడి నాగ కృష్ణారెడ్డి తో పాటు తెలుగుగంగ కాలువల డిస్ట్రిబ్యూటరీల ఉపాధ్యక్షుడు కంచర్ల మనోహర్ చౌదరి తో పాటు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ముంథా తుఫాన్ వలన. నీట మునిగిన పంటలను పరిశీలించిన సిపిఐ బృందం





## మొంథ తుఫాను వలన వరి , అరటి, టమోటా, బొప్పాయి పంట నష్టపోయిన రైతులకు , నష్టపరిహారం అందించాలి

పోరుమామిళ్ల, అక్టోబర్ 29 (నందిపత్రిక) తుఫాను వలన దెబ్బతిన్న, పంటలకు , ప్రతి ఎకరాకు నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, మండల కార్యదర్శి రవికుమార్, పంట పొలాలు తోడ లోతు నీళ్లలో మునిగిపోయిన వరి పంట పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ పోరుమామిళ్ల మండలంలోని వర్రీ రైతులు పూర్తిగా, వర్షపు నీళ్లకు మునిగిపోయి మొలకెత్తడం, అర కొర వర్రీ పంట కోసుకున్న రైతులు , మగ్గిపోవడం, కుళ్లిపోవడం, పంట కొనుగోలు చేసే వారు కరువైనారు. అలాగే రైతులకు పంట నమోదు సచివాలయం సిబ్బంది చేయకపోవడం, మాకు చదువు రాని వాళ్ళం ,తెలియక చేయకపోవడం జరిగినది , రైతులు లబోదిబోమని ఆవేదన చెందుతున్నారు వెంటనే రైతులు ఇబ్బందులను కూటమి ప్రభుత్వం గుర్తించి నష్టపోయిన ప్రతి ఎకరాకు నష్టపరిహారంగా నలభై వేల రూపాయలు అందించాలని వారు అన్నారు.అదేవిధంగా కాశి నాయన మండలం లోని, వద్దమాను ,చిన్నాయ పల్లె,, గ్రామాలలో ఉల్లి రైతులు తీవ్ర ఇబ్బంది పడ్డారు,, అలాగే సావిశెట్టిపల్లె గ్రామంలో ఎస్సీ కాలనీలకు చెందిన 42 కుటుంబాలు ఇల్లు కూలిపోవడం జరిగింది వారికి పక్కా గృహాలు కట్టించాలని ,, అరటి రైతులను,ను, ఆదుకోవాలని,, కలసపాడు మండలంలో టమోటా ,వరి పంటలు, మొక్కజొన్న పంటలు పూర్తిగా దెబ్బతిన్నడం,బి కోడూరు మండలంలో ఇల్లు కూలిపోవడం, పంటలు దెబ్బ తినడం జరిగింది వెంటనే అధికారులు అప్రమత్తమై నియోజకవర్గంలోని నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 40,000, దెబ్బతిన్న ఇండ్లు, యజమానులకు నష్టపరిహారం అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బద్వేల్ ఏరియా సమితిగా అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు కేశవ, ససమాల చెన్నయ్య, పీరయ్య,, రైతులు గాలి ప్రసాద్, బాలాజీ, శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య, హొసన్ వల్లీ తదితరులు పాల్గొన్నారు.


# కలెక్టరేట్లోని "మొంథా తుఫాను" కంట్రోల్ రూమును పరిశీలించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

భీమవరం చీఫ్ బ్యూరో అక్టోబర్ 29నంది పత్రిక జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కలెక్టరేట్లోని "మొంథా తుఫాను" కంట్రోల్ రూమును సందర్శించి కంట్రోల్ రూమ్ కి వచ్చిన కాల్స్ వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు, డివిజనల్, మండల కంట్రోల్ రూమ్ ల నుండి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు దృష్టికి తీసుకువెళ్లి తక్షణ పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాను, భారీ వర్షాల కారణంగా జరిగిన నష్టాలకు సంబంధించిన సమాచారాన్ని కంట్రోల్ రూమ్ ద్వారా సేకరించి సంబంధిత శాఖ అధికారులకు తెలియజేయాలన్నారు. కలెక్టర్ వెంట గ్రామ, వార్డు సచివాలయ అధికారి వై.దోశ రెడ్డి తదితరులు ఉన్నారు.



# పరవాళ్ళు తొక్కుతున్న సగిలేరు వాగు .

కాశినాయన అక్టోబర్ 29 (నంది పత్రిక ) కాశినాయన మండలం, చెన్నవరం గ్రామ దగ్గర పరవాళ్ళు తొక్కుతూ ప్రవహిస్తున్న సగిలేరు వాగు ఈ సగిలేరు రావడంతో దాదాపు 15 గ్రామాల ప్రజలు రాకపోకలు నిలిచిపోయాయి ప్రతి సంవత్సరం వర్షం వచ్చినప్పుడల్లా చెన్నవరం, పాపిరెడ్డి పల్లె ,కొండ పేట ,బాలరాజు పల్లె, బసనపల్లె, కొండరాజు పల్లె, ఆనం వారి పల్లె , నల్లేరు కొట్టాల, ఆకుల నారాయణ పల్లె ,నాయన పల్లె ,వరికుంట్ల, గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వాలు మాత్రం మారుతున్నాయి కానీ బ్రిడ్జి నిర్మాణం కానీ ఎప్పుడు జరుగుతుందో అని ప్రజలు అనుకుంటున్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు స్పందించి గ్రామాల ప్రజల సౌకర్యార్థం బ్రిడ్జి నిర్మించి పూర్తిచేయాలని కోరుకుంటున్నారు.



# వరుణ బీభత్సం







**- ప్రకృతి... విలయ తాండవం**

**- ఉగ్రరూపం దాల్చిన వాగులు వంకలు చెరువులు**

**- మండలానికి రాకపోకలు బంద్**

కొత్తపల్లి - నంది పత్రిక : మోంథ తుఫాను ప్రభావంతో వరణుడు బీభత్సం సృష్టిస్తున్నాడు. సోమవారం రాత్రి నుంచి బుధవారం వరకు వర్షాలు కుడుస్తున్నడంతో ఇటు రైతన్నలు, అటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రకృతి విలయతాండవం చేస్తుందా అన్నంత రీతిలో ఎక్కడ చూసినా వర్షపు నీరే దర్శనమిస్తుంది. మండలంలో గడిచిన 24 గంటల్లో 50 మిల్లీమీటర్లకు పైగా వర్షం కురిసింది. ఎన్నడూ లేని విధంగా వాగులు వంకలు చెరువులు ఉదృతంగా ప్రవహిస్తుంటే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కొత్తపల్లి మండలానికి ఎక్కడి నుంచి కూడా అధికారులు ప్రజాప్రతినిధులు రావాలన్న రాలేని పరిస్థితి నెలకొని మండల జన జీవనం స్తంభించింది. కొత్తపల్లి మండలానికి చేరుకోవాలంటే ఆత్మకూరు నుండి భవనాసి వాగు దాటి రావాల్సి ఉంది, ఇటు దుద్యాల మీదుగా రావాలంటే అటువైపు కూడా భవనశివాగు దాటుకుని రావాలి. పాములపాడు మండలం వైపు నుండి చెలిమెల వద్ద ఉన్న శుద్ధ వాగు దాటుకుని రావాల్సి ఉండగా అన్ని వైపులా ఉప్పొంగి ప్రవహిస్తున్నాడంతో మండలానికి అటు అధికారులు ఇటు ప్రజలు రాలేని పరిస్థితి నెలకొంది. గువ్వలకుంట్ల, కొక్కెరంచ, గోకవరం, ముసలిమడుగు, ఎర్రమఠం గ్రామాల్లో8 మట్టి మిద్దెలు పడిపోగా, పెద్ద గుమ్మడాపురం గ్రామంలో 25 కు పైగా మట్టి మిద్దెలు కారుతూ ఎప్పుడు కులుతాయో అన్న స్థితిలో ఉన్నాయి. గుమ్మడాపురం గ్రామంలోని మట్టి మిద్దెలను మట్టి మిద్దెలను సర్పంచ్ నక్క విజయకుమార్ పరిశీలించారు. మొక్కజొన్నలు కూడా వర్షానికి మొలకలు వస్తున్నాయని రైతులు వాపోతున్నారు. మండలంలోని గువ్వల కుంట్ల గ్రామ శివారులో ఉన్న బైరప్ప చెరువు, కొత్తపల్లి లో ఉన్న కనికలమ్మ చెరువు, నీటి ఉధృతి పెరగడంతో చెరువులు తెగిపోతాయని తహసిల్దార్ ఉమారాణి సంఘటనా స్థలానికి చేరుకొని ముందస్తుగా చెరువుల తూములను తెరిపించారు. అలాగే దుద్యాల, ముసలిమడుగు, పెద్ద గుమ్మడాపురం, నందికుంట గ్రామ లో ఉన్న గ్రామస్తుల ఇళ్లల్లోకి నీరు చేరి పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. కంకి విడిచిన వరి పొలాలను వర్షపు నీరు ముంచేతడంతో నేల వాలి నీట మునుగుతున్నాయి. ఎం లింగాపురం, శివపురం గ్రామాల మధ్య ఉన్న ఎద్దులేరు వాగు ఉప్పొంగి ప్రవహిస్తుందడంతో అటువైపుగా ఉన్న 12 గ్రామాలకు రాకపోకలు పూర్తిగా స్తంభించాయి.

## పంట మొత్తం నీళ్లపై పడింది

**- కౌలు రైతు పక్కిరయ్య.. గువ్వలకుంట్ల**



కొత్తపల్లి - నంది పత్రిక : మూడు ఎకరాలను కౌలుకు తీసుకుని వరి సాగు చేస్తున్నాను.దాదాపు రూ.70 వేల దాకా ఖర్చు చేశాను. ప్రస్తుతం కంకి విడిచి కోత దశకు చేరుకుంటుంది. తుఫాన్ ప్రభావంతో వర్షం పడటం వల్ల పంట మొత్తం నీటిలో పడిపోయింది. ఏమి చేయాలో దిక్కుతోని స్థితిలో ఉన్నాను. చేతికి వచ్చిన పంట కాస్త నీటి పాలు అయింది. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి.

## వరద ప్రభావిత ప్రాంతాలలో ఎస్పీ ఆకస్మిక పర్యటన.

**వరదల వలన ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకూడదు**

**ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బంది కి ఆదేశాలు జారీ...**



నంద్యాల క్రైం, అక్టోబర్ 29, నంది పత్రిక:- నంద్యాల జిల్లాలో 'మొంథా' తుఫాన్ ప్రభావం వలన జిల్లాలోని వాగులు కాలువలు నదులు పొంగి పరవహిస్తున్న నేపథ్యంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఐపిఎస్ జిల్లా పోలీసు అధికారులను సిబ్బందిని అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మంగళవారం అర్ధరాత్రి తరువాత నంద్యాల పట్టణ కేంద్రంలోని హరిజనవాడ ,వై జంక్షన్, ప్రధమనంది, విశ్వనగర్, సలీం నగర్, పద్మావతి నగర్ మొదలగు ప్రాంతాలలో పర్యటించి పోలీస్ అధికారులను వరద పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని ఎలాంటి ఆస్తి ప్రాణ నష్టం కలగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు వరద వలన కలగు ప్రమాదాలపై అవగాహన కల్పించాలని పోలీస్ సిబ్బంది కి ఎస్పీ ఆదేశించించారు.

## నేడు పత్తి రైతుల రాష్ట్ర సమ్మేళనం

**ఆహ్వాన సంఘం కమిటీ ఏర్పాటు**

**సిపిఐ ఆదోని పట్టణ కార్యదర్శి టి వీరేష్**




ఆదోని ప్రతినిధి,అక్టోబర్ 28, నంది న్యూస్: ఆదోని పట్టణంలోని ఆస్పరి రోడ్ నందు గల ఆవకాయ రెస్టారెంట్ లో గురువారం ఉదయం 11 గంటలకు పత్తి రైతుల రాష్ట్ర సమ్మేళనం ఆహ్వాన సంఘం కమిటీని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి రామచంద్ర , రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం ఆధ్వర్యంలో ఎన్నుకుంటున్నట్లు సిపిఐ ఆదోని పట్టణ కార్యదర్శి టి విరేష్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పత్తి రైతుల సమస్యలు పరిష్కారం కోసం నవంబర్ 18 ,19 తేదీలలో రాష్ట్ర సమ్మేళనం నిర్వహిస్తున్నామని ఈ సమ్మేళనం జయప్రదం చేయటం కోసం ఆహ్వాన సంఘం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి రామచంద్రయ్య ,రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథంతో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగేంద్రయ్య, పంపన్న గౌడ్ పాల్గొంటున్నారని ఈ సమావేశానికి సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు పెద్ద త్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ ఆదోని పట్టణ కార్యదర్శి టి వీరేష్ కోరారు.

## చిన్నమైనవాని లంక నల్లిక్రిక్ ఉప్పొంగి, రోడ్డు కోతకు గుర్రై గండిపడిన ప్రాంతం సందర్శన







**నల్లిక్రిక్ గండి కారణంగా చుట్టుపక్కల సుమారు 1200 వందల ఎకరాలలో ఉప్పునీటి రొయ్యల చెరువులు గట్టులు తెగి జలసంద్రం ...**

**వేముల దేవి ఈస్ట్ వెస్ట్ కుక్కిలేరు వద్ద గట్ల పైనుండి పొంగి కొంతమేర కరుణానగర్ కాలనీలోని చొచ్చుకు వచ్చిన నీటిని పరిశీలించి, బాధితుల పరామర్శ...**

**మొంథా తుఫాన్ తీరం దాటినట్లు ప్రకటించిన నరసాపురం మండలం బియ్యపు తిప్ప ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలన..**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

నరసాపురం:చీఫ్ బ్యూరో అక్టోబర్ 29, నంది పత్రిక బుధవారం తెల్లవారుజామున తీరం దాటిన మొంథా తుఫాన్ కారణంగా నరసాపురం మండలంలో దెబ్బ తిన్న పలు గ్రామాలలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంలో నరసాపురం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ఉన్నారు. ఆక్వా రైతులను, బాధితులను పరామర్శించారు. నరసాపురం మండలం చిన్నమైనవాని లంక వద్ద నల్లిక్రిక్ ఉప్పొంగి రోడ్డు కోతకుగుర్రై గండిపడిన ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ స్వయంగా సందర్శించి రైతులతో మాట్లాడారు. సుమారు 1200 ఎకరాల విస్తీర?ంలో చెరువులు పూర్తిగా నీటమునిగి దెబ్బతిన్నాయని రైతులు కలెక్టర్ కు తెలిపారు. ఈ విషయంపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వేముల దేవి ఈస్ట్ వెస్ట్ కుక్కిలేరు వద్ద గట్టు పైనుండి నీరు పొంగి కొంతమేర కరుణానగర్ కాలనీలోని చొచ్చుకు వచ్చిన నీటిని పరిశీలించి, బాధితులను పరామర్శించారు. జిల్లా యంత్రాంగా పునరావాస కేంద్రానికి తరలిరమ్మన్నపుడు ఎందుకు వెళ్లలేదని ప్రశించారు. ఏదైన జరిగితే పరిస్థితి ఏంటి అని కాలనీ వాసులని నిలదీశారు. మొంథా తుఫాన్ తీరం దాటినట్లు ప్రకటించిన నరసాపురం మండలం బియ్యపు తిప్ప గ్రామం ప్రాంతాన్ని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దెబ్బతిన్న ప్రాతి ఒక్కరిని ఆదుకోవడం జరుగుతుంది, ఏ విధమైన ఆందోళన చెందవద్దని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంలో నరసాపురం ఆర్డీవో దాసిరాజు, తహసిల్దార్ ఐతం సత్యనారాయణ, మత్స్య శాఖ ఎడి ఎల్. ఎల్.ఎన్.రాజు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## కలెక్టర్ అమ్మ.. తుఫాన్ బాధితులతో సహపంక్తి భోజనం... కుశల ప్రశ్నలు..





**ప్రజలకు ఏ ఆపద వచ్చిన ప్రభుత్వం అండగా నిలుస్తుంది**

**పునరావాస కేంద్రాల్లో ఏర్పాట్లు ఎలా ఉన్నాయి, ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని ఆరా..**

**నరసాపురం మండలం పెద్దమైన వానిలంక డిజిటల్ భవన్, వేముల దీవి మత్స్యకార బాలుర బీసీ వెలోస్ స్కూల్, మొగల్తూరు కేపీ పాలెం తుఫాన్ రక్షిత భవనంలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాల సందర్శన, ఆశ్రయం పొందిన వారితో ఏర్పాట్లపై ఆరా..**

**మీకు పెట్టే భోజనమే నేను తింటా.. మీతోనే మేము..**

**ప్రజలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది ..**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**

నరసాపురం:చీఫ్ బ్యూరో అక్టోబర్ 29,నంది పత్రిక తుఫాను తీరం దాటిన అనంతరం చర్యలలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి నరసాపురం, మొగల్తూరు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పలు పునరావాస కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు తొలుత జిల్లా కలెక్టర్ నరసాపురం మండలం డిజిటల్ భవన్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి, ఆశ్రయం పొందిన వారిని ఆప్యాయంగా పలకరించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పునరావాస కేంద్రంలో అన్ని ఏర్పాట్లు బాగున్నాయా, భోజనం ఎలా ఉంది, మా అధికారులు బాగానే స్పందిస్తున్నారా తదితర వివరాలను తెలుసుకున్నారు. బాధితులకు భోజనాన్ని స్వయంగా వడ్డించి కలెక్టర్ కూడా వారితో పాటు కూర్చుని వారు తినే పదార్థాలనే ఆమె కూడా భుజించడంతో వారిలో ఒకింత ఆశ్చర్యం, ఒకింత మనోధైర్యం కనిపించాయి. భోజనం చేస్తూనే బాధితులతో యోగక్షేమాలు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలు అనే తారతమ్యం లేదని, ప్రభుత్వం ఎల్లప్పుడు మీకు అండగా ఉంటుందని తెలిపారు. ఏ సమస్య ఉన్నా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఇప్పటికే కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి మీ నిర్మలమ్మ మీ గ్రామం పై ప్రత్యేక శ్రద్ధతో అనేక కార్యక్రమాలను చేపట్టి పూర్తి చేస్తున్నారని, త్వరలో సముద్రపు కోత అడ్డుకట్ట నిర్మాణం కూడా పూర్తి కావస్తుందని, తుఫాన్లు సమయంలో భయపడవలసిన అవసరం ఉండదని ధైర్యం చెప్పారు. పెద్దమైన వాని లంక వద్ద ఒక కిలోమీటర్ పరిధిలో నిర్మిస్తున్న సముద్ర కోత అడ్డుకట్ట నిర్మాణాన్ని స్వయంగా పరిశీలించారు. సంబంధిత ఏజెన్సీ ప్రతినిధితో మాట్లాడి పనులు ఎప్పటికీ పూర్తి అవుతాయి, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. డిసెంబర్ నాటికి ఎట్టి పరిస్థితుల్లో నిర్మాణం పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం వేముల దీవి మత్స్యకార బాలుర బీసీ వెలోసే స్కూల్ లో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. లోతట్టు ప్రాంతాల్లో పూర్తిగా తొలగేంత వరకు పునరావాస కేంద్రాల్లోనే ఉండాలని తెలిపారు. తదుపరి మొగల్తూరు కేపీ పాలెం తుఫాన్ రక్షిత భవనంలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి ఆశ్రయం పొందిన వారితో ఏర్పాట్లపై ఆరా తీశారు. అక్కడ ఏర్పాటుచేసిన మెడికల్ లో సిబ్బందితో మాట్లాడుతూ పాముకాటు కేసులు ఏమైనా వచ్చాయా, అన్ని మందులు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆశ్రయం పొందిన బాధితులతో మాట్లాడుతూ ఇంటికి వెళ్ళిన తర్వాత కాచి చల్లార్చిన నీటిని తాగాలని, పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. భిన్నమైన వాతావరణంలో అంటువ్యాధులు సంక్రమించే అవకాశం ఎక్కువగా ఉందని జాగ్రత్త వహించాలని తెలిపారు. మార్గం మధ్యలో ఎన్డీఆర్ బృందాలను కలుసుకొని వారి సేవలను అభినందించారు. ఈ సందర్భంలో నరసాపురం ఆర్డీవో దాసిరాజు, తహసిల్దార్లు ఐతం సత్యనారాయణ, రాజ్ కిషోర్, అనిత కుమారి, ఎస్.ఎం ఫాజిల్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు, జిల్లా ఆర్ఎంపీ అధికారి శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, రెవిన్యూ సిబ్బంది, తదితరులు ఉన్నారు. .




## ఆక్రమణలను తొలగించి డ్రైన్లు ఎంత ఉండాలో తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలి

**ఉప సభాపతి రఘురామ కృష్ణంరాజు**



ఉండి:చీఫ్ బ్యూరో అక్టోబర్ 29, నంది పత్రిక రైతులకు ఇబ్బంది లేని విధంగా సాగునీరు సాఫీగా పారేందుకు రానున్న రెండు నెలల్లో కాలువలు, డ్రైయిన్లు ఆక్రమణలను నూరు శాతం తొలగించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష?ంరాజు స్పష్టం చేశారు. బుధవారం ఉండి మండలం వాంద్రం గ్రామంలో మొంథా తుఫాన్ కారణంగా బలమైన గాలుల ప్రభావంతో నేలకొరిగిన వరి పంటను రాష్ట్ర శాసనసభ ఉపసభావతి కనుమూరి రఘురామ కృష?ంరాజు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వాంద్రం గ్రామంలోని 600 ఎకరాలకు సంబంధించిన నీరు ఇసుక డ్రెయిన్ ద్వారా వెళ్లవలసి ఉంటుందని, డ్రెయిన్ కుంచించుకుపోవడంతో సాగునీరు సాఫీగా పారుదల లేక పంట నష్టపోతున్నామని ఉపసభాపతి రఘురామకృష?ంరాజు దృష్టికి తీసుకురాగా ఈ సమస్య పరిష్కారానికి ఆక్రమణలను తొలగించి వాస్తవంగా డ్రెయిన్ ఎంత ఉండాలో తక్షణమే చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఉపసభాపతి కనుమూరి రఘురామకృష?ంరాజు మాట్లాడుతూ వాంద్రం గ్రామంలో వరి పంట దెబ్బతిన్నదన్న సమాచారంతో నేడు పరిశీలనకు జిల్లా కలెక్టర్ తో కలిసి రావడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంతంలో ఉన్న 900 ఎకరాలకుగాను సుమారు 50 ఎకరాలు మేర వరి చేను నేలకొరిగిందని తెలిపారు. ఇప్పటికే ఉండి నియోజకవర్గంలో 80 శాతం మేర డ్రైయిన్లు, కాలువలపై ఆక్రమణలు తొలగించి నీటిపారుదల వ్యవస్థను స్థిరీకరించడం జరిగిందని, రానున్న రెండు మాసాలలో నూరు శాతం ఆక్రమణలు తొలగించి రైతు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఆక్రమణలు తొలగించేందుకు ఇదే విధానం మార్గదర్శకం కావాలన్నారు. ఎంత వర్షం వచ్చినా పంట పొలాల్లో నీరు నిలవకుండా ఉండాలనదే లక్ష్యం అన్నారు. కుల మతాలకు అతీతంగా ఆక్రమణలు ఎవరివైనా తొలగించడం జరుగుతుందని స్పష్టం చేశారు. కౌలుదారులకు సీసీఏ కార్డుల మంజూరులో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకునేందుకు వ్యవసాయ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ఈ సందర్భంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, ఉండి తహసిల్దార్ నాగార్జున, వ్యవసాయ శాఖ ఏడి, రైతులు, తదితరులు ఉన్నారు.



# జిల్లాలో మొంథా తుపాన్..



## విస్తృతంగా వర్షం..
## శ్రీశైలం లో 26 సెంటిమిటర్ల వర్షపాతం నమోదు..
## వంకలు, వాగులలో ఉధృతంగా ప్రవహిస్తున్న నీరు...
## కుందూకు పెరిగిన వరద నీరు..
## రాణి మహారాణి వద్ద బ్రిడ్జి పైకి ఎక్కి ప్రవహిస్తున్న వరద నీరు...
## నందమూరి నగర్, వై ఎస్ ఆర్కాలనీ, ఎస్ ఆర్ బీసీ కాలనీలకు రాకపోకలు బంద్...
## ఇబ్బంది పడుతున్న ప్రజలు.

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 29, నంది పత్రిక:-** నంద్యాల జిల్లాలో మొంథా తుపాన్ ప్రభావం తీవ్రంగా కనిపిస్తుంది. గత రెండు రోజులుగా జిల్లాలో పడుతున్న వర్షం వలన కుంటలు, వాగులు ఉద ృతంగా ప్రవహిస్తున్నాయి. ఇదిలా ఉండగా నంద్యాల పట్టణంలోని పలు కాలనీలు జలమయం అయ్యాయి. కుందూ నదికి వరద ఉద ృతి పెరుగుతుందటంతో రాణి మహారాణి వద్ద బ్రిడ్జి పైకి ఎక్కి వరద నీరు ప్రవహిస్తుండటంతో నందమూరి నగర్, వై ఎస్ ఆర్కాలనీ, ఎస్ ఆర్ బీసీ కాలనీల ప్రజలకు రాకపోకలు తీవ్ర అంతరాయం ఏర్పడింది.పద్మావతి నగర్ లో మెయిన్ డ్రైనేజీ కాల్వ ఉద ృతి పోటును తట్టుకోలేక రోడ్డుపైకి మోకాళ్ళ లోతు నీరు ప్రవహించింది.ఎన్జీవో కాలనీ నుండి జనరల్ హాస్పిటల్ కి వెళ్లే దారిలో మెయిన్ రోడ్డు పై నడుము లోతు చామకాల్వ వరద నీరు ప్రవహిస్తుండటంతో రాకపోకలు బంద్ అయ్యాయి.

అలాగే కరెంట్ ఆఫీస్ ముందు విశ్వనగర్ బ్రిడ్జి పైన మోకాళ్ల వరకు నీ బ్రిడ్జి పైన నీరు ప్రవహిస్తుండటంతో ప్రజలను అటువైపు వెళ్లానివ్వకుండ నిలుపుదల చేశారు. పోలీసులు అక్కడే ఉంటూ ప్రజలకు పలు సూచనలు సలహాలు ఇస్తున్నారు. ఎన్జీవో కాలనీకి నంద్యాలకు వెళ్లే రూటు పొన్నాపురం వెళ్లి పున్నాపురం నుండి నూనెపల్లి కు అక్కడి నుంచి ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై వెళ్లాలని సూచిస్తున్నారు.వరద నీరు పెరుగుతుందటంతో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.ఇదిలా ఉండగా చామకాల్వకు ఎగువ నుండి వస్తున్న ఉద ృతి తీవ్రం కావడం వలన సాయిబాబ నగర్ లోని పకిరా పేటలో ఇళ్లలోకి వరద నీరు చేరుకున్నది.ఎస్బిఐ కాలనీ రామక ృష? పిజి కాలేజీ మధ్యన ఉన్న శ్యామ్ కాల్వ బ్రిడ్జి ఉద ృతంగా ప్రవహిస్తుంది. అక్కడ వచ్చిన వరద నీరు హౌసింగ్ బోర్డ్ కు విశ్వనగర్ కు బ్రహ్మ టవర్ ఏరియాలకు పొంగిపల్లి వీధుల పలికి వెళ్లాయి. అలాగే కుందూ నంది కి వరద ఉద ృతి పెరగడం తో బొమ్మల సత్రం వద్ద ఉన్న రామలింగారెడ్డి డిగ్రీ కళాశాలలోకి వరద నీరు ప్రవహించడంతో విద్యార్థులు భయందోళన లో ఉన్నారు.లోతట్టు ప్రాంతాలను రాష్ట్ర మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆర్డీఓ విశ్వనాథ్, మున్సిపాల్ కమిషనర్ శేషన్నలు పరిశీలించారు. అలాగే సిపిఎం ప్రతినిధి బ ృందం పట్టణ కార్యదర్శి దర్శనం లక్ష్మణ్,కార్యదర్శి వర్గసభ్యులు కే ఎం డి గౌస్, సీనియర్ నాయకులు తోట మద్దులు, పట్టణ కమిటీ సభ్యులు జైలన్ జిల్లా కమిటీ సభ్యులు ఎం ఆర్ నాయక్ లు విశ్వనగర్లోని లోతట్టు ప్రాంతాలను, చామకాల్వ లో ప్రవహిస్తున్న వరద ఉద ృతిని పరిశీలించారు. పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా నరసింహ హరిజన వాడ, బైటిపేట తదితర లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు.

**జిల్లాలో వర్షపాతం నమోదు వివరాలు ఇలా ఉన్నాయి.** జిల్లాలో మొంథా తుపాన్ ప్రభావం పడింది. శ్రీశైలం అత్యధికంగా 269.8 మి మీ వర్షపాతం నమోదు కాగా అత్యాల్పంగా ప్యాపిలీ 7.4 మి మీ వర్షపాతం నమోదైంది.అలాగే వివిధ మండలాల్లో నమోదైన వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి.వెలుగోడు 172.0 మి మీ, ఆత్మకూర్ 139.6 మి మీ, మహానంది 133.4 మి మీ, జూపాడు బంగ్లా 124.8 మి మీ, నంద్యాల అర్బన్ 122.4 మి మీ, బండి



ఆత్మకూర్ 113.6 మి మీ, రుద్రవరం 106.8 మి మీ, నందికొట్కూరు 103.0 మి మీ, నంద్యాల రూరల్ 102.2 మి మీ, ఆళ్లగడ్డ 98.6 మి మీ,సిరివెళ్ల 91.8 మిమీ, పాములపాడు 90.2 మి మీ, పగిడ్యాల 87.6 మి మీ, గోస్పాడు 85.2 మి మీ, ఉయ్యాలవాడ 84.6 మి మీ, గడివేముల 80.8 మి మీ,దొర్నిపాడు 76.4 మి మీ, కోయిలకుంట్ల 75.6 మి మీ, పాణ్యం 72.2 మి మీ, చాగలమర్రి 70.0 మి మీ, మిడ్తూరు 65.2 మి మీ, కొత్తపల్లి 62.0 మి మీ, బనగానపల్లె 54.2 మి మీ, బేతంచెర్ల 53.2 మి మీ, సంజామల 49.6 మి మీ, ఔకు 46.2 మి మీ, డోన్ 33.2 మి మీ, కొలిమిగుండ్ల 23.0 మి మీ, ప్యాపిలీ 7.4 మి మీ వర్షపాతం నమోదైంది. జిల్లా సగటు వర్షపాతం 89.8 మి మీ నమోదైంది.



# వర్షపు నీటిలో ఉన్న ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణీ

## -మాజీ ఎమ్మెల్యే గంగుల నాని



**ఆళ్లగడ్డ ప్రతినిధిఅక్టోబర్ 29, నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణం 9వ వార్డు పరిధిలోని గాయత్రీ నగర్ లో గత మూడు రోజుల నుండి కురుస్తున్న మొంథా తుఫాన్ వలన వర్షపునీరు ఇళ్లలోకి వచ్చి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి బుధవారం వర్షపు నీరు వచ్చిన ప్రదేశానికి వెళ్లి అక్కడి ప్రజలతో మాట్లాడి, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ తో చరవాణి లో మాట్లాడి మొంథా తుఫాన్ వలన నష్టపోయిన బాధిత కుటుంబాలను వెంటనే ఆదుకోవాలని, వారికి తగిన న్యాయం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కూలూరు నరసింహారెడ్డి, రాజగోపాల్ రెడ్డివైసీపీ నాయకులు నరసింహారెడ్డి, మహిళా నాయకురాలు లు, కార్యకర్తలు, గంగుల అబిమానులు తదితరులు పాల్గొన్నారు.



# పోలీసు క్రీడాకారిణిని అభినందించిన... కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .

## జమ్ము కాశ్మీర్ రాష్టంలో 10 ఆల్ ఇండియా పోలీసు జూడో క్లస్టర్ గేమ్స్ లో పాల్గొని వెండి, కాంస్యం పతకాలు సాధించిన ... ఆర్ ఎస్సై పి. కల్పన.



**కర్నూలు నంది పత్రిక....** జాతీయ పోలీసు జూడో క్లస్టర్ ఆటల పోటీల్లో వెండి , కాంస్యం పథకాలు సాధించిన కర్నూలు ఆర్మ్డు రిజర్వుడు ఆర్ ఎస్సై పి. కల్పన ను బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ అభినందించారు. 2025 అక్టోబర్ 8 వ తేదీ నుండి అక్టోబర్ 16 వరకు జమ్మూ %ఉ% కాశ్మీర్ రాష్ట్రంలో జరిగిన 10 వ జాతీయ పోలీసు జూడో క్లస్టర్ ఆటల పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరపున కర్నూలు జిల్లా పోలీసుశాఖ నుండి ఆర్ ఎస్సై కల్పన పాల్గొన్నారు. పెన్కాక్ సిలాట్ లో ఒక వెండి పతకం , కరాటే లో కాంస్య పతక%శీ% ఆర్ ఎస్సై కల్పన సాధించారు.భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించాలని, జిల్లా పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ జావేద్ ఉన్నారు.

## రాష్ట ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్. మర్యాదపూర్వకంగా కలిసినజిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి



**కర్నూలు నంది పత్రిక.....**స్థానిక స్టేట్ గెస్ట్ హౌస్ లో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి వర్యులు పయ్యావుల కేశవ్ ని మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందచేసిన జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి

# మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

## జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్
## మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు ఉపయోగించకుండా చర్యలు
## ఆపదలో ఉన్న వారిని మానవత్వంతో ఆదుకోవాలి
## అడిషనల్ ఎస్పీ యోగేంద్ర బాబు

**నంద్యాల బ్యూరో/క్రైం అక్టోబర్ 29 నంది పత్రిక:** వివిద ప్రాంతాల నుంచి దిగుమతి అయ్యే గంజాయి, గుట్కా తదితర మత్తు పదార్థాలను నియంత్రించేందుకు పోలీసులతో పాటు రెవెన్యూ, వ్యవసాయ, ఉన్నత విద్యా, తదితర శాఖల అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కానారేన్స్ హాలులో మత్తు పదార్థాల నియంత్రణ అమలుపై సంబంధిత కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా డిఆర్ఓ రామునాయక్ మాట్లాడుతూ....జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిదిలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి గంజాయి ఇతర మత్తు పదార్థాల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడైతే మత్తు పదార్థాలు లభ్యమవుతున్నాయో ఆయా ప్రదేశాలను గుర్తించి పకడ్బందీ చర్యలు తీసుకునేందుకు అధికారులు క ృషి చేయాలన్నారు. అన్ని విద్యాసంస్థలు కళాశాలల్లో విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలు నియంత్రణపై సంపూర? అవగాహన కల్పించాలని కళాశాలల యాజమాన్య కమిటీలకు సూచించారు. ముఖ్యమైన కూడళ్లలో మాదక ద్రవ్యాల వినియోగ నియంత్రణకు సంబందించి హోర్డింగ్ లను ఏర్పాటు చేసి యువతపై మాదకద్రవ్యాల ప్రభావం పడకుండా చూడాలన్నారు. అడిషనల్ ఎస్పీ యోగేంద్ర బాబు మాట్లాడుతూ.... జిల్లా పోలీసు యంత్రాంగం తరపున మత్తు పదార్థాల నియంత్రణకు తమ వంతు బాధ్యతగా పనిచేస్తున్నామన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు సంబంధించి కళాశాలలో పాఠశాలలో ముఖ్యమైన కూడలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యం చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మానవత్వంతో ఆపదలో ఉన్న వారిని ఆదుకొని తమకు తోచిన సాయం చేయాలన్నారు. ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రులు తమ పిల్లలు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు బానిస కాకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ తీవ్రత తగ్గినా విద్యుత్, రవాణా ఇబ్బందులు ःమంత్రి అచ్చెన్నాయుడు



**అమలాపురం, చీఫ్ బ్యూరో అక్టోబర్ 29:నంది పత్రిక** మొంథా తుఫాన్ ముందుగా ఊహించినంత తీవ్రత కనబరచకపోయినా, విద్యుత్ సరఫరా మరియు రహదారి రవాణా వ్యవస్థలకు ఇబ్బందులు కలిగించిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, ఉద్యాన, మార్కెటింగ్, డైరి, రీడెవలప్మెంట్ మరియు మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లో జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి తుఫాన్ సహాయక చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ, తుఫాన్ ఈదురుగాలుల ప్రభావంతో జిల్లావ్యాప్తంగా సుమారు 300 విద్యుత్ స్తంభాలు కూలిపోయాయని, వాటి పునరుద్ధరణ పనుల్లో 80 శాతం పూర్తి అయ్యిందని, మిగిలిన 20 శాతం పనులు రాబోయే రెండు గంటల్లో పూర్తి చేసి ప్రతి ఇంటికి విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తామని తెలిపారు. ఎంఈడీ పర్యవేక్షణలో యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు రేయింబవళ్లు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా 54 సబ్‌స్టేషన్లు తుఫాన్ ప్రభావానికి లోనయ్యాయని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు మొదటి ప్రాధాన్యతగా ప్రతి ఇంటికి విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చేయాలి అని సూచించారని, ఆ దిశగా వేగవంతంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రామచంద్రపురం, రాజమహేంద్రవరం, ముమ్మిడివరం వంటి ప్రాంతాల నుండి మానవ వనరులను తరలించి విద్యుత్ పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. జిల్లావ్యాప్తంగా 134 కిలోమీటర్ల మేర రహదారులపై కూలిన వ ృక్షాలను తొలగించి రాకపోకలను పూర్తిగా పునరుద్ధరించామని, నేటి నుండి ఆర్టీసీ బస్సులు నూటికి నూరు శాతం రాకపోకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మంగళవారం పునరావాస కేంద్రాలలో భోజన వసతి పొందిన వారందరికీ బుధవారం సాయంత్రం వరకు ఆశ్రయం కల్పించి, రాత్రి భోజనం అనంతరం స్వగ ృహాలకు పంపించేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.3,000 ఆర్థిక సహాయాన్ని వెంటనే అందజేయాలని అధికారులు ఆదేశించారని వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా 400 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి 10,150 మందికి ఆశ్రయం కల్పించామని, వీరిలో ప్రతి కుటుంబానికి రూ.3,000 చొప్పున, ఒంటరి వ్యక్తులకు రూ.1,000 చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. మత్స్యకారులు, చేనేత కార్మికులు తుఫాన్ ప్రభావంతో ఐదు రోజులుగా ఉపాధి కోల్పోయినందున వారికి 50 కిలోల బియ్యం ఉచితంగా పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు చెప్పారు. బియ్యం పంపిణీని రేషన్ డీలర్ల ద్వారా నేటి నుండే ప్రారంభించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి నిశాంతిని ఆదేశించినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా సుమారు 20 వేల ఎకరాల వరి పంట తుఫాన్ ప్రభావంతో నష్టపోయిందని, అలాగే ఉద్యాన పంటలైన అరటి తదితర పంటలు కూడా నష్టానికి గురైనట్లు తెలిపారు. ఈ నష్టాలను అంచనా వేసేందుకు ప్రత్యేక బ ృందాలు ఏర్పాటుచేసి పూర్తి స్థాయి నివేదిక సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. పంటల నష్టాలను తగ్గించేందుకు విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తల సహకారంతో చర్యలు తీసుకుంటామని, ఆర్థిక సహాయం పారదర్శకంగా అందజేయాలని సూచించారు. బియ్యం, ఆర్థిక సహాయం పంపిణీ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములుగా చేసుకోవాలని ఆదేశించారు. మామిడికుదురు మండలంలో తుఫాన్ సమయంలో మరణించిన మహిళ కుటుంబానికి, పోస్ట్‌మార్టం అనంతరం ఐదు లక్షల రూపాయల పరిహారం స్థానిక ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ చేతుల మీదుగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తుఫాన్ సహాయక చర్యల ప్రత్యేక అధికారి వి. విజయరామరాజు, జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్, ఎంపీ జి. హరీష్ మాధుర్, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఎమ్మెల్యేలు అయితాపత్తులు ఆనందరావు, నిమ్మకాయల చిన్నరాజప్ప, అమలాపురం చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మెట్ల రమణబాబు (డిఆర్ఓ), కే. మాధవి తదితరులు పాల్గొన్నారు.



# మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## - డా. కె.వేణుగోపాల్, సీఈఓ సెట్కూరు




**కర్నూలు నంది పత్రిక.....** జిల్లా యువజన సంక్షేమ శాఖ - సెట్కూరు ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, బి.క్యాంపు, కర్నూలు నందు మత్తుపదార్థాలు వ్యసనం - పర్యవసానాలు, సైబర్ క్రైమ్ అనే అంశాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో సెట్కూరు సీఈఓ డా.కె.వేణుగోపాల్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాల పై యువత, విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని, మత్తు పదార్థాలకు అలవాటు పడితే విలువైన జీవితం కోల్పోవాల్సి వస్తుందన్నారు, మన సమాజం ఎదుర్కొంటున్న కీలక సమస్యలలో మాదక ద్రవ్యాల వాడకం ఒకటని, పెరుగుతున్న ఆధునిక జీవన శైలి, ఒత్తిడితో చాలా మంది యువత డ్రగ్స్ వాడకానికి బానిసలవుతున్నారని తెలియ చేశారు. డ్రగ్స్ వినియోగం వల్ల యువత మరియు సమాజం మీద పడుతున్న దుష్ఫలితాలను వివరించారు. .యువత డ్రగ్స్ అమ్ముతున్న విషయం తమ ద ృష్టికి వస్తే వెంటనే సమాచారాన్ని పోలీసులకు టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం ఇవ్వాలని, డ్రగ్స్, మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండి, ఆరోగ్యవంతమైన సమాజాన్ని,మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణం కొరకు ప్రతి ఒక్కరు క ృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్ పి సరళా దేవిమాట్లాడుతూ, యువత చదువుకునే వయసులో చదువు పై మాత్రమే మనసు లగ్నం చేయాలనీ, విరామ సమయంలో క్రీడలలో పాల్గొని ఆరోగ్యంగా ఉండాలని, ఇంటి వద్ద కుటుంబ సభ్యులు, మిత్రుల తో సమయం గడపాలని, చడు స్నేహాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెట్కూరు పర్యవేక్షకులు శ్యాం బాబు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఉద్యోగులు ఆత్మసాక్షితో విధులు నిర్వహించాలి

**అత్యాశకు పోయి అవినీతికి పాల్పడరాదు**

**అవినీతి నిరోధక అవగాహన కార్యక్రమంలో**

**జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ**

కర్నూలు , నంది పత్రిక....ప్రభుత్వ ఉద్యోగులు ఆత్మసాక్షితో విధులు నిర్వహించాలని , అత్యాశకు పోయి అవినీతికి పాల్పడరాదని జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ ప్రభుత్వ ఉద్యోగులను కోరారు.బుధవారం ఉదయం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో విజిలెన్స్ అవేర్నెస్ వీక్ -2025 కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ పాల్గొని సబికులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందరరేగా డిఆర్ఓ మాట్లాడుతూ... ఈనెల 31 వ తారీఖున స్వర్గీయ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన సందరరేగా రాష్ట్రంలో అవినీతి నివారణ పై ప్రజలకు , ఉద్యోగస్తులకు అవగాహన కార్యక్రమం అక్టోబర్ 29 నుండి నవంబర్ 2 వరకు జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎంతో కష్టపడి చదివి లక్షల మందితో పోటీపడి పరీక్షలు రాసి సాధించిన ఉద్యోగాన్ని ప్రజల అభివృద్ధి కోసం చేయాలని , మనకున్న ఈ ఉన్నతమైన స్థానాన్ని నిలబెట్టుకోవాలని ఆ విధంగా ప్రజలకు సేవ చేసే అవకాశం మనకు మాత్రమే ఉన్నదని తెలిపారు. ప్రజలు కట్టే పన్నుల నుండి మనకు ప్రతినెల జీతాలు వస్తున్నవని అది గుర్తుపెట్టుకుని ప్రజలకు సేవ చేయాలని అంతేకానీ ప్రజలకు చేయవలసిన పనుల కొరకు అవినీతికి పాల్పడి వారి నుండి పైకం ఆశించరాదని డిఆర్ఓ తెలియజేశారు. ప్రస్తుతం అధికారులు సరిగా పని చేయని చో రాష్ట్ర ప్రభుత్వం ఐ వి ఆర్ ఎస్ ద్వారా విషయాలు ప్రజల నుంచి సేకరించుకొని తగిన చర్యలు తీసుకుంటూ ఉందని , కావున ఉద్యోగులు సి సి ఏ రూల్స్ కు అనుగుణంగా ప్రజలకు , ప్రభుత్వానికి సేవలు అందించాలని తెలిపారు. ఈమధ్య ఉద్యోగస్తులకు కొందరి ఫేక్ ఫోన్ కాల్స్ మరియు డిజిటల్ అరెస్ట్ పేరుతో ఫోన్ కాల్స్ వస్తూ ఉన్నవని వాటికి భయపడకుండా తమ ఉద్యోగ ధర్మాన్ని పాటించాలని , నిజాయితీతో పని చేయాలని కోరారు.ప్రభుత్వ ఉద్యోగి తన వద్ద నిబంధనల మేరకు వేయి రూపాయల కంటే ఎక్కువ నగదు ఉంచుకోరాదని తెలియజేశారు. ఆరోగ్యంగా ఉండటమే మంచి సంపదని అది గుర్తుంచుకొని ఉన్నదానితోనే సంతోషంతో ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించాలని కోరారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి అవినీతి నిరోధక శాఖ డిఎస్పి సోమన్న మాట్లాడుతూ...అవినీతి నిరోధక అవగాహన కార్యక్రమం ఒక వారం రోజులు పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాలు 2000 సంవత్సరం నుండి జరుగుతూ ఉన్నవని తెలిపారు. లంచం ఇవ్వడం తీసుకోవడం రెండు నేరమేనని ,ఆ విధంగా చేసిన వారిపై కేసులు ఉంటాయని , కేసు రుజువైతే తీసుకున్న వారు ఏడు సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని , సమాజంలో అట్టడుగు స్థాయికి వెళ్లే అవకాశం ఉంటుందని , అవమానాల పాలు కావలసి ఉంటుందని , కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నమవుతుందని ,మనశ్శాంతి కోల్పోతారని అన్ని రకాలుగా కష్టాలు, నష్టాలు అనుభవించవలసి ఉంటుందని తెలిపారు. ఉద్యోగి తన వద్ద వెయ్యి రూపాయల కంటే ఎక్కువ నగదు ఉంచుకోరాదని అంతకుమించి ఉన్నట్లయితే అది అవినీతి సొమ్ముగా భావించవలసి ఉంటుందని తెలిపారు.అవినీతి నిరోధక కేసులు ఐదు రకాలుగా



ఉంటాయని ట్రాప్ , హౌస్ సర్చ్ , అధిక ఆదాయం , నిధులు దుర్వినియోగం ,అసెట్స్ కేస్ సర్ప్రైజ్ చెక్ మొదలగు విధానాల ద్వారా అవినీతిని అరికట్టే చర్యలు ఉంటాయని తెలిపారు. కావున ఉద్యోగస్తులు నిజాయితీతో ఉద్యోగ ధర్మాన్ని పాటించి ప్రజలకు సేవ చేయాలని కోరారు.ఈ సందరరేగా జిల్లా చిన్నపిల్లల ఆరోగ్య శాఖ అధికారి (డి సి హెచ్ ఎస్) జఫరుల్లా మాట్లాడుతూ... అవినీతికి ఉద్యోగస్తులు దూరంగా ఉండాలని ఇచ్చిన సందేశం అందరిని ఆకర్షించింది మరియు మంచి అవగాహన కల్పించింది. ఈ సందరరేగా కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శివరాముడు మరియు కొంతమంది ఉద్యోగులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందరరేగా అవినీతి నిరోధక శాఖ ఇన్స్పెక్టర్లు కృష? , రాజా ప్రభాకర్ ఉద్యోగస్తులు పాటించవలసిన నియమాలు ,సూచనలు ,కేసుల వివరాలు తెలుపుతూ అవినీతికి దూరంగా ఉండాలని తెలియజేశారు.ఈ సమావేశానికి జిల్లా అధికారులు మరియు ఉద్యోగస్తులు హాజరయ్యారు

## గాజులదిన్నె ప్రాజెక్ట్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, నంది పత్రిక....గోనేగండ్ల మండలంలోని గాజులదిన్నె ప్రాజెక్ట్ ను జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పరిశీలించారు..బుధవారం ఉదయం గోనేగండ్ల మండలంలోని గాజులదిన్నె ప్రాజెక్ట్ ను కలెక్టర్ పరిశీలించారు.. ఈ సందరరేగా కలెక్టర్ ముందుగా ప్రాజెక్ట్ వద్ద సాగు నీటి సరఫరా పరిస్థితులు, జలాశయం నీటి నిల్వ స్థాయి, సాగు కాల్వల నిర్వహణ పనులు, మరమ్మత్తులు తదితర అంశాల గురించి ఇరిగేషన్ ఎస్ఈ ని అడిగి తెలుసుకున్నారు.. 4.5 టి ఎం సి సామర్థ్యం ఉన్న వాటిని 5.5 టి ఎం సి సామర్థ్యం పెంచినందుకు గాను బండ్ ఎత్తు, విస్తీర?ం పెంచుకుంటూ వెళ్ళారని అందుకు సంబంధించిన పనులు, ఇంకా కొన్ని మరమ్మతుల పనులు నిధులు విడుదల కాక ఆగిపోయాయని ఇరిగేషన్ ఎస్ఈ కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా సంబంధిత సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు..కార్యక్రమంలో ఆదోని ఇంచార్జి ఆర్డీఓ అజయ్, ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్ర రెడ్డి, హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఎస్ఈ పాండురంగయ్య, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## నాణ్యమైన విత్తనాలతో పంట దిగుబడి పెరుగుతుంది

**ఒకటి కంటే ఎక్కువ పంటలను సాగు చేయండి**

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



కర్నూలు, నంది పత్రిక.....నాణ్యమైన విత్తనాలతో పంట దిగుబడి పెరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. బుధవారం గోనెగండ్ల మండలం కులుమాల గ్రామం లో జాతీయ ఆహార నూనె గింజల పథకం (2025-26) పథకం కింద జిల్లా కలెక్టర్ వేరు శనగ విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు..ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఆహార నూనె గింజల పథకం (2025-26) పథకం కింద జిల్లాలో రబీ లో గోనెగండ్ల, ఎమ్మిగనూరు, వెల్దుర్తి, పత్తికొండ, మద్దికెర 5 మండలాల్లో 500 హెక్టార్లకు రూ.85.50 లక్షల విలువగల 750 క్వింటాల్ ల వేరుశనగ కాయలను ఉచితంగా ఇస్తున్నామన్నారు..రైతుకు ఒక హెక్టార్ చొప్పున అందుకు సరిపడా విత్తనాన్ని ఇస్తున్నామన్నారు. ప్రస్తుతం రైతులకు పంపిణీ చేసే వేరుశనగ టి. సి. జి. ఎస్. 1694 విత్తనం చాలా మంచి విత్తనం అన్నారు.. గోనెగండ్ల మండలం లో 100 హెక్టార్ల కు రూ.17.10 లక్షల విలువ గల 150 క్వింటాళ్ల వేరుశనగను ఉచితంగా ఇస్తున్నారన్నారు...విత్తనాలను నల్లారెడ్డి స్వామి రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ (ఎఫ్ పి వో) ద్వారా అందిస్తున్నామన్నారు.వీటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ పథకం కింద కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి టెక్నికల్ సపోర్టింగ్ ఏజెన్సీ గా వ్యవహరిస్తుందన్నారు.. రైతులకు విత్తనం వేసినప్పటి నుంచి పంట విక్రయించేంత వరకు కేవికే రైతులకు అన్ని రకాలుగా సలహాలు, సూచనలు అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. రైతులు ఒకటే పంట వేసి, దాని మీద ఆధార పడకుండా 2, 3 రకాల పంటలు వేయాలని, తద్వారా అదే విధంగా పాడి పశువులను కూడా పెంచుకునట్లయితే లాభం చేకూరుతుందన్నారు... పాడి పశు వులను పెంచుకునేందుకు గాను పశు సంవర్ధక శాఖ వారితో రుణాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.. అదే విధంగా ఆయిల్ పామ్ ప్రోత్సహించడంలో భాగంగా 30 వేల రూపాయల విలువగల 150 మొక్కలను ఉచితంగా అందజేస్తున్నారని, వాటిని కూడా నాటుకొని ఆయిల్ పామ్ పంట సాగు చేసుకున్నట్లైతే మంచి దిగుబడి వస్తుందన్నారు... నల్లారెడ్డి స్వామి రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ కు 8 కోట్ల టర్న్ ఓవర్ తో నిర్వహించడం అభినందించాల్సిన విషయం అన్నారు.. రైతు ఉత్పత్తి దారుల సంఘాలు చాలా ముఖ్యమని, రైతులందరూ రైతు ఉత్పత్తి దారుల సంఘాల్లో మెంబర్లుగా ఉండి ప్రయోజనాలను పొందాలన్నారు.. కలెక్షన్ సెంటర్, కోల్డ్ స్టోరేజ్ యూనిట్, సోలార్ డెవలపింగ్ ప్రాసెసింగ్ యూనిట్ లకు భూమి కావాలని రైతు ఉత్పత్తి దారుల సంఘం కోరడం జరిగిందని, కైరవాడి గ్రామం నుండి కులుమాల వరకు రోడ్డు బాగు చేయించాలని గ్రామస్థులు తన దృష్టికి తీసుకొని రావడం జరిగిందని, సంబంధిత సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు..గోనెగండ్ల మండలం కులుమాల గ్రామంలో 2 వేల 450 ఎకరాల ఈ క్రాప్ బుకింగ్ చేయడం జరిగిందన్నారు.. ముఖ్యంగా ఈ ప్రాంతంలో పత్తి పంట ఎక్కువగా వేశారని, 1564 ఎకరాలలో వేశారన్నారు.. ఉల్లి 250 ఎకరాలలో, కందులు 200 ఎకరాలలో, వేరు శనగ, మిర్చి, క్లస్టర్ బీన్స్, టమోటో పంటను కూడా వేయడం జరిగిందన్నారు.. జిల్లాలో కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఉల్లి సమస్య ఎదుర్కోవడం జరిగిందని, ఉల్లి సమస్య ఎందుకు వచ్చిందని వివరాలను డీటెయిల్డ్ గా పరిశీలించడం జరిగిందన్నారు... గత సంవత్సరం ఉల్లికి డిమాండ్ బాగా వచ్చి ధర బాగా వచ్చిందని, అందువల్ల ఈ సారి కూడా ఉల్లి పంట ఎక్కువగా సాగు చేశారన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వ్యవసాయ సంబంధిత అధికారులు చెప్పినట్లుగా విత్తనాలు ఏ విధంగా వాడాలి, కలుపు మొక్కలు రాకుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలి, వేర్లు ఎక్కువగా రావాలంటే ఏమి చేయాలి, తెగలు పట్టకుండా ఏమి చేయాలనే విషయాలను జాగ్రత్తగా శ్రద్ధగా విని వాటిని పాటించాలని కలెక్టర్ రైతులను కోరారు .. కార్యక్రమంలో ఆదోని ఇంచార్జి ఆర్డీఓ అజయ్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్, ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య, కృషి విజ్ఞాన కేంద్రం కో ఆర్డినేటర్ రాఘవేంద్ర , వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మొంథా తుఫాన్..వణికిన గ్రామాలు.



## ఏడతెరిపిలేని వర్షం - రాకపోకలకు తీవ్ర అంతరాయం

పాములపాడు అక్టోబర్ 29 (నంది పత్రిక)-: మండలంలో ప్రశాంతంగా ఉన్న వాతావరణం ఆ తర్వాత ఒక్కసారిగా మారిపోయింది. అప్పటి వరకు వర్షం పడినా ఆ తర్వాత నుంచి మేఘాలు కమ్ము కు వచ్చి ఈదురు గాలులతో వర్షం పడింది. సాయంత్రానికి గాలులతోపాటు వర్షం తీవ్రమైంది. మండలంలో చెల్లిమిళ్ళ, ఇస్కాల గ్రామాలలో మొంథా ప్రభావం చూపగా.. బావనాసి వాగు ఉప్పొంగి రోడ్లపై వరద ప్రవాహం ప్రవహిస్తుంది. లోతట్టు గ్రామాలు వరద ఉధృతి పెరిగి వరదల చిక్కుకున్నాయి. పంటలు నీటిలో నానుతుండటంతో రైతులు కన్నీటి పర్యంతమవు తున్నారు. తుఫాన్ తీరం వల్ల భావన శివాగు ఉప్పొంగి రోడ్లపై ప్రవహిస్తున్నాయి. కొన్నిచోట్ల కాలనీలో వరద ప్రవాహం తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సురేష్ బాబు , ఎంపీడీవో చంద్రశేఖర్, అధికారులు సూచించారు. మండలంలో తుఫాన్ ప్రభావంతో రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. లోతట్టు ప్రాంతాల్లో ఈదురుగాలులతో భారీ వర్షం కురుస్తోంది. దీంతో పంటలు పూర్తిగా దెబ్బతినిపోయాయి. పౌర జీవితం స్తంభించిపోయింది. వర్షంతో ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. రోజువారి కూలీలు, ఉద్యోగులు, వ్యాపారులు , రైతులు ఇబ్బందులకు గురయ్యారు.

ఇస్కాల, చెలిమిళ్ళ గ్రామాలలో వరద నీరు పంట పొలాల్లో ప్రవహించి రైతులు సాగు చేసిన పంటలు నీట మునిగి భారీ నష్టం వాటిల్లింది. పొలాల్లోని వరద నీరు రహదారి వెంట ప్రవహించడంతో ఆయా గ్రామాల ప్రజలు రాకపోకలు చేసేందుకు అవస్థలు పడ్డారు. రోడ్డు నీరు ప్రవహించడంతో రాకపోకలు స్తంభించాయి. కొందరు రైతులు ధాన్యం తడవకుండా వర్షంలోనే పట్టాలు కప్పే ప్రయత్నం చేశారు. మరి కొందరు పట్టాలపై ఉన్న నీటిని తొలగించుకుంటూ ధాన్యం వద్దే జాగరణ చేశారు. ఎస్ఐ సురేష్ మండలంలోని ఆయా గ్రామాల్లో పర్యటించి వరద ప్రవాహం ప్రవహిస్తున్న ఆయా గ్రామాలలో నివాసం ఉంటున్నవారిని పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఈ సందరరేగా ఎస్సై సురేష్ బాబు రోడ్డు పై వరద ప్రవాహం విపరీతంగా ప్రవహిస్తున్నాడంతో వాహనదారులు ఎటువంటి పరిస్థితుల్లో వరద ప్రవాహాన్ని దాటేందుకు ప్రయత్నించవద్దని అన్నారు. అలాగే లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కావున ప్రజలు ఇంటి నుంచి బయటకు రావద్దని వరద ప్రవాహం తగ్గేవరకు అందరూ సురక్షితంగా ఉండాలని సూచించారు. కృష?రావుపేట గ్రామంలో వర్షపు నీళ్ళు విపరీతంగా ఆగిన చోట సర్పంచ్ ఎస్ఐ సురేష్ బాబు , ఎంపీడీవో చంద్రశేఖర్ గ్రామాల్లో పర్యటించి ప్రజలకు ఇటువంటి అంతరాయం కలవకుండా జెసిపి సాయంతో కాలువలు ఏర్పాటు చేశారు. మొంథా.. వణికించింది ప్రశాంతంగా ఉన్న వాతావరణం ఆ తర్వాత ఒక్కసారిగా మారిపోయింది. మొంథా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న తరుణంలో గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా ఇస్కాల , చెలిమిల్ల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. భవనాసి వాగు ఉదృతంగా ప్రవహిస్తుంది. చెలిమిల్ల గ్రామం రోడ్డుపై వరద ప్రవాహ ఎక్కువగా ఉన్నందున గ్రామల ప్రజలు ఎటువంటి పరిస్థితుల్లోనైనా వాగులు నదులు దాటేందుకు ప్రయత్నించవద్దని అన్నారు. అక్కడక్కడ వర్షపు నీరు ఆగి ఉన్నచోట్ల వరద ప్రవాహం గ్రామాలలో చేరకుండా గండ్లు ఏర్పడకుండా తాత్కాలిక మరమ్మతులు చేయించి నట్లు అధికారులు తెలిపారు గ్రామల ప్రజలు తుఫాను ప్రభావం పోయేంతవరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు .



# జిల్లాలోని తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో పారిశుద్ధ్య చర్యలు ముమ్మరంగా చేపట్టాలి..

**త్రాగునీరును క్లోరినేషన్ చేసిన తర్వాతనే విడుదల చేయాలి.**

**పునరావాస కేంద్రాలు ఏర్పాటుచేసిన పాఠశాలలను పూర్తిస్థాయిలో పారిశుద్ధ్య పనులు నిర్వహించిన అనంతరం తరగతులు నిర్వహించాలి.**

**ప్రజలు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే వినియోగించాలి**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**




భీమవరంచీఫ్ బ్యూరో: అక్టోబర్ 29,నంది పత్రిక "మొంథా తుపాను" కారణంగా జిల్లాలో ఎటువంటి ప్రాణ, పశు నష్టం జరగలేదని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్పష్టం చేశారు. తుఫాను, భారీ వర్షాల కారణంగా జిల్లాలో భీమవరం మండలం తోకతిప్ప గ్రామంలో రోడ్లు రెండు అడుగుల మేర, నరసాపురం మండలం బియ్యపు తిప్ప గ్రామంలో రోడ్లపై ఒక అడుగు మేర వర్షపు నీరు నిలిచిందన్నారు. నీరు తొలగింపు చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలో 93 ఇళ్ళు, 174 విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయన్నారు. జిల్లాలో బలమైన ఈదురు గాలులు కారణంగా 662 చెట్లు నేల కొరిగాయాన్నారు. రోడ్లపై విరిగిపడిన చెట్లను యుద్ధ ప్రాతిపదికన తొలగించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాలలో దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను పునరుద్ధరించి విద్యుత్ సరఫరా పునరుద్ధరించే పనులలో విద్యుత్ శాఖ సిబ్బంది నిమగ్నమై ఉన్నారని తెలిపారు. జిల్లాలోని మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు రోజువారీ నిత్యావసరాలను ఉచితంగా పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఐదు రోజులపాటు వేటను కోల్పోయినందున ప్రభుత్వం నిర?యం మేరకు మత్స్యకార కుటుంబాలకు 50 కేజీల బియ్యం అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పునరావాస కేంద్రాల్లోని ప్రతి కుటుంబానికి రూ.3వేలు చొప్పున ఆర్థిక సహాయం అందజేయాలన్నారు. ఈ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతి బాధిత కుటుంబానికి 25 కేజీల బియ్యం,1కిలో కంది పప్పు, 1లీటరు వంట నూనె, 1కిలో ఉల్లిపాయలు, 1కిలో బంగాళాదుంపలు, 1కిలో చక్కెర అందజేయాలని తెలిపారు. అదేవిధంగా తుఫాను నష్ట గణన ప్రక్రియ చేపట్టాలన్నారు. ఇందుకు సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదికలు సిద్ధం చేయాలని అధికారులను సూచించారు. ప్రజలు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగడానికి వినియోగించాలన్నారు. గ్రామాలు, పట్టణాల్లో పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖ పెద్ద ఎత్తున పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. త్రాగునీటిని క్లోరినేషన్ చేసిన తర్వాతనే విడుదల చేయాలన్నారు.

## తుఫాన్ దెబ్బకు కూలిన రెండు ఇల్లు.



బేతంచెర్ల అక్టోబర్ 29 ( నందిపత్రిక ). మొంథా తుఫాన్ వర్షానికి బేతంచర్ల పట్టణంలోని దుర్గా పేట కాలనీలో, రెండు మట్టి మిద్దెలు కూలి పోయాయి. వివరాల మేరకు బేతంచర్ల పట్టణంలోని దుర్గా పేట కాలనీవాసి అయిన గిత్త అయ్యమ్మ (ఐలు) సిద్ధప్ప గుడి రోడ్డు లో మట్టి మిద్దెలో ఒంటరిగా నివాసం ఉండేది. అయితే తుఫాన్ తీవ్రత ఎక్కువగా ఉండడంతో,ఇల్లు కారుతుండగా మంగళవారం నాడు రాత్రి తెలిసిన వాళ్ళ ఇంట్లో నిద్రించడానికి వెళ్ళింది. అర్ధరాత్రి సమయంలో పైకప్పు కూలి పడిపోయింది. అలాగే సదరు దుర్గాపేట కాలనీ వాసి నత్తి రామాంజనేయులు కు చెందిన మట్టి మిద్దె కూడా తుఫాన్ వర్షము దెబ్బకు కూలిపోయింది ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేనందువల్ల ఎటువంటి ప్రమాదం జరగలేదు. ఇరు కుటుంబాల ఇల్లు కూలిపోవడంతో దాదాపు రెండు లక్షల రూపాయలు ఆస్తి నష్టం జరిగిందని బాధితులు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులను ఆదుకోవాలని కోరారు.



## అక్రమ మద్యం పట్టివేత



ఎమ్మిగనూరు ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్,సిబ్బంది ఆధ్వర్యంలో నందవరం మండలం కనకవీడు గ్రామంలో చేపట్టిన దాడులలో బోయ హుస్సేని వద్ద నుండి 53 (180 ఎం ఎల్) క్వార్టర్ బాటిల్స్(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మద్యం)స్వాధీన పరచుకొని కేసు నమోదు చేయడమైనది. ఈ సందరరేగా ఎక్స్చేంజ్ సిఐ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా అనుమతి లేకుండా మద్యం అమ్మకాలు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలిపారు.

## సాదారణ కౌన్సిల్ సమావేశము.



బేతంచెర్ల అక్టోబర్ 29 ( నంది పత్రిక ). బేతంచెర్ల నగర పంచాయతీ కార్యాలయము నందు తేదీ 30/10/2025 గురు వారం ఉదయం 11.00 గంటలకు బేతంచెర్ల నగర పంచాయితీ చైర్మన్ సిహెచ్ శేషాచలం రెడ్డి గారి అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశము జరుగునని నగర పంచాయితీ కమీషనర్ డి. హరిప్రసాద్ తెలిపారు.నగర పంచాయతీ కార్యాలయమునందు జరిగే సాదారణ సమావేశనికి వార్డు కౌన్సిలర్లు, నగర పంచాయితీ అధికారులు సకాలములో హాజరు కావలయునని కమిషనర్ తెలియ జేశారు.

# జిల్లా యంత్రాంగం తీసుకున్న ముందస్తు చర్యలతో

# తుఫాన్ నష్టాలను తగ్గించ గలిగాము



**నష్టపోయిన ప్రతి ఏకరాను పారదర్శకంగా అంచనాలు వేసి రైతన్నలను ప్రభుత్వపరంగా ఆదుకుంటాము ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తాము, మీకు అండగా కూటమి ప్రభుత్వం ఉంది. ధాన్యం సేకరించిన 48 గంటల్లోగా రైతులు ఖాతాలో నగదు జమ చేస్తాము. జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్**

ఏలూరు/ పెదపాడుచీఫ్ బ్యూరో, అక్టోబరు 29: నంది పత్రిక పెదపాడు మండలం వట్లూరు గ్రామంలో నేలకొరిగిన వరిచేలను రాష్ట్ర పౌరసరఫరాలు శాఖ మంత్రి మరియు ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, వడ్డీలు కార్పొరేషన్ చైర్ పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి, ఆర్టీసీ విజయవాడ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు లు కలసి పరిశీలించారు. ఈ సందరరేగా రైతులు వరిదుబ్బులను చూపించి, తమ బాధలను వ్యక్తం చేశారు. 1318 వరి రకం వేశామని ఒక ఏకరాకు 42 నుండి 44 బస్తాలు దిగుబడి వస్తాయని, గడ్డి కూడా ఎక్కువ వస్తుందని, పశువులకు పనిచేస్తుందని ఆశించామని తెలిపారు. విపత్తులను తట్టుకునే శక్తి 1318 రకానికి ఉందని అయితే రాత్రి కురిసిన భారీ వర్షాలు, భారీ ఈదురు గాలితో వరి పంటలు నేలకొరిగాయని రైతులను ఆదుకోవాలని కోరారు. స్పందించిన ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ నష్టపోయిన ప్రతి ఏకరాను పారదర్శంగా నష్టం అంచనాలు వేసి ప్రభుత్వపరంగా ఆదుకుంటామని, ఆందోళన చెందవద్దని రైతులకు భరోసానిచ్చారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తామని, కూటమి ప్రభుత్వం రైతులు ప్రభుత్వం అని మీకు అండగా ఉంటామన్నారు. ధాన్యం సేకరించిన 48 గంటల్లోగా రైతులు ఖాతాలో నగదు జమ చేస్తామని, ఆరుగాలం శ్రమించి కష్టపడి పండించిన వరి పంటలకు గిట్టుబాటు ధర అందించటమే మా ప్రధమ కర్తవ్యం అన్నారు. నేలకొరిగిన వరిపంటను దుబ్బులుగా కట్టుకుని వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన మందులను డ్రోన్లు ద్వారా స్ప్రే చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు సలహాలు, సూచనలు పాటించి పంటలను చేతికి వచ్చేలా చూసుకోవాలని రైతులకు సూచించారు.దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ 1318 వరి రకం ఎటువంటి విపత్తులను తట్టుకునే శక్తి ఉందని ఇక్కడ ఎక్కువ మంది రైతులు1318 వరి రకం వేసుకున్నారని తెలిపారు. తుఫాన్ ప్రభావంతో అధిక వర్షాలు, అధిక గాలులు వీచుటవలన రాత్రికి నేలకొరిగాయని తెలిపారు. ఈ ప్రాంత రైతులను ఆయిల్ పామ్ సాగు వైపు ప్రోత్సహిస్తున్నామన్నారు. . ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ జెడి షేక్ హబీబ్ భాషా, ఏడిఇ ఇ.అనిత కుమారి, మండల వ్యవసాయ శాఖ అధికారి షేక్ ఖాసీమ్, గ్రామ సచివాలయ సిబ్బంది, రైతులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## జాంబవ సేన ఆధ్వర్యంలో కార్తీక భోజనాలు



కల్లూరు నంది పత్రిక.... కర్నూలు వికర్ సేక్షన్ కాలని అది జాంబవ చారిటబుల్ ట్రస్ట్ గురు ధత్తపురి స్వాముల వారి సూచనల సలహాలు ఇచ్చి సందర్శించిన అనంతరం వేల్పులగోపాల్ మాట్లాడుతూ జానకిరాముడు వనుమలయ్య, రమేష్, చిన్నపెంచలయ్య ఆంజనేయులు ,పవన్, మద్దిలేటి, పక్కిరయ్య, మోలాలి, భరత్ కార్తీకమాసంను పురస్కరించుకొని భారత సంస్క ృతి సాంప్రదాయాలకు ప్రతిభంభించేలా హిందూ సంస్క ృతి సంప్రదాయాలను కాపాడుకునే విదంగా మహాశివునికి అత్యంత ప్రతి పరమైన రోజులు కనుక ఆదివారం 09:11:25 న ఉదయం ఏనుమిది గంటలకు ఉమామహేశ్వర దేవాలయం వికర్ సెక్షన్ కాలనీ నందు హిందూ బంధువులు పాల్గొనగలరని కోరుచున్నాము.

## స్నేహితుడి కుటుంబానికి రూ 33 వేల నగదు ఆర్థిక సహాయం నిత్యవసర సరుకులు అందజేత



రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 29 (నంది పత్రిక): తమతోపాటి చదువుకొని అనారోగ్యంతో మ ృతి చెందిన తన తోటి స్నేహితుని కుటుంబాన్ని ఆదుకోవడానికి తోటి స్నేహితులు ముందుకు వచ్చారు. మండల కేంద్రం రుద్రవరం ఎస్సీ కాలనీ చెందిన కె.పి.ఆర్.ఎస్ చంద్రశేఖర రావు ( చిట్టి) గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మ ృతి చెందారు. ఇది తెలుసుకున్నరుద్రవరంలోని కన్యకా పరమేశ్వరి ఉన్నత పాఠశాలలో1983 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న తోటి విద్యార్థులు అతని కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకు వచ్చిరూ33 వేల నగదు నిత్యావసర సరుకులను మిత్రుని భార్య చంద్రకళకు అందజేశారు. 1983 బ్యాచ్ తరపున అందజేసిన మిత్రులు బాల గుర్రప్ప, ఆనందబాబు, బండారు బాలరాజు, టి ఏ నరసింహారావు, ఎస్ సుబ్బరాయుడు, హుస్సేన్ సా , ఎల్లా లు కలిసి మిత్రుని ఇంటి దగ్గరకు వెళ్లి నగదు సరుకులు అందజేశారు. తోటి స్నేహితుడు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఆదుకోవడానికి స్నేహితులు ముందుకు రావాలన్నారు.

## 30 వ తేదీన యధావిధిగా పాఠశాలలు నడపాలి.

### జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి

నంద్యాల బ్యూరో, అక్టోబర్ 29, నంది పత్రిక:- జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం, జిల్లా పరిధిలోని అన్ని యాజమాన్య పాఠశాలలు 30.10.2025 నుండి యధావిధిగా అన్ని యాజమాన్యముల పాఠశాలలు నడుపవలెనని జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల నడుపడానికి ఏమైనా ఇబ్బందులు ఉంటే అలాంటి పాఠశాలలకు 30-10-2025 మాత్రమే సెలవు ఇవ్వవలెనని ఉప విద్యాశాఖాదికారి మరియు మండల విద్యాశాఖాధికారులకు ఆయన ఆ ప్రకటన లో తెలిపారు.

## మొంధా తుఫాన్ ప్రభావం:

### వెలుగోడులో నీటి ముంపు, వెంటనే స్పందించిన ఎస్డిపిఐ టీం..



వెలుగోడు అక్టోబర్ 29 (నంది పత్రిక):మొంధా తుఫాన్ కారణంగా వెలుగోడు పట్టణంలో భారీ వర్షం కురిసింది. ఫలితంగా డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయి, ఇండియన్ పెట్రోల్ బంక్ నుండి మదీనా సెంటర్ వరకు రోడ్లపైకి నీరు చేరి, అనేక షాపులు నీట మునిగాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.ఈ పరిస్థితిని గమనించిన ఎస్డిపిఐ శ్రీశైలం అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి గౌస్, వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి మల్లి నరేంద్ర తో కలిసి తక్షణ చర్యలపై చర్చించి, వర్షపు నీరు కాల్వల్లోకి వెళ్లేలా చర్యలు చేపట్టారు .గౌస్ మాట్లాడుతూ:"ప్రజల బాధలే మా బాధలు. ఎక్కడైనా సమస్య ఉంటే, అక్కడ ఎస్డిపిఐ టీం ముందుంటుంది. బుధవారం వెలుగోడులో తక్షణ స్పందనతో సహాయక చర్యలు చేపట్టాం."ఈ సహాయక కార్యక్రమంలో ఎస్డిపిఐ కార్యదర్శి తౌసిఫ్ , కమిటీ సభ్యుడు ఇంతియాజ్, ఇతర పార్టీ నాయకులు పాల్గొని ప్రజలకు సహాయం అందించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

కర్నూలు నంది పత్రిక.... ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేద ప్రజలకు వరం లాంటిదని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు...ఆలూరు మండలం హులేబీడు గ్రామానికి చెందిన గొల్ల నాగన్న కి ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం కింద అందిన ఆర్థిక సహాయాన్ని ఎంపీ తన కార్యాలయంలో అందజేశారు. నాగన్న అనారోగ్య సమస్యలతో ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందాడు... అనంతరం వైద్య ఖర్చుల కోసం ఎంపీ నాగరాజును సంప్రదించి, ఆయన సిఫార్సు తో సీ.ఎం రీలీఫ్ ఫండ్ కి దరఖాస్తు చేసుకోగా రూ.50,431 మంజూరు అయ్యాయి...కాగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందెందుకు సహకారం అందించిన ఎంపీ కి లబ్దిదారుడు క ృతజ్ఞతలు తెలిపారు...అనంతరం ఎంపీ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు..

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది...

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా





రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 29 (నంది పత్రిక): భారీ వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా అన్నారు. బుధవారం మండలంలోని ఆలమూరు గ్రామంలో మొంథా తుఫాను కారణంగా దెబ్బతిన్న మొక్కజొన్న, వరి మరియు బొప్పాయి తోటలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ మంగళవారం సాయంత్రం నుంచి జిల్లాలో సగటు వర్షపాతం 10 సెం.మీ. కాగా, అత్యధికంగా శ్రీశైలం మండలంలో 26 సెం.మీ. నమోదైందని, 10 మండలాల్లో భారీ వర్షపాతం కారణంగా 21 వాగులు పొంగిపొర్లి, కొన్నిచోట్ల రాకపోకలు నిలిచిపోయాయని ఆమె తెలిపారు. తుఫాను వలన పంట నష్టం జరిగిందని, ఇప్పటికే 30% కోత పూర్తయిన మొక్కజొన్నలో మిగిలిన 70% పంట దెబ్బతినే అవకాశం ఉందని అంచనా వేశారు. ఈ నేపథ్యంలో, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇస్తూ, అధికారులకు వెంటనే పంట నష్టం అంచనా ప్రక్రియను ప్రామాణికంగా చేపట్టాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి అధికారులు రైతులకు పంట పునరుద్ధరణకు సలహాలు ఇవ్వాలని, సాధ్యం కాని చోట నష్టాన్ని లెక్కించి తదుపరి సహాయం కోసం ఆ వివరాలను మూడు నుంచి నాలుగు రోజుల్లోగా ప్రభుత్వానికి పంపాలని గడువు విధించారు. రైతులు ఆందోళన చెందకుండా, క్షేత్రస్థాయికి వచ్చే అధికారులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఆమె వెంట పలువురు అధికారులు సిబ్బంది ఉన్నారు.



# విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో

# జరుగు బస్సు జాత ను జయప్రదం చేయండి.



**అక్టోబర్ 22 నుంచి నవంబర్ 12 వరకు.**
**ఇచ్ఛాపురం నుండి హిందూపూరం వరకు బస్సు జాత.**
**నవంబర్ 10 న కర్నూలు నగరంలో బహిరంగ సభకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయండి.**
**ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్**

కర్నూలు నంది పత్రిక..... రాష్ట్రంలో విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరుగు బస్సు జాతను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక యూనివర్సిటీ నందు బస్సు జాత గోడ పత్రికలు,కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యారంగంలో అనేక సమస్యలు నెలకొన్నాయని, వాటిని పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో అధికారంలో ఉన్న జగన్ మోహన్ రెడ్డి మెడికల్ కళాశాలల సీట్లను అమ్మకానికి పెట్టారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరియు ఇతర ప్రజా ప్రతినిధులు విమర్శించి, నేడు కూటమి ప్రభుత్వం పూర్తిగా పిపిపి విధానం ద్వారా ప్రైవేటీకరణకు తెర లేపడం సమంజసం కాదని దుయ్యబట్టారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన 17 మెడికల్ కళాశాలల నిర్మాణాలు దాదాపు పూర్తై, తరగతుల నిర్వహణనే ఆలస్యమయ్యే పరిస్థితులు ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా పిపిపి విధానం ద్వారా చేసే ప్రైవేటీకరణను తక్షణమే ఉపసంహరించుకోవాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే పీజీ విద్యను విద్యార్థులకు దూరం చేసే జీవో నెంబర్ 77ను రద్దు చేస్తామని, పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేస్తామని అనేక హామీలు విద్యార్థులకు ఇచ్చి, నేడు సంవత్సరం కాలం పాటు గడిచిన నేటికీ, ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోకపోవడం దుర్మార్గపు చర్య అని విమర్శించారు. కామన్ పీజీ సెట్ విధానాన్ని రద్దుచేసి, పరీక్షల నిర్వహణను యూనివర్సిటీలకే అప్పగిస్తామని, ఆ సమస్యను నేటికీ పరిష్కరించలేదని అన్నారు.అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న సంక్షేమ వసతిగ ృహాలు సమస్యలకు నిలయాలుగా ఉన్నాయని, వాటిని పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేస్తుందని, అందువల్ల సంక్షేమ వసతిగ ృహాల విద్యార్థులు అగమ్య గోచర పరిస్థితులలో మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇచ్ఛాపురం నుండి హిందూపురం వరకు, అక్టోబర్ 22 తేది నుండి నవంబర్ 12 తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా బస్సు జాత నిర్వహిస్తున్నామని, నవంబర్ 10 తేదీన కర్నూలు నగరంలో బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సభకు విద్యార్థులు అధిక సంఖ్యలో తరలి వచ్చి, విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ నాయకులు ఆలీ, ఈశ్వర్, మధు, గణేష్, నబీ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# అందరూ ప్రార్థనలు ఫలించి, దేవుని దయతో స్వల్ప నష్టంతో తుఫాన్ నుండి బయటపడ్డాము.



**తుఫాన్ పునరావాస కేంద్రాలు నుండి తిరిగి ఇంటికివెళ్ళే కుటుంబాలకు 25 కేజీలు బియ్యం, నిత్యవసర సరుకులు, నగదు పంపిణీ. బాధితులకు మనిషికి వెయ్యి రూపాయలు, గరిష్టంగా కుటుంబానికి రూ 3 వేలు రూపాయలు అందజేస్తాము. ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్**

ఏలూరు/పెదపాడు, చీఫ్ బ్యూరో అక్టోబరు 29:నంది పత్రిక పెదపాడు మండలం హనుమాన్ జంక్షన్ - ఏపూరు గ్రామం యంపిపి ప్రాథమిక పాఠశాలలో బుధవారం పునరావాస కేంద్రాన్ని సందర్శించి, బాధిత కుటుంబాలను కలసి, ఇప్పటివరకు అందుకున్న సౌకర్యాలు అడిగి తెలుసుకుని, బియ్యం, నిత్యవసర సరుకులు, నగదు పంపిణీని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్చి మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, ఆర్టీసీ విజయవాడ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడులు సంయుక్తంగా పాల్గొని బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందరరేగా జిల్లా ఇంచార్చి మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ముంపుబారిన కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించి సకల సౌకర్యాలు కల్పించామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అపార అనుభవం సూచనలు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు, సమీక్షలు చేస్తూ అధికార యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు జారీచేశారని అన్నారు. అందరూ ప్రార్థనలు ఫలించి, దేవుని దయతో స్వల్ప నష్టంతో తుఫాన్ నుండి బయటపడ్డామని అన్నారు.ఈ నాలుగు రోజులు అనుభవాలు భవిష్యత్తులో మనకు ఎంతోగానో ఉపయోగపడతాయని అన్నారు. సివిల్ సప్లై కార్పొరేషన్ మాశాఖ తరపున రాష్ట్రవ్యాప్తంగా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ముమ్మరంగా సహాయ కార్యక్రమాలు చేపట్టామన్నారు. మరో 48 గంటలు అప్రమత్తంగా ఉండాలని, అధికార యంత్రాంగం సూచనలు, సలహాలు పాటించాలని, పుకార్లు, వదంతులు నమ్మవద్దని ఈ సందరరేగా ప్రజలకు, రైతులకు ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు.దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ జిల్లా ఇంచార్చి మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సంయుక్తంగా తీసుకున్న సహాయక చర్యలు, తగు జాగ్రత్తలు మా నియోజకవర్గంలో పునరావాస కేంద్రాలు, సహాయక కార్యక్రమాల్లో పాల్గొనుటకు మాకు ఎంతగానో స్ఫూర్తి కలిగి 20 గంటలు పైగా పనిచేసి, విజయవంతంగా కార్యక్రమాలు చేసుకున్నామని అన్నారు. శివారు ప్రాంతాల్లో డేరాలు కట్టుకుని, రేకుల షెడ్లు, పూరిపాకల్లో నివసిస్తున్న 32 కుటుంబాలు 96 మందిని యంపిపి ప్రాథమిక పాఠశాలలో తరలించి భోజన వసతి సౌకర్యాలు కల్పించమన్నారు. ముందుచూపుతో జిల్లాలో ఉంగుటూరు, కైకలూరు, దెందులూరు నియోజకవర్గాలలో ఇంచార్చి మంత్రి, జిల్లా కలెక్టరు ఫోకస్ పెట్టి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంలో విజయవంతం అయ్యామని ఈ సందరరేగా గుర్తు చేశారు. బాధిత కుటుంబాలకు బియ్యం, నిత్యవసర సరుకులు, నగదు పంపిణీ తొలి కార్యక్రమం నా నియోజకవర్గంలో జరుగుట నాకు ఎంతో సంత ృప్తిని, సంతోషం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో యం. అచ్యుత అంబరీష్, డియస్ వో ఇ.బి.విలియమ్స్, జిల్లా వ్యవసాయ శాఖ జెడి షేక్ హబీబ్ భాషా, తహశీల్దారు ఏ.క ృష?జ్యోతి, మండల అధికారులు, బాధిత కుటుంబాలు, స్థానిక ప్రజలు, రెవిన్యూ, గ్రామ సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



# రైతుల కష్టంపై తుఫాను పంజా...

## మొంధాతో రైతన్న కన్నీరు
## అన్నదాతను ముంచేసిన మొత్తా తుఫాను
## నీట మునిగిన పంట పొలాలు
## ఎకరాకు రూ 50 వేలు నష్టం అంటున్నా రైతులు
## పత్తి నాణ్యతతో సంబంధం లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వినతి





**జూపాడు బంగ్లా అక్టోబర్ 29 (నంది పత్రిక)** మొంధా తుఫాన్ రైతుల కష్టం పై పంజా విసిరింది. తుపాను కారణంగా కుడుస్తున్న భారీ వర్షాలతో మొక్కజొన్న, మిరప ,ఉల్లి పంట, పత్తి రైతుల సాగు చేసిన వివిధ పంటలు నీట మునిగాయి. ఆరుగాలం కష్టించిన రైతు కష్టం నీటిపాలైంది . వరుస వానలతో భూమిలో తేమ శాతం తగ్గిపోవడంతో పత్తి ఎర్రబరి దిగుబడి పై తీవ్ర ప్రభావం పడింది. ఇప్పుడు మళ్లీ మొంధా తుఫాన్ పత్తి రైతుని నెత్తిన పిడుగుల మారింది. తీతకు వచ్చిన పత్తి చెట్లపైనే మొలకెత్తుతుండడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వర్షాల ప్రభావంతో పత్తి గుబ్బలుగా మారి నల్లబాడి నాణ్యత తగ్గడం తుఫాను ప్రభావం కూడా పడడంతో పత్తిని నాణ్యతతో సంబంధం లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. వేలాది ఎకరాల్లో ఎంతో ఆశతో సాగు చేసుకున్నారు. పంట చేతికి వచ్చే సమయంలో వానదేవుడు ఏకధాటిగా కురవడంతో రైతన్నలకు దెబ్బ మీద దెబ్బ పడుతూనే ఉంది. ఈ వర్షానికి తడిసి ముద్దయిపోయింది. ఒకవైపు కూలీల కొరతతో మరోవైపు వాన దేవుడితో రైతు అల్లాడుతున్నారు . మండలంలో పెద్ద ఎత్తున వర్షం కురవడంతో పొలాల్లోనే పత్తి తడిసి ముద్దాయి నీరు కారుతూ పత్తి పనికి రాకుండా పోయిందని రైతులు వాపోతున్నారు. మండలంలోని పోతులపాడు, తర్తూరు, పారుమంచాల , గ్రామాలలో పత్తితోపాటు మొక్కజొన్న లు, ఉల్లి పంట, మిరప పంటలు కూడా పూర్తిగా దెబ్బ తినడంత ఈ సంవత్సరం రైతులు పరిస్థితి దారుణంగా తయారైందని రైతులు వాపోతున్నారు. ఎకరానికి సుమారు రూ 50 వేల వరకు పెట్టుబడులు పెట్టి పంట సాగు చేస్తున్న రైతుల్లో తుఫాను నిరాశను మిగిల్చింది. పత్తి,మిరప, పొలాల్లో వర్షం నీరు నిలవడంతో వేరు కాండం ఎండు తెగులు ఆశించి మొక్కలు బలహీనపడి దిగుబడి తగ్గి తీవ్రంగా ఆందోళనకు గురవుతున్నారు.

## నీట మునిగిన పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన: జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



**బీమవరం చీఫ్ బ్యూరో అక్టోబర్ 29నంది పత్రిక** భీమవరం మండలం చిన్నఅమీరం గ్రామంలో మొంథా తుఫాన్ కారణంగా నీటమునిగిన వరి పొలాలను బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందరరేగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తుఫాను కారణం నీట మునిగిన వరి పొలాలు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండలంలో 5,984 ఎకరాలు వరి పంటకు గాను 1,689 రైతులకు సంబంధించిన 3,340 ఎకరాల విస్తీర?ంలో వరి పంట నీట మునిగిందన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి 5 రోజులులో పంట నష్టాల వివరాలు సేకరించి సంబంధించిన యాప్ లో నమోదు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందరరేగా అక్కడకు వచ్చిన రైతులతో ఆయన మాట్లాడారు. అనకోడేరు, బొండాడ డ్రైన్ లు పూర్తిగా బాగు చేయకపోవడం, ఆక్రమణలకు గురికావడం వలన భారీ వర్షాలుకు పంట పొలాలు మునిగిపోయి ఏటా పంట నష్టపోతున్నామని రైతులు జిల్లా జాయింట్ కలెక్టర్ వద్ద మొరపెట్టుకున్నారు. ఈ సందరరేగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆర్డిఓ, తహసిల్దారులను డ్రైయిన్లు సర్వే చేయించేందుకు చర్యలు తీసుకుని ఆక్రమణలను తొలగించాలని ఆదేశించారు. ఈ సందరరేలో ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, ఏ డి ఏ కె.శ్రీనివాస్, తహసిల్దార్ రావి రాంబాబు, మండల వ్యవసాయ శాఖ అధికారి యర్రంశెట్టి ప్రసాద్, రైతులు, తదితరులు ఉన్నారు.

## కాలనీ అభివృద్ధి కోసం సొంత నిధులతో జెసిపి పనులు
## తమ వార్డు సమస్యల పరిష్కారమే లక్ష్యం
## కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ మధుసూదన్



**ఆదోని ప్రతినిధి,అక్టోబర్ 29,నంది న్యూస్ :** తమను ఎంతో అభిమానించే, తమను మున్సిపల్ కౌన్సిల్ కు పంపించిన తమ 35 వార్డు అయినా అమరావతి కాలనీలో ఎలాంటి సమస్య వచ్చినా తాము దగ్గరుండి పరిష్కరిస్తామని కౌన్సిలర్ వెల్లల లలితమ్మ మధుసూదన్ అన్నారు. బుధవారం కాలనీలో రోడ్డుకి ఇరువైపులా ముళ్ళకంప చెట్లు పెరిగిపోవడంతో కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి రావడంతో,తమ సొంత నిధులతో జెసిపి ని తీసుకువెళ్లి, అక్కడున్న ముళ్ళకంపన తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేశామని తెలిపారు. తమపై ఎంతో నమ్మకంతో కాలనీ ప్రజలు తమను కౌన్సిలర్ గా ఎన్నుకున్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి కష్టసుఖాల్లో కలిసి ముందుకు పోతున్నామని తెలిపారు. అదేవిధంగా వర్షాలు ప్రభావం వల్ల కాలనీలో డ్రైనేజ్ ప్రాబ్లం ఉండడం వల్ల తాము తాత్కాలికంగా పనులు కూడా చేపట్టినట్లు పేర్కొన్నారు. కాలిన లో ఏ సమస్య వచ్చినా కూడా కౌన్సిలర్ ముందుండి పనులు చేస్తున్నారని, తమకు ఇలాంటి కౌన్సిలర్ దొరకడం ఎంతో అదృష్టమని కాలనీవాసులు వడ్డే అశోక్ వాల్మీకి వినోద్ శశిధర్ అమ్రేష్ లు అన్నారు. కాలనీలో ఉన్న మహిళలు తాయమ్మ, ఆదిలక్ష్మి, సరస్వతి శకుంతలమ్మ లు కౌన్సిలర్ లలితమ్మకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నూర్జహాన్, పరశురాం తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.

## రైతుల కష్టంపై తుఫాను పంజా..
## వరి పంట నాశనం రైతుల కన్నీటి గాథ..



**వెలుగోడు, అక్టోబర్ 29 (నంది పత్రిక):** మొంథా తుఫాన్ బీభత్సం వెలుగోడు మండలాన్ని అతలాకుతలం చేసింది. 172 మి.మీ వర్షపాతం నమోదవడంతో వాగులు, వంకలు పొంగిపొర్లాయి. ఈ భారీ వర్షాలకు కనుచూపు మేర వరి పంట నేలకొరిగిపోయింది. రైతులు తమ జీవితాధారమైన పంటను కోల్పోయి తీవ్ర ఆందోళనలో ఉన్నారు.రైతుల వేదన:"ఎకరాకు రూ.30,000 నుంచి రూ.35,000 వరకు పెట్టుబడి పెట్టాం. చేతికి వచ్చిన పంట మొత్తం నీటమునిగిపోయింది. ఇప్పుడు కుటుంబాన్ని ఎలా పోషించాలో తెలియడం లేదు," అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వానికి విజ్ఞప్తి: రైతులు ప్రభుత్వం తక్షణమే స్పందించి నష్టపరిహారం అందించాలని, పంట నష్టం అంచనా వేసి ఆర్థిక సహాయం చేయాలని కోరుతున్నారు. "

# 'మొంథా' తుఫాన్ ప్రభావంతో ఆత్మకూరు సబ్ డివిజన్ లో రాకపోకలకు అంతరాయం....

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో అప్రమత్తమైన సిబ్బంది సహాయక చర్యలు ముమ్మరం....
## జిల్లాలో వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన జిల్లా ఎస్పీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక.....
## తక్షణ పోలీసు సహాయం కొరకు 112 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయండి.....



**ఆత్మకూరు/నంద్యాల క్రైం, అక్టోబర్ 29, నంది పత్రిక :-** ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలోని నల్లమల్ల అడవులలో 'మొంథా' తుఫాన్ ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురవడం వల్ల సిద్దాపురం చెరువు నుండి ప్రవహించే అలుగు ఉదృతంగా ప్రవహించడం వలన దోర్నాల ఆత్మకూరు మధ్య వాహనాల రాకపోకలు అంతరాయం ఏర్పడింది. దోర్నాల మీదుగా విజయవాడకు వెళ్ళవలసిన వాహనాలను నంద్యాల గిద్దలూరు మీదుగా డైవర్షన్ చేయడం జరిగింది. ఈ సందరరేగా నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. ముఖ్యంగా వర్షానికి వడ్ల రామాపురం గ్రామానికి రాకపోకలు నిలిచిపోవడంతో అక్కడ ప్రత్యామ్నాయ మార్గాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలని ఎస్పీ గారు పోలీసులను ఆదేశించడం జరిగింది. ఎస్పీ సిద్దాపురం చెరువు ,వడ్ల రామాపురం , భవనాసి వాగు ఆత్మకూరు టౌన్ లో వరద ప్రభావిత ప్రాంతాలలో స్వయంగా పర్యటించి పరిస్థితిని పర్యవేక్షించారు.వరద ఉధృతిని అంచనా వేయడం కొరకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని (డ్రోన్ లను) ఉపయోగించి స్వయంగా డ్రోన్ ను ఎగరవేసి వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించడం జరిగింది.అనంతరం ఎస్పీ ఆత్మకూరు పోలీస్ స్టేషన్ కు చేరుకొని విధి నిర్వహణలో తీసుకోవాల్సిన చర్యలపై పోలీసు అధికారులకు సిబ్బందికి పలు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్, ఇన్స్పెక్టర్లు రాము, సురేష్ కుమార్ రెడ్డి, ఎస్సై నారాయణరెడ్డి,ఆత్మకూరు అర్డీఓ, తహసీల్దార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దోమలు పుట్టకూడదు- కుట్టకూడదు. వైద్యాధికారి వినయ్ కుమార్.




**బద్వేల్, అక్టోబర్ 29 (నంది పత్రిక)** బద్వేల్ మండలం.తొట్టిగారి పల్లెలో దోమలను నివారించాలంటూ భారీ ర్యాలీ జరిగింది. పరిసరాలను శుభ్రం గా పెట్టుకోండి. ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే పాటించండి. దోమల నివారణకు దోమతెరలు శ్రేయస్కరం అంటూ, నినాదాలు చేస్తూ, ర్యాలీ జరిగింది. ఈ సందరరేగా వైద్యాధికారి వినయ్ కుమార్ మాట్లాడుతూ, దోమలను నివారించాలంటే లార్వాను పూర్తిగా నివారించాలన్నారు. నీరు నిల్వ లేకుండా చేసుకోవాలన్నారు. బద్వేల్ చెరువు, సగిలేరు పుటాయి పల్లె, గొడుగునూరులలో నీటి వలన ఎలాంటి ప్రమాదం లేదన్నారు .వైద్య సిబ్బంది 24 గంటలు విధులలో ఉన్నారన్నారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నరసింహారెడ్డి మాట్లాడుతూ, ప్రతిరోజు లార్వా ,ఫీవర్ పై ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామన్నారు, ఫీవర్, ఇతర జబ్బులు రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు సమృద్ధిగా ఉన్నాయన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు పోవాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చంద్రావతి, టీవీ సూపర్వైజర్ ప్రసాద్, వెంకటమ్మ, హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, ఏఎన్ఎం ఆశాలు, ప్రజలు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడాలంటే మొక్కలు పెంచాలి.. యస్ బి ఐ మేనేజర్



**బనగానపల్లె అక్టోబరు 29 నందిపత్రిక** మొక్కల పెంపకంతో పర్యావరణాన్ని కాపాడవచ్చని స్టేట్ బ్యాంకు మేనేజర్( బనగానపల్లె శాఖ)పి యస్ నవీన్ కుమార్ తెలిపారు. బుధవారం బనగానపల్లి పట్టణంలోని కస్బా ప్రాథమిక పాఠశాలలో ఆయన పండ్ల మొక్కలను ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు కే సత్య ప్రకాష్ కి అందించారు.ఈ సందరరేగా పిఎస్ నవీన్ కుమార్ మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సామాజిక సేవలో భాగంగా పాఠశాలలు, ,దేవాలయాలు మొదలైనటువంటి స్థలాలలో మొక్కలను పెంచాలని ఒక కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. మొక్కలు లేకపోవడం వల్ల దుమ్ము ధూళి, వాహనాల కాలుష్యం వల్ల గాలిలో కార్బన్డయాక్సైడ్ పెరిగి మానవులకు ఊపిరితిత్తుల సంబంధించిన వ్యాధులు సంక్రమిస్తున్నాయని అందుచే ఆక్సిజన్ శాతాన్ని పెంచడం కొరకు మొక్కలు ఎంతగానో సహాయపడతాయని తెలియజేశారు.అంతేకాకుండా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో రైతులకు ప్రభుత్వ పథకాలను సబ్సిడీ రూపంలో అందిస్తూ రైతులకు, ఉద్యోగులకు ,ఆర్థికంగా ఆదుకొనుటకు అనేకమైనటువంటి రుణ సౌకర్యాలను స్టేట్ బ్యాంకు అందిస్తుందని తెలియజేశారు .విద్యార్థులకు విద్యా రుణాలు కూడా అందిస్తుందని తెలియజేశారు.పర్యావరణాన్ని పరిరక్షించడంలో సామాజిక పాత్ర ప్రధానమైనదని చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి అనే నినాదంతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతుందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో యస్ బి ఐ నవీన్ కుమార్, యు టీ ఎఫ్ జిల్లా సహాధ్యక్షులు సత్య ప్రకాష్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫీల్డ్ ఆఫీసర్ చంద్ర ఓబుల రెడ్డి, శేషావలి విద్యార్థినిలు పాల్గొన్నారు.

## మొంతా తుఫానును జాతీయ విపత్తుగా ప్రకటించాలి..బ్రహ్మానంద చారి



**బనగానపల్లెఅక్టోబరు 29నందిపత్రిక** మొంతా తుఫాన్ ప్రభావంతో రాష్టంలో రైతులకు సామాన్య జనజీవనానికి అపార నష్టం వాటిల్లిందని ఈ ప్రకృతి విపత్తును కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తగా ప్రకటించాలని జె కే ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జె ఎస్ ఎస్ బ్రహ్మానంద చారి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆయన ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ ప రాష్టంలో మెంతా తుఫాన్ వల్ల రైతులకు పంట నష్టము అన్ని వర్గాల ప్రజలకు ఆస్తి నష్టము కలిగించిందని ఈ తుఫానును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలక ప్రతిపక్ష పార్టీల నాయకులు కేంద్రం దృష్టికి తీసుకొని పోయి జాతీయ విపత్తుగా ప్రకటించి అధిక నిధులు రావడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు ముఖ్యంగా రైతులకు అన్ని వర్గాల ప్రజలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని ఆయన కోరారు.

## వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోండి......ఏపీ రైతు సంఘం.



**రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 29 (నంది పత్రిక):** రుద్రవరం మండలంలో అధిక వర్షాల వల్ల వరి, మొక్కజొన్న పంటలు నష్టపోయి న రైతులకు ఎకరాకు 40000 నష్ట పరిహారంచెల్లించి, రైతుల్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల అధ్యక్షుడు టీ . గురెడ్డి, రైతులు గురుమూర్తి ,ఇట్టే పుల్లయ్య, ఫకీరయ్య, ప్రసాద్, సురేంద్ర, సుబ్బారెడ్డి కోరారు. బుధవారం రుద్రవరం సమీపంలో అధిక వర్షాల వల్ల పడిపోయిన వరి పంటను పరిశీలించారు. అనంతరం గురెడ్డి మాట్లాడుతూ మండలంలో సుమారు 1250 ఎకరాల్లో మొక్కజొన్న పంట చేతికి వచ్చే దిశలో అధిక వర్షాల వల్ల నేలకొరిగి, నీళ్లలో కంకులు తడిసిపోయి మొలకలు వచ్చాయని, అదేవిధంగా కళ్ళల్లో ఆరబోసుకున్న మొక్కజొన్నలు కూడా టార్పాలిన్ పట్టల కింద వేడెక్కి, రంగు మారిపోయి, మొలకెత్తినాయని, అలాగే కోత దశకు వచ్చిన వరి పూర్తిగా నేల వాడటం వల్ల అడ్డ దిగుబడి పూర్తిగా తగ్గిపోయే పరిస్థితి ఉన్నది. అందువల్ల మండల వ్యాప్తంగా వివిధ రకాల పంటలు వేసిన రైతులందరూ తీవ్రంగా నష్టపోతున్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వర్షాల వల్ల పంట నష్టం జరిగినా ప్రతి రైతుకు ఎకరాకు నష్టపరిహారంగా ఇవ్వాలని, పంటల బీమాను అమలు చేయాలని, అరకొర ఉన్న పంటను అమ్ముకోవడానికి ప్రభుత్వ కొనుగోలు కేంద్రం వెంటనే ఏర్పాటు చేసి, మద్దతు ధరలకు రైతుల వద్ద ఉన్న మొత్తం పంటను వెంటనే కొనుగోలు చేయాలని తద్వారా రైతాంగాన్ని ఆదుకోవాలనివారు డిమాండ్ చేశారు.

## నాణ్యత పత్తిని తీసుకువచ్చి సరైన ధరను పొందండి

### రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బత్తిన కుబేర్ నాథ్




**ఆదోని ప్రతినిధి,అక్టోబర్ 29,నంది న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రైతులను దృష్టిలో ఉంచుకొని సీసీఐ ద్వారా పత్తి కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బత్తిన కుబేర్నాథ్ అన్నారు. బుధవారం ఎన్ డి బి ఎల్ ఫ్యాక్టరీలో సి సి ఐ కొనుగోలు కేంద్రాన్ని మార్కెటింగ్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ యార్డ్ చైర్మన్ జింద శారద, సెక్రెటరీ గోవింద్, ఎన్ డి బి ఎల్ ఫ్యాక్టరీ అధినేత బత్తిన కుబేర్నాథ్ లు పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందరరేగా కుబేర్నాథ్ మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గం లో ఉన్న రైతులు పత్తి అమ్మకాలు తీసుకువచ్చే ప్రతి ఒక్క రైతు కూడా అధికారులు సూచించిన విధంగా నియమా, నిబంధనలు పాటించి ప్రతి ఒక్కరికి సహకరించాలని కోరారు. మీరు యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకున్న తర్వాతే పత్తిని ఫ్యాక్టరీకి తీసుకురావాలని పేర్కొన్నారు. రైతులు తీసుకువచ్చే పత్తిలో అధికారులు సూచించిన తేమ శాతం కంటే ఎక్కువగా ఉంటే కొనుగోలు చేయరని తెలిపారు. కావున ప్రతి ఒక్క రైతు కూడా దీనిని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్, డైరెక్టర్లు, సీసీఐ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## వరద ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే



**పాములపాడు అక్టోబర్ 29 (నంది పత్రిక):**-మొంథా తుఫాన్ ప్రభావంతో భవనాసి వాగు వరద ఉధృతితో పాములపాడు మండలంలోని, ఇస్కాల నందీశ్వర ఆలయం దగ్గర, చెలిమిల్లా రహదారిపై ప్రవహిస్తున్న ప్రాంతాలను నందికొట్కూరు నియోజవర్గ ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, పంచాయతీరాజ్ శాఖ డిఇ-హెచ్.ఈరన్న, మండల స్పెషల్ ఆఫీసర్ రాజు, ఎంపీడీవో ఎం.చంద్రశేఖర్, ఎస్సై- కే.సురేష్ బాబు, వెటర్నరీ డాక్టర్ పి.భాస్కర్, ఈ ఓ ఆర్ డి-ఎం.సులోచన, పి ఆర్ ఏఈ- బి.వి.యన్.రాఘవేంద్ర ప్రసాద్, పిఐయు ఇంజనీర్ లు- టి.ఏ. వహీద్ భాష, శ్రీదేవి, వెంకటరమణ, తదితరులు పరిశీలించడం జరిగింది. ఈ ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, నియోజకవర్గ మండల అధికారులు పాములపాడు, కొత్తపల్లి మండలాలను కలిపే మార్గాలు కంబాలపల్లె గ్రామం నుండి ఇస్కాల గ్రామానికి వెళ్లే మార్గంలో నందీశ్వరాలయం దగ్గర భవనాసి వాగు ఉధృతితో ఆలయము, పంట పొలాలు నీట మునిగి సముద్రంలో నీరు ప్రవహిస్తున్నది. దీని కారణంగా కే.సి. కెనాల్ వృధా నీరు తెలుగు గంగ మీద ఉన్న సూపర్ పాస్ వంతెన ద్వారా భవనాసి వాగుకు వెళ్ళేది, కానీ భవనాసి వరద నీరు రివర్స్ గా ప్రవహిస్తుండడంతో తెలుగు గంగ బ్రిడ్జి మీద, ఇతర ప్రాంతాల ద్వారా ప్రవహించి మొక్కజొన్న, వరి పంటలను ముంచేత్తడం జరిగింది. అదేవిధంగా పాములపాడు నుండి కొత్తపల్లి మండలానికి వెళ్లే చెలిమిల్ల రహదారిపై వరద నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షం కారణంగా భవనాసివాగు పోటెత్తి వరద నీరు ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో పాములపాడు కొత్తపల్లి మండలాలలోని దాదాపు 22 గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ భవనాసి వాగు ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న రహదారులు, పంట పొలాలు జలదిగ్బంధంలో మునిగిపోవడంతో పోలీస్, రెవెన్యూ, తదితర ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజలకు ఈ ప్రాంతాల గుండా వెళ్ళవద్దు అని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. మొత్తానికి గత ఆరు నెలలుగా కురుస్తున్న భారీ వర్షాల వలన రైతుల పంట పొలాలు నాశనమై, భారీ నష్టాన్ని మిగిల్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్కాల టిడిపి నాయకుడు మేకల.జాన్ బాబు, సమాజ సేవకుడు-కలబండి.అంకన్న, అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, పోలీస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వపరంగా ఆదుకుంటాము :జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా

**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 29 నంది పత్రిక** ఆళ్లగడ్డ నియోజకవర్గంలో తుఫాను కారణంగా నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమార్ గనియా హామీ ఇచ్చారు. బుధవారం ఆమె ఆళ్లగడ్డ మండలం కోట కందుకూరు, రుద్రవరం మండలం ఆలమూరు తదితర గ్రామాలలో అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందరరేగా ఆమె దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. మొక్కజొన్న రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా తుఫాను తీవ్రత కారణంగా భారీ వర్షపాతం నమోదైనట్లు తెలిపారు. నంద్యాల జిల్లాలో శ్రీశైలంలో అత్యధికంగా 26 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, ఆళ్లగడ్డ, నంద్యాల ప్రాంతాల్లో 10 సెంటీమీటర్ల పైగా వర్షపాతం నమోదైనట్లు తెలిపారు. నల్లమల అడవులలో భారీ వర్షం కురవడంతో అక్కడి నుండి కాలువల ద్వారా నీళ్లు దిగువ ప్రాంతంలోకి చేరడంతో వాగులు వంకలు పొంగి పరులుతున్నాయని తెలిపారు. జిల్లావ్యాప్తంగా అన్ని సహాయక చర్యలను కూడా ప్రభుత్వం చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేకంగా నంద్యాల జిల్లా గురించి అడిగి తెలుసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాజకుమారి తెలిపారు. ఆళ్లగడ్డ ప్రాంతంలో ప్రధానంగా రైతులు అత్యధిక విస్తీర?ంలో వరి పంటను సాగు చేయడం జరుగుతుందని.. కోతకు వచ్చే దశలో వరి పంట భారీ వర్షాలకు దెబ్బతినడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఐదు లక్షల మెట్రిక్ టన్నులు వడ్లను రైతులు పండించడం జరుగుతుందని తెలిపారు. నష్టపోయిన రైతులు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని ప్రభుత్వం వారికి అండగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ రాజకుమార్ గడియా హామీ ఇచ్చారు. రెవెన్యూ అధికారులు, సిబ్బంది గ్రామాలకు వెళ్లి నష్ట శాతాన్ని అంచనా వేస్తూ సర్వే నివేదికలు తయారు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి హరి గోపాల్ తాసిల్దారు జ్యోతి రత్నకుమారి ఎండిఓ నూర్జహాన్ బేగం, ఏవో కిషోర్ కుమార్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# నగరాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుదాం

**కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు ప్రభుత్వం సుముఖం**
**బి, సి క్యాంపుల్లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసేలా సిఎం చర్చిస్త**
**స్మార్ట్ సిటీ పనులకు సైతం వినియోగం**
**మెడికల్ కాలేజీ షాపులపై కోర్టు తీర్పు అమలు**
**నగరపాలక అధికారుల సమీక్షలో మంత్రి టీజీ భరత్**

కర్నూలు నంది పత్రిక.... కర్నూలు నగరాన్ని అన్ని విధాలా అభివ ృద్ధి చేస్తూ, అగ్రగామిగా నిలుపుతామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. బుధవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సంస్థ సమావేశ భవనంలో కమిషనర్ పి. విశ్వనాథ్‌తో కలిసి అన్ని విభాగాల అధికారులు, అమినిటీస్ కార్యదర్శులు, కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ముందుగా నగరంలో రూ.12.62 కోట్లతో జరుగుతున్న 62 అభివ ృద్ధి పనులపై కాంట్రాక్టర్ల వారీగా సమీక్ష నిర్వహించారు. జాప్యం జరుగుతున్న పనులపై మంత్రి అసంత ృప్తి వ్యక్తం చేశారు. ఆలస్యం చేసే కాంట్రాక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందరరేగా మంత్రి భరత్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కర్నూలుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, ప్రగతిలో ముఖ్య స్థానాన్ని ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు సుముఖంగా ఉందని, దీన్ని నగర శివార్లలో కాకుండా బి, సి క్యాంపుల్లో ఏర్పాటు చేసే అంశంపై ఇటీవల విదేశీ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించినట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి సైతం దీనిపై సానుకూలంగా ఉన్నారని తెలిపారు. 160 ఎకరాలకు పైగా భూమి ఉందని, ఎకరా 100 కోట్ల వరకు విలువ ఉందని, దీన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటామన్నారు. వాటిలోనే స్మార్ట్ సిటీ ప్రాజెక్టులకు స్థలం కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. బుధవారపేట మెడికల్ కాలేజీ మలుపు వద్ద ఉన్న షాపుల అంశం న్యాయస్థానం ఇచ్చిన తీర్పు మేరకు నడుచుకుంటామని తెలిపారు. అనంతరం రహదారుల విస్తరణ, పారిశుద్ధ్యం, టిడ్కో గ ృహాలు, గత సమావేశాల్లో



తీసుకున్న నిర?యాల అమలు పురోగతి తదితర అంశాలపై నగరపాలక అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క ృష?, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ఇన్‌చార్జ్ ఎస్ఇ శేషసాయి, ఆర్ఓలు జునైద్, స్వర?లత, వాజిద్, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, ఎంఈ మనోహర్ రెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష తదితరులు పాల్గొన్నారు.

## స్టేడియం రోడ్డులో ఈట్ స్ట్రీట్ ఏర్పాటుకు లక్కీ డ్రా

**39 స్టాల్స్ వ్యాపారులకు కేటాయింపు**
**60 స్టాల్స్ ఏర్పాటుకు ప్రణాళిక**
**700 అడుగుల వెడల్పు రహదారిపై నిర్వహణ**



కర్నూలు నంది పత్రిక..... కర్నూలు నగరంలోని స్టేడియం రోడ్డులో ప్రజల సౌకర్యార్థం ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేయనున్నట్లు నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. దీనికి సంబంధించి స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సంస్థ సమావేశ భవనంలో లక్కి డ్రా నిర్వహించారు. 60 షాపుల నిర్వహణకు ప్రణాళికలో రూపొందించారు. అందులో 39 షాపులను లక్కీ డ్రా ద్వారా కేటాయించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర అభివ ృద్ధిలో భాగంగా ప్రజల విహారానికి, చిన్న వ్యాపారులకు ఉపాధి అవకాశాల కల్పనకు ఈట్ స్ట్రీట్ కీలకంగా నిలుస్తుందని చెప్పారు. 700 అడుగుల వెడల్పు రహదారిపై ఈట్ స్ట్రీట్‌ను ఏర్పాటు చేస్తూ, ఒక్కో స్టాల్‌ను 120 అడుగుల విస్తీర?ంలో ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. వ్యాపారులకు పారదర్శకంగా షాపులు కేటాయించేందుకు ఈ విధానాన్ని అనుసరించినట్లు తెలిపారు. ఈట్ స్ట్రీట్ పూర్తి స్థాయిలో అభివ ృద్ధి చెందితే నగర సౌందర్యం మరింత పెరుగుతుందని, పౌరులు మరియు పర్యాటకులు ఆకర్షితులవుతారని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క ృష?, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ మనోహర్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, సూపరింటెండెంట్ సుబ్బన్న, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సిఎంఎం భాస్కర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అధిక వర్షాల వలన వరి మరియు మొక్కజొన్న పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.

**వ్యవసాయాధికారి సుధాకర్.**



సిరివెళ్ల(నంది పత్రిక) మండలంలో గత రెండు రోజుల నుండి కురుస్తున్న మోంథి తుఫాను వలన నంద్యాల జిల్లాలోని ఆళ్లగడ్డ అగ్రికల్చర్ డివిజన్ పరిధిలో వివిధ పంటలపై ప్రభావం ప్రధానంగా అధిక వర్షాల వలన వరి మరియు మొక్కజొన్న పంటలలోచూపుతుందని,మండల వ్యవసాయ అధికారి సుధాకర్ అన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా అధిక వర్షాల వలన వరి మరియు మొక్కజొన్న పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు కలిగే నష్టాన్ని కొంతవరకు తగ్గించేందుకు వీలవుతుందని అన్నారు. నష్టాలను తగ్గించేందుకు పలు సూచనలు, సలహాలు తెలియజేశారు.వరి పొలాల్లోని నీటిని అంతర్గత కాలువల ద్వారా తగ్గించాలన్నారు. గింజ రంగు మారకుండా మాగుడు తెగుళ్ల నివారణకు ఎకరానికి 200 మిల్లీ లీటర్ల ప్రో పికోనజోల్ నుపిచ్చి కారి చేయాలని తెలిపారు. నిలిచిన లేదా పడిపోయిన పంటలో కంకిలో మొలకలు కనబడితే అయిదు శాతం ఉప్పు ద్రావణం ( 50 గ్రాముల స్పటిక ఉప్పు ను ఒక లీటర్ నీటికి చొప్పున) పిచికారీ చేయాలి అని అన్నారు.మొక్కజొన్నకు. కోత సమయంలో మొక్కజొన్న కండెలను తొక్కలతో కోయడం వలన వర్షపు నీరు కండలపై నేరుగా తగలకుండా ఉండి గింజలు కూళ్ళిపోకుండా కాపాడ వచ్చిందని తెలిపారు. వర్షాలు తగ్గిన తర్వాత తడిసిన కండెలను గచ్చు లేదా టార్పలిన్ పై పల్చగా పేర్చి ఎండలో బాగా ఆరబెట్టి సాధ్యమైనంత త్వరగా నూర్పిడి చేపట్టాలన్నారు. తడి కండెలపై టార్పారిక్ లేదా ప్లాస్టిక్ కవర్లు కప్పకూడదు, గాలి సులభంగా తగిలే ప్రదేశంలో ఆరబెట్టాలి అని తెలిపారు. అవసరాన్ని బట్టి తడిసిన కండలపై సుమారు ఐదు శాతం మెత్తటి ఉప్పును పల్చగా చల్ల. క్రింద మీద బాగా కలపడం ద్వారా మొలక రావడం కొంత వరకు నివారించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ నంద్యాల వ్యవసాయ పరిశోధన స్థానం వారు సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎం జాన్సన్, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె అశోక్ కుమార్, శాస్త్రవేత్తలు డాక్టర్ కె మోహన్ విష?వర్ధన్, డాక్టర్ ఎంశివరామ క ృష? వ్యవసాయ అధికారులు, సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రవరం మండలంలో భారీ వర్షం.

**పొంగి ప్రవహించిన వాగులు వంకలు.**
**నిలిచిన రాకపోకలు.**
**దెబ్బతిన్న వరి మొక్కజొన్న జొన్న పంటలు.**





రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 29 (నంది పత్రిక): తుపాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగి ప్రవహించాయి. దీంతో గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వరి మొక్కజొన్న, జొన్న పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయి. మండలంలో దాదాపు 10 సెంటీమీటర్లు వర్షపాతం నమోదు కావడంతో వాగులు వంకలు పొంగి ప్రవహించాయి. పంట పొలాలలో నీరు నిలిచి పంటలు దెబ్బతిన్నాయి. పేరూరు, చిలకలూరు, ఎర్రగుడిదిన్నె గ్రామాల సమీపంలో వక్కిలేరు వాగు ఉధ ృతంగా పొంగి ప్రవహించడంతో పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే సిరివెళ్ల రుద్రవరం గ్రామాల మధ్య వాగులు పొంగి ప్రవహించడంతో నంద్యాల రుద్రవరం కు పూర్తిగా రాకపోకలు నిలిచాయి. భారీ వర్షాల కారణంగా ఆలమూరు గ్రామ సమీపంలో వాగు పొంగి ప్రవహిస్తూ ఉండడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడడంతో ఎంపీడీవో భాగ్యలక్ష్మి ఆదేశాల మేరకు కార్యదర్శి పాములేటి ట్రాక్టర్ సహాయంతో ప్రయాణికులను వాగును దాటించారు. అలాగే ముత్తలూరు చిలకలూరు తదితర గ్రామాలలో మట్టి మిద్దెలు దెబ్బతినడంతో అందులో నివసిస్తున్న వారిని పునరావస కేంద్రాలకు తరలించినట్లు తాసిల్దార్ ధోని ఆర్రొడే తెలిపారు. గ్రామాలలో త్రాగునీరు పారిశుద్ధ్యం లోపించకుండా ఎప్పటికప్పుడు పనులు చేపట్టాలని ఎంపీడీవో భాగ్యలక్ష్మి కార్యదర్శులను ఆదేశించారు. చిలక లూరు గ్రామంలో మట్టిమిద్దే లో నివసించే వారిని స్థానిక ప్రాథమిక పాఠశాలలో పునరావసం కల్పించారు. వీరికి భోజన వసతులను టిడిపి నాయకుడు ముళ్ళ రజాక్ కల్పించారు. చిలకలూరు పేరూరు గ్రామ సమీపాలలో గత 10 రోజుల క్రితం సాగుచేసిన జొన్న వర్షపు నీరు చేరి జొన్న పూర్తిగా దెబ్బతినింది. ఉధ ృతంగా ప్రవహిస్తున్న వాగుల దగ్గర ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేసి అక్కడ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎస్సై మహమ్మద్ రఫీ వాగు వంకల ఉధ ృతిని గమనిస్తూ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరిస్తూ తమ సిబ్బందితో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సహాయక చర్యలు చేపట్టారు.





## వెలుగోడులో జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**వాటర్ లాగింగ్ నివారణకు చర్యలు..**



వెలుగోడు అక్టోబర్ 29 (నంది పత్రిక): వెలుగోడు గ్రామపంచాయతీలోని ఆత్మకూరు మెయిన్ రోడ్డులో ఏర్పడిన వాటర్ లాగింగ్ ప్రాంతాలను జాయింట్ కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా తక్షణమే నీటి నిల్వలను తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ఆదేశాల మేరకు, ఆత్మకూరు రోడ్డులో జెసిబి సహాయంతో నీటిని డ్రైన్‌లోకి మళ్లించే చర్యలు చేపట్టబడ్డాయి. మండలంలోని ఇతర ప్రాంతాల్లో కూడా రహదారులపై అధికంగా నీరు ప్రవహిస్తున్న వంతెనలు, మార్గాల వద్ద తలార్లు, సచివాలయ సిబ్బంది మరియు పోలీసు సిబ్బందితో పికెటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలను అప్రమత్తంగా ఉంచుతూ, రహదారులపై రాకపోకలు సురక్షితంగా సాగేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, ఎమ్మార్వో శ్రీనివాసులు గౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లి నరేంద్ర, హీర నాయక్, అన్నారపు శేషిరెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ మోమీన్ రసూల్, క్లస్టర్ ఇంచార్జ ఖలీల్ ఖాన్, నాగేశ్వరరావు, ఉన్నారు.అలాగే వెలుగోడు పట్టణంలోని, జగన్ కాలనీ నందు, తుఫాన్ కారణంగా,అధిక, వర్షం కురవడం వల్ల, ఆదివాసీల ఇండ్లలో నీరు చేరడం వల్ల, ఆదివాసులకు, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన, టిడిపి నాయకులు, టిడిపి టౌన్ ప్రెసెంట్ , మోమిన్ రసూల్, క్లస్టర్ ఇంచార్జ ఖలీల్ ఖాన్, రఫీ, ఇంతియాజ్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మహానంది మండలంలో ముంచిన మొంథా తుఫాన్

**పొంగిన వాగులు వంకలు...**
**నేలకొరిగిన వరి పంటలు...**
**లోతట్టు ప్రాంతాల్లో పోటెత్తిన వర్షపు నీరు**
**మహానంది నంద్యాలకు రాకపోకలు బంద్**
**ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు,ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి**





మహానంది, అక్టోబర్ 29 (నంది పత్రిక):- మహానంది మండలంలో మొంథా తుఫాన్ తీవ్ర ప్రభావం చూపింది.గత 2 రోజుల నుండి కురుస్తున్న వర్షానికి పలు గ్రామాలలో కాలనీలు నీట మునిగిపోగా చేతికి వచ్చిన వరి పంట నేల మట్టమైంది.నల్లమల అడవి నుండి పాలేరు వాగు ఉధ ృతంగా ప్రవహించడంతో నంద్యాల మహానంది పుణ్యక్షేత్రానికి వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.మహానంది మండలంలోని ఎంసీ ఫారం వద్ద పాలేరు వాగు,బుక్కాపురం వద్ద అలుగులు, బొల్లవరం వద్ద,నందిపల్లి వద్ద బ్రిడ్జి పైనుండి వరద నీరు పోటెత్తి ప్రవహించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గాజులపల్లి రైల్వేస్టేషన్ గ్రామంలో చెంచుకాలనిలో గిరిజనుల ఇళ్లలోకి వరద నీరు చేరడంతో గిరిజనులు ఇబ్బంది పడ్డారు.అగ్రికల్చర్ కాలేజీలోకి,ఇళ్లలోకి పాలేరు వాగు నీరు చేరడంతో ఆవులు,ప్రజలు,విద్యార్థులు,ఇబ్బందులు ఎదుర్కొన్నారు.రాత్రి నుండి కంటిమీద కునుకులేకుండా ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ గడిపారు.మహానంది తహశీల్దార్ రమాదేవి,ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి,ఎంపీడీవో మహబూబ్ దౌలా,గ్రామస్థాయి అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తూ వారికి కావాలసిన ఏర్పాట్లను చేశారు.మహానంది ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి మండలంలో రాత్రి పగలు తేడా లేకుండా గత రెండు రోజుల నుంచి ఎప్పటికప్పుడు పరిస్థితులను పరిశీలించి పోలీస్ సిబ్బందిని అప్రమత్తం చేశారు.నందిపల్లి వద్ద బ్రిడ్జి వద్ద కొండనుండి వచ్చి అడ్డుగా నిలిచిన పెద్ద పెద్ద మొద్దులను సకాలంలో స్పందించి గ్రామ సర్పంచ్,తెలుగుదేశం పార్టీ నాయకులు మహేశ్వర రెడ్డి జేసిబి ద్వారా తొలగించారు.బుక్కాపురం వద్ద నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా మహానంది మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కంచర్ల శివశంకర్ చౌదరి సహకారంతో కానిస్టేబుల్ చంద్రశేఖర్ ట్రాక్టర్ ను వాగుకు అడ్డుగా నిలిపారు.దీనితో కొంతమేరా ప్రమాదం తప్పింది.నల్లమల అడవి నుండి వచ్చే వరదనీటితో పంటపొలాలు పూర్తిగా నీట మునిగాయి.దీనితో రైతులు తీవ్రంగా నష్టపోయారు.ప్రభుత్వం త్వరగా రైతులను,వరద బాధితులను ఆదుకోవాలని కోరుతున్నారు.



## అబ్బీపురంలో వాదోపవాదాలు వాయిదా పడిన వన సంరక్షణ సమితి ఎన్నికలు



మహానంది అక్టోబర్ 29 (నంది పత్రిక):- మహానంది మండలం అబ్బీపురం గ్రామంలో అటవీ శాఖ అధికారులు నిర్వహించిన వన సంరక్షణ సమితి ఎన్నికలలో సల్ప ఉద్రిక్తత నెలకొంది. అబ్బీపురం గ్రామ సచివాలయంలో వన సంరక్షణ కమిటీకి ఎన్నికలు ఫారెస్ట్ అధికారులు నిర్వహించారు. వన సంరక్షణ సమితి అధ్యక్షులకు గ్రామానికి చెందిన ముగ్గురు అభ్యర్థులు పోటీ పడ్డారు. ఓటింగ్ ప్రక్రియలో మధ్యవర్తుల నడుమ చిరు వాదోపవాదాలు జరగడంతో వన సంరక్షణ సమితి ఎన్నికలు నిలిపివేసినట్లు డీఆర్వో హైమావతి తెలిపారు. ఎన్నికలు నిలిపివేయడంతో వివాదం సద్దుమణిగింది. ఉన్నతాధికారులు ద ృష్టికి తీసుకెళ్లి ఎన్నికలు తేదీని మరల ప్రకటిస్తామని డీఆర్వో తెలిపారు.

## వర్షం తాకిడికి ప్రెస్ క్లబ్ కార్యాలయం అతలాకుతలమైంది



కర్నూలు నంది పత్రిక .... ఓవైపు మరమ్మత్తులు జరుగుతున్న తరుణంలో ఇంకోవైపు వర్షాలు తాకిడికి ఇక్కట్లు తప్పడం లేదు. అయినా కూడా ఎప్పటికప్పుడు స్పందిస్తూ ముందుకు సాగుతున్న మరోసారి మందా తుఫాన్ కారణంగా భారీగా వర్షపు నీరు కార్యాలయంలోకి చేరుకున్నాయి. ఇటీవల కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు క్వార్టర్ ఆరో నంబరు లో ఉన్న విద్యుత్ సరఫరా చేసే పైప్ లైన్లను విద్యుత్ కనెక్షన్లను ధ్వంసం చేశారు. పోటు మీద పోటుపడుతున్న ఆత్మస్థైర్యంతో ముందడుగు వేస్తూ వర్షపు నీటిని తొలగించే ప్రయత్నం చేయడం జరిగింది. ప్రెస్ క్లబ్ కార్యాలయం సమీపంలో ఉన్న ప్రధాన రోడ్డు నుండి వర్షపు నీరు నేరుగా ఐదో నెంబర్ లో ఉన్న ప్రెస్ క్లబ్ కార్యాలయంలోకి నీరు చేరుకుంటున్నాయి. డ్రైనేజ్ వ్యవస్థ లేదు. దీనిపై మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు లేఖ కూడా రాయడం జరిగింది. చూడాలి మరి . మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక చొరవ తీసుకోకపోవడంతో చాలామంది ఉద్యోగులు క్వార్టర్స్ లో ఉండకుండా వేరే ప్రాంతానికి తరలిపోతున్నారు. అనడానికి నిదర్శనం .ఇట్లు మీ కొత్తూరు సత్యనారాయణ గుప్తా అధ్యక్షులు ప్రెస్ క్లబ్ కర్నూల్

## లోతట్టు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అధికారులు:

**మండల రెవెన్యూ అధికారి విజయ శ్రీ**
**ఈవో అశ్విని కుమార్:**



శిరివెళ్ళ:- (నంది పత్రిక) సిరివెళ్ల మండల పరిధిలోనిఎర్రగుంట్ల గ్రామం ఎస్సీ కాలనీ, బీసీ కాలనీలో గత రెండు రోజులు నుండి మొంథా తుఫాన్ వలన లోతట్టు ప్రాంతాల పరిశీలించారు. నీళ్లు బయటకు వెళ్లేందుకు జెసిపి సహాయంతో ఏర్పాట్లు చేశారు. మరియు విద్యుత్ శాఖకు అంతరాయం కలిగించే చెట్లను తొలగించారు. ఈ కార్యక్ర మంలో గ్రామ టిడిపి సీనియర్ నాయకుడు ఎంపిటిసి కమతం జయరాం రెడ్డి, ఈవో అశ్విన్ కుమార్, గ్రామ రెవెన్యూ అధికారులు, సచివాలయం సిబ్బంది, మరియు శీలం లక్ష్మీప్రసాద్, కమతం సుబ్బారెడ్డి, గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఎంపీ బస్తిపాటి నాగరాజు తో సమావేశమైన బీసీ సంక్షేమ శాఖ అధికారి ప్రసూన



కర్నూలు నంది పత్రిక.... కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజుతో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ప్రసూన సమావేశమయ్యారు...కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలోని ఎంపీ నివాసంలో ఆయన తో సమావేశమైన ఆమె, జిల్లాలోని పలు బీసీ సంక్షేమ హాస్టల్స్ భవనాల మరమ్మత్తులు, మౌలిక సదుపాయాల కోసం ఎంపీ నిధుల నుంచి నిధులు కేటాయించాలని కోరింది...ఈ సందరరేగా ఎంపీ భవనాల మరమ్మత్తులకు తన ఎంపీ నిధులను కేటాయిస్తానని తెలిపారు...అనంతరం ఎంపీ మాట్లాడుతూ బీసీ సంక్షేమ హాస్టల్స్ అభివ ృద్ధికి తన ఎంపీ నిధుల నుంచి రూ.కోటి కేటాయించి పలు హాస్టల్స్ లో భవనాల మరమ్మత్తులు, నూతన టాయిలెట్స్, షెడ్ల ను నిర్మించడం జరిగిందన్నారు... జిల్లాలో ని అన్ని బీసీ వసతి గ ృహాలను అభివ ృద్ధి పరిచేందుకు తన వంతు క ృషి చేస్తానని తెలిపారు...

## వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో అగ్నిప్రమాదం



ఎమ్మిగనూరు అక్టోబర్ 29,(నందిపత్రిక): ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో గోనె సంచుల దుకాణంలో అగ్ని ప్రమాదం జరిగింది. విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు భాస్కర్ల చంద్రశేఖర్,వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య లు ప్రమాద ఘటన స్థానానికి చేరుకొని అగ్ని మాపక సిబ్బందికి సమాచార అందించి మంటలు అదుపులోకి తీసుకోచ్చారు.మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి కూడా సంఘటన జరిగిన ప్రదేశం వద్దకు చేరుకొని చర్యలు చేపట్టారు. వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ జి చంద్రమౌళి మాట్లాడుతూ గోనె సంచులు మార్కెట్లో అగ్ని ప్రమాదానికి గురి కావడం వలన వ్యాపారస్తులకు సుమారు మూడు లక్షల దాకా నష్టం జరిగిందని తెలిపారు. ఇటువంటి పునావ ృతం కాకుండా వ్యాపారస్తులు తగు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు.

# ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటాం

## నందిపల్లె ముంపు ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్ రాజకుమారి





**మహానంది అక్టోబర్ 29 (నంది పత్రిక):-** మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటామని నంద్యాల జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు.మహానంది మండలంలోని నందిపల్లె గ్రామంలో కలెక్టర్ బుధవారం పర్యటించారు.ఈ సందరరేగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పంటలు నష్టపోయిన రైతులతో పాటు జిల్లాలోని వివిధ గ్రామాల్లో నివసిస్తున్న ప్రజల నివాస ప్రాంతాల్లోకి వరద నీరు ప్రవేశించిన ద ృష్ట్యా వారి వివరాలు స్థానిక రెవెన్యూ ,పోలీస్, వ్యవసాయ శాఖ సమగ్ర, పారదర్శక విచారణ జరిపించి అర్హులైన వారందరికీ ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయ సహకారాలు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఆస్తి పంట నష్టం వివరాలను స్థానిక అధికారులు నివేదిక రూపంలో వెంటనే అందజేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు.త్రాగునీరు పారిశుద్యం తదితర అంశాలపై అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.తుఫాను ప్రభావంతో గ్రామాల్లో పారిశుధ్య ,ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.గాజులపల్లె రైల్వే స్టేషన్లో నివసిస్తున్న చెంచు కాలనీ వాసులకు అల్పాహారం,భోజనం, దీంతో పాటు నంది పల్లె గ్రామంలో వరద ప్రభావిత ప్రాంతంలోని కాలనీవాసులకు భోజన సౌకర్యాన్ని దాతలు మరియు రెవెన్యూ సహాయ సహకారాలతో కల్పించినట్లు మండల తహాశీల్దార్ రమాదేవి పేర్కొన్నారు.కలెక్టర్ పర్యటనలో భాగంగా కేసీ కెనాల్ అభివ ృద్ధి ప్రాజెక్టు చైర్మన్ రామలింగారెడ్డి ఎంపీడీవో మహబూబ్ దౌల,మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి,మండల వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర్ రెడ్డి,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళన వద్దు ఆదుకుంటాము

## ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి



**మహానంది,అక్టోబర్ 29 (నంది పత్రిక):-** ప్రజలు ఆందోళన చెందాలసిన అవసరం లేదని అన్నివిధాలుగా ఆదుకుంటామని శ్రీశైల నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు.మహానంది మండల పరిధిలోని నందిపల్లి గ్రామంలో తుఫాన్ ప్రభావంతో నీట మునిగిన కాలనీలు పరిశీలించారు.అందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఆయన వెంట కేసి కెనాల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బన్నూరు రామలింగారెడ్డి,మహానంది మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బుడ్డారెడ్డి శ్రీనివాసరెడ్డి,తాలుకా ఇన్స్పెక్టర్ శ్రీనివాస రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మస్తాన్ రావు



**మహానంది,అక్టోబర్ 29 (నంది పత్రిక):-** పదిరూపాయలు సంపాస్దించుకునే ఈ రోజుల్లో ఒక్కరు కూడా ఆకలితో అలమటించకూడదనే తపనతో అందరి ఆకలి తీర్చి మనసున్న మస్తాన్ రావు అని నిరూపించుకున్నారు.మహానంది మండలం, గాజులపల్లి రైల్వేస్టేషన్ వద్ద మరకత లింగేశ్వర స్వామి ఆలయం నిర్మించారు.ఇక్కడ నిత్యం హల్పాహారం, మధ్యాహ్నం,రాత్రి భోజనాలు ఏర్పాటు చేస్తుంటారు. మొంథా తుఫాన్ కారణంగా చెంచుకాలని లోకి నిరూరావడంతో గిరిజనులు ఆకలితో ఇబ్బందులు పడుతుండటంతో విషయం తెలుసుకున్న మరకత లింగేశ్వర స్వామి ఆలయ నిర్వాహకులు కనుమర్ల మస్తాన్ రావు,సర్పంచ్ అస్లాం బాషాలు హల్పాహారం తోపాటు,బోజనాలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ రమాదేవి,ఎంపీడీవో మహబూబ్ దౌలా తదితరులు పాల్గొన్నారు.

# మండలంలోని గ్రామాలలో తుఫాన్ ప్రభావాన్ని పర్యవేక్షించిన అధికారులు




**ఆళ్లగడ్డ ప్రతినిధిఅక్టోబర్ 29, నంది పత్రిక** ఆళ్లగడ్డ మండల పరిధి గ్రామాలలో తుఫాన్ ప్రభావాన్ని బుధవారం మండల ప్రత్యేక అధికారి హరి గోపాల్, మండల తహసీల్దార్ జ్యోతి రత్నకుమారి, ఎంపీడీఓ నూర్జహాన్ లు పర్యవేక్షించారు. కోటకందుకూరు, నల్లగట్ల, బతలూరు తుఫాన్ ప్రభావం వలన వాగులుపొంగి రోడ్డుపై రావడం తో అటువైపు ఎవరు వెళ్ళకుండా చర్యలు చేపట్టారు. అలాగే అంబేద్కర్ రెసిడెన్ స్కూల్లో వాటర్ వెనుక వైపు నుంచి వస్తుండడం తో పిల్లలను అక్కడి నుంచి షిఫ్ట్ చేసేవిధంగా చర్యలు చేపట్టారు. అలాగే జమ్ముల దిన్నేలో వాగు నీళ్లు వస్తున్నాయనీ అటు వైపు ఎవరిని వేళ్ళకుండా ప్రమాద సూచికగా కంప చెట్లు పెట్టించారు. అనంతరం వారు తుఫాన్ ప్రభావంతో వర్షపు నీరు అధికంగా వస్తున్నందువలన రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే పురాతన ఇళ్లలో నివసించరాదని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, వి ఆర్ ఒ లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుకి కోనసీమ తుఫాన్ పరిస్థితులపై మంత్రి అచ్చెన్నాయుడు వివరాలు



**విజయవాడ చీఫ్ బ్యూరో అక్టోబర్ 29 నంది పత్రిక** రాష్ట్ర వ్యవసాయ, సహకార, ఉద్యాన మరియు మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతమైన డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పరిస్థితులపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి సమగ్రంగా వివరించారు. మంత్రి అచ్చెన్నాయుడు జిల్లా వ్యాప్తంగా పర్యటించి, తుఫాన్ ప్రభావాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. గాలులు, వర్షాల కారణంగా కొన్నిచోట్ల విద్యుత్ సరఫరా అంతరాయం, చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిన విషయాలను ముఖ్యమంత్రి కి నివేదించారు. రైతుల పంటల నష్టం, రహదారి రవాణా అంతరాయం, పల్లె ప్రాంతాల్లో గ ృహాల దెబ్బతినిపరిస్థితులను వివరించారు. తుఫాన్ సమయంలో జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకోవడంపై మంత్రి సంత ృప్తి వ్యక్తం చేశారు. విద్యుత్, రవాణా, త్రాగునీటి పునరుద్ధరణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని, అవసరమైన అన్ని వనరులు సమకూర్చినట్లు వివరించారు. ముఖ్యమంత్రి తుఫాన్ ప్రభావిత ప్రాంతాలపై ఎప్పటికప్పుడు సమీక్ష కొనసాగించాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో వేగం చూపాలని ఆదేశించారు. రైతులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వ యంత్రాంగం సమగ్రంగా పని చేస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.



# మొంథా.తుపాను ప్రభావం తో భారీ వర్షాలు

**- ములుగు జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు..**

**- రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి కలెక్టర్ దివాకర.టి ఎస్.**



**ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 29 ( నంది పత్రిక)** ములుగు జిల్లాలో తుపాను ప్రభావంతో మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు పలుచోట్ల తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు నమోదయ్యాయి. తెలంగాణ డెవలప్మెంట్ ప్లానింగ్ సొసైటీ విడుదల చేసిన వివరాల ప్రకారం ములుగు జిల్లాలో అత్యధిక వర్షపాతం తాడ్వాయి మండలంలో నమోదైంది. తాడ్వాయి మండలం కేంద్రంలో 13.0 మి.మీ, తాడువాయి హట్స్ 11.8 మి.మీ, మేడారం వద్ద 7.3 మి.మీ వర్షపాతం నమోదైంది.గోవిందరావుపేట మండలం %--% 2.3 మి.మీ వర్షం కురిసింది.వెంకటాపురంమండలం %--% అలుబాక వద్ద 1.0 మి.మీ. వెంకటాపురం వద్ద 0.8 మి.మీ వర్షం పడింది. ములుగు, వాజేడ్ మండలాలు %--% 1.0 మి.మీ వర్షపాతం నమోదైంది.మంగపేట మండలం %--% 0.5 మి.మీ వర్షం కురిసింది.మొత్తం జిల్లాలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు.

**కలెక్టర్ దివాకర జిల్లా అధికారులతో సమీక్ష** వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ దివాకర బుధవారం వీడియో కానారేన్స్ నిర్వహించి, తుపాను ప్రభావం వల్ల రానున్న రెండు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులను అప్రమత్తం చేశారు. రైతులు నష్టపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. పంట కోతలను తాత్కాలికంగా నిలిపివేయాలని, ఆరబెట్టిన ధాన్యాన్ని రక్షించేందుకు టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, మార్కెట్ యార్డుల్లో, కొనుగోలు కేంద్రాల్లో వర్షం వల్ల ధాన్యం తడవకుండా వెంటనే మిల్లులకు తరలించాలనీ ఆదేశించారు. నీటిపారుదల శాఖ అధికారులు తమ పరిధిలోని చెరువులు, కాలువలు, కాజ్వేలు నిరంతరంపర్యవేక్షించాలన్నారు. వరద ప్రవాహం ఉన్న ప్రాంతాల్లో ప్రజల రాకపోకలను నిషేధించాలని, శిథిల భవనాలు, లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న వారిని ముందుగానే సురక్షిత ప్రదేశాలకు తరలించాలన్నారు.

**కంట్రోల్ రూమ్ ఏర్పాటు** వర్షాల కారణంగా అత్యవసర సహాయం కోసం జిల్లా కలెక్టరేట్లో టోల్ ఫ్రీ నంబర్ 1800-425-7109 వద్ద 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. వర్షం, వరదలతో సంబంధిత సమస్యలు వచ్చిన వెంటనే ప్రజలు ఈ నంబర్కి కాల్ చేయవచ్చని చెప్పారు. వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్నందున, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు అవసరమైన మందులు, బ ృందాలను సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ దివాకర సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు ఎక్కడా పెద్దగా నష్టం జరగలేదని, అయితే వచ్చే 48 గంటలు కీలకమని కలెక్టర్ తెలిపారు.అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండి, ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే ఏ ఇబ్బందీ రాదని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు.

# రాష్టానికి సీఎం చంద్రబాబు నాయకత్వం దేవుడు ఇచ్చిన వరం

## సీఎం చంద్రబాబు ముందుచూపుతోనే మోంథా తుఫాన్ బారిన పడకుండా పెద్ద నష్టాన్ని ఆపగలిగాం



**అంతర్వేది చీఫ్ బ్యూరో అక్టోబర్ 29 నంది పత్రిక** రాష్ట్రానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం దేవుడు ఇచ్చిన వరమని మంత్రి అచ్చెన్నాయుడు గారు అన్నారు. అంతర్వేది పుణ్యక్షేత్రంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామివారిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దర్శించుకున్నారు. సీఎం చంద్రబాబు దూరద ృష్టి, ముందుచూపు వల్లే మోంథా తుఫాన్ బారిన పడకుండా పెద్ద నష్టాన్ని నివారించగలిగామని పేర్కొన్నారు. ముందుగానే అన్ని విభాగాలను అప్రమత్తం చేయడం, సమన్వయ చర్యలు చేపట్టడం వల్లే ప్రజల ప్రాణాలు కాపాడబడ్డాయని తెలిపారు. ప్రజల ప్రాణాలు కంటే ముఖ్యమైనది ఏదీ లేదు. ఈ తుఫాన్లో దేవుడి దయతో, సీఎం చంద్రబాబు జాగ్రత్తలతో రాష్ట్రం పెద్ద విపత్తు నుండి బయటపడింది అని మంత్రి తెలిపారు. మోంథా తుఫాన్ నేపథ్యంలో రాష్ట్ర ప్రజల భద్రత కోసం పగలు రాత్రి తేడా లేకుండా ప్రభుత్వం క ృషి చేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలు సురక్షితంగా ఉండడం దైవానుగ్రహం అని తెలిపారు. రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని, పంటలకు నష్టం కలగకుండా తక్షణ సాయంతో ముందుకు వస్తామని మంత్రి వెల్లడించారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్, రవాణా, పంట నష్టాల పునరుద్ధరణపై అధికారులు నిరంతరం క ృషి చేస్తున్నారని వివరించారు. రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుంది. ప్రభుత్వం రైతు కోసం, ప్రజల కోసం ఉందనే నమ్మకం ప్రజల హ ృదయాల్లో నిలవాలి. దేవుడి దయ, ప్రభుత్వ ద ృఢ సంకల్పం కలిస్తే ఏ విపత్తునైనా తట్టుకోగలం అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఈ సందరరేగా ఆలయ అర్చకులు మంత్రికి పూర?కుంభంతో ఘనస్వాగతం పలికారు, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస చర్యలను పర్యవేక్షించిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

## పల్లెపాలెం గ్రామంలో పునరావాస కేంద్రాన్ని సందర్శించి బాధితులకు దుప్పట్లు, మందులు పంపిణీ

**కోనసీమ,చీఫ్ బ్యూరో అక్టోబర్ 29:నంది పత్రిక** మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల పునరావాస చర్యలను పరిశీలించడానికి రాష్ట్ర వ్యవసాయ, సహకార, ఉద్యాన మరియు మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఈ రోజు కోనసీమ జిల్లాలోని అంతర్వేది మండలంలోని పల్లెపాలెం గ్రామాన్ని సందర్శించారు. తుఫాన్ సమయంలో గాలివానలు, అధిక వర్షాల ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొన్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉందని మంత్రి తెలిపారు. పల్లెపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని మంత్రి ప్రత్యక్షంగా పరిశీలించి, అక్కడ ఉన్న బాధితులతో మాట్లాడి వారి అవసరాలు, సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందరరేగా మంత్రి బాధితులకు దుప్పట్లు, మందులు, అవసరమైన నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్, తాగునీరు, వైద్య సేవలు త్వరితగతిన పునరుద్ధరించేందుకు అధికారులు క ృషి చేయాలని ఆయన ఆదేశించారు. తరువాత మంత్రి అచ్చెన్నాయుడు గోదావరి నది సముద్ర సంగమ స్థలమైన అంతర్వేది వద్ద తుఫాన్ ప్రభావాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. గోదావరి ప్రవాహం మరియు సముద్ర అలల పరిస్థితిని తెలుసుకుంటూ, స్థానిక మత్స్యకార కుటుంబాలతో మాట్లాడి వారి భద్రతపై ప్రత్యేక ద ృష్టి పెట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజల భద్రతే ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యత. ఎటువంటి పరిస్థితుల్లోనూ బాధితులు నిరాశ చెందకుండా చూడడం ప్రభుత్వ బాధ్యత అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, రెవెన్యూ, పోలీస్, వైద్య శాఖ అధికారులు పాల్గొన్నారు.



# విద్యారంగ సమస్యల పై బస్సుజాత.. ఏ ఐ యస్ ఎఫ్

## బస్సు జత పోస్టర్లు విడదల



**బనగానపల్లె అక్టోబరు 29నందిపత్రిక** రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కరానికి నవంబర్ 7,8,9 తేదీలలో బస్సు జత నిర్వహించనున్నట్లు ఏ ఐ యస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎర్రిస్వామి తెలిపారు. బుధవారం బనగానపల్లె లో బస్సు జాత పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎర్రిస్వామి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రూ. 6400 కోట్ల ఫీజు రీయంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ మెడికల్ కళాశాలను పీపీపీ విధానంలో ప్రైవేటీకరణ చేసే విధానాన్ని ఉపసంకరించుకోవాలని, ప్రభుత్వ పాఠశాల విద్యను కాపాడాలని మూసివేయబడ్డ పాఠశాలను పునః ప్రారంభించాలని, పేద విద్యార్థులకు పీజీవిద్యను దూరం చేసే జీవో 77ను రద్దు చేయాలని ఈ విద్యారంగా సమస్యల పరిష్కారానికి ఇచ్చాపురం నుండి హిందూపురం వరకు జరిగే బస్సు జాతను జయప్రదం చేయాలని ఈనెల 7 8 9 తేదీల్లో బస్సు జాత నంద్యాల జిల్లాలకు ప్రవేశించడం జరుగుతుందని కావున విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో లో ఏ ఐ యస్ ఎఫ్ బనగానపల్లె అధ్యక్షా కార్యదర్శి లు మాథష్, చందు, ఏఐఎస్ఎఫ్ చింటూ అమర్నాథ్ రమేష్ శేష మనోజ్ సుభాన్ బ్రహ్మం సుధర్షన్ శ్రవణ్ కలదర్ సుధేర్ తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో వరద నివారణ చర్యలు చేపట్టిన ఈవో అశ్విని కుమార్



**శిరివెళ్ల (నంది పత్రిక):** మొంతా తుపాన్ ప్రభావంతో ఎడతెరిపి లేని వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు డ్రైనేజీ కాలువలు వరద నీటితో పొంగిపొర్లాయి. శిరివెళ్ల మేజర్ పంచాయతీతో పాటు యర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీలో ఉదయం ఐదున్నర గంటలకే ఈవో అశ్విని కుమార్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. పరిస్థితులను సమీక్షించి వరద నీటి నివారణ చర్యలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ గారు మరియు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి ఆదేశాలతో లోతట్టు ప్రాంత ప్రజలకు అసౌకర్యం తలెత్తకుండా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు ఎదురైనప్పటికీ సంసిద్ధంగా ఎదుర్కొనేందుకు పునరావాస కేంద్రాలను సైతం ఏర్పాటు చేసేందుకు ముందస్తుగానే యర్రగుంట్ల మరియు శిరివెళ్ల గ్రామాలలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లలో ఏర్పాటు చేసినట్లు సిబ్బందిని సైతం అందుబాటులో ఉంచినట్లు ఈవో అశ్విని కుమార్ పేర్కొన్నారు.శిరివెళ్లలో పోలీస్ స్టేషన్ వీధి షాది ఖానా, మసీదు ఎదురుగా విధులు సలాదిపేట తగ్గు బజార్ పేరూరు వస్తా తదితర ఏరియాలలో వరద నీరు అధికమై సీసీ రోడ్లు మునకకు గురి కావడం జరిగిందని ప్రజల రాకపోకలను ద ృష్టిలో పెట్టుకొని తక్షణ చర్యలు చేపట్టినట్లు తెలియజేశారు. యర్రగుంట్ల గ్రామంలోని ఎస్సీ కాలనీ యానాది కాలనీ మరియు బీసీ కాలనీలలో వరద నీరు డ్రైనేజీ నీరు నిలిచి ఉండడం జరిగిందన్నారు. వెంటనే జెసిబి సహాయంతో వరద నీటి నివారణ చర్యలు చేపట్టి కాలనీ ప్రజలకు అసౌకర్యాన్ని నివారించినట్లు ఈఓ అశ్విని కుమార్ పేర్కొన్నారు. అధిక వర్షాలకు బలమైన వ ృక్షాలు విద్యుత్ సరఫరాకు అంతరాయంగా మారడం వల్ల వాటిని తక్షణమే తొలగించి విద్యుత్ సరఫరా అంతరాయాన్ని నివారించామని తెలియజేశారు.ప్రజల భద్రతకు సంబంధించి ప్రాధాన్యత ఇస్తూ ఉన్నత అధికారులు స్థానిక ఎమ్మెల్యే గారి ఆదేశాలను పాటిస్తూ ఎవరూ ఇబ్బందులు పడకుండా ముందస్తుగానే పునరావాస అత్యవసర ఏర్పాట్లు చేశామని తెలిపారు. గత రెండు రోజుల నుండి మొంత తుఫాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయా కాలనీల ప్రజలకు ఈఓ అశ్విని కుమార్ ప్రత్యేక క ృతజ్ఞతలు తెలియజేశారు. శిరివెళ్ల మేజర్ పంచాయతీ మరియు యర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీలలోని లోతట్టు ప్రాంతాలలో ఏకకాలంలో రెండు మేజర్ పంచాయతీలలో విజయవంతంగా వరద చర్యలు చేపట్టడం గమనార్హం.

# మొంథా తుఫాన్ కారణంగా ఆగిపోయిన భక్తులకు అన్నప్రసాద వితరణ





**శ్రీశైలం అక్టోబర్ 29 (నంది పత్రిక)** మొంథా తుఫాన్ కారణంగా భారీ వర్షాలు పడుతుండడంతో ఉదయం శ్రీశైలానికి వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ కారణంగా దేవస్థానం భక్తులకు శిఖరేశ్వరం, బస్టాండులలో అన్నప్రసాదాలను అందజేస్తోంది. ఉదయం కార్యనిర్వహణాధికారి వారు శ్రీ యం.శ్రీనివాసరావు, శిఖరేశ్వరం వద్ద ఈ అన్నప్రసాద పంపిణీని ప్రారంభించారు. ఈ సందరరేగా కార్యనిర్వహణాధికారి వారు మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగా రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు పడుతున్నాయన్నారు. ముందుజాగ్రత్తచర్యలలో భాగంగా అధికారులు శ్రీశైలానికి వాహనాల రాకపోకలను నిలిపివేయడం జరిగిందన్నారు. ఈ కారణంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు శిఖరేశ్వరం మరియు బస్టాండులలో అన్నప్రసాదాలు అందజేస్తున్నామన్నారు. ఈ మధ్యాహ్నం నుంచి బిస్కెట్లను కూడా పంపిణీ చేస్తున్నామన్నారు. అదేవిధంగా యాత్రికులందరు కూడా అధికారుల సూచనల మేరకు సమయానుసారంగా వారి ప్రయాణాలను సాగించి క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేరాలని సూచించారు. ఈ అన్నప్రసాద వితరణలో ఉదయం పులిహోరతో పాటు అల్పాహారంగా ఉప్మా కూడా అందజేయబడింది. అదేవిధంగా మధ్యాహ్నం సాంబారన్నం,పెరుగన్నం అందజేయబడుతున్నాయి.





# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మ ృతి



**మహానంది,అక్టోబర్ 29 (నంది పత్రిక):-** మహానంది మండలం నందిపల్లి మెట్ట ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ ృద్ధుడు మ ృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది.బుధవారం సీతారామాపురం గ్రామానికి చెందిన చింతపూత చిన్న నరసింహుడు(71)రోడ్డు వెంట వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో అక్కడికక్కడే మ ృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.విషయం తెలుసుకున్న మహానంది ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GSTIN 37AMRPM5719R1ZX EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id:nandipatrika@gmail.com